

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

బీసీల దశ, దిశ మార్చడం కోసమే బీసీ డిక్లరేషన్ ఇచ్చాం. బీసీలు లేకుంటే సమాజం ముందుకెళ్లదు.. నాగరికతకు వారే మూలం. చెరువులు, రేవుఘాట్‌లపై మళ్లీ హక్కు కల్పిస్తాం. బీసీల్లో ఉన్న 157 కులాలకు న్యాయం చేసే బాధ్యత తీసుకుంటాం. టీడీపీ వచ్చాకే బీసీల జీవితాల్లో వెలుగులు వచ్చాయి. బీసీ నాయకత్వంపై గొడ్డలివేటు వేసిన పార్టీ వైసీపీ. నలుగురు రెడ్లతో పెత్తందారి వ్యవస్థను నడుపుతున్నారు. సామాజిక న్యాయం గురించి మాట్లాడే హక్కు జగన్‌కు లేదు.

- నారా చంద్రబాబునాయుడు

దళిత నాయకులను వేదికపై నుంచి దించేయడం నేరం
- వర్ల రామయ్య
8

చేయూత కాదు, జగన్‌రెడ్డి చేతివాటం
- ఎమ్మెల్సీ పంచుమర్తి
8

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 4 శాతం డీఏ పెంపు
కేంద్ర కేబినెట్ నిర్ణయం
10

# పొత్తు పొడుపు దిశగా...



- బీజేపీతో పొత్తుపై ఢిల్లీలో కీలక చర్చలు
- అమిత్ షా, నడ్డాతో చంద్రబాబు-పవన్ భేటీ
- గంటన్నరపాటు సాగిన సమావేశం
- నేటి ఉదయం కొనసాగనున్న చర్చలు
- బీజేపీతో పొత్తుపై సానుకూల సంకేతాలు



ఢిల్లీ, చైతన్యరథం: త్వరలో ఎన్నికల షెడ్యూల్ రానున్న తరుణంలో రాష్ట్రంలో బీజేపీతో పొత్తుపై గురువారం రాత్రి ఢిల్లీలో కీలక చర్చలు జరిగాయి. టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ బీజేపీ అగ్రనాయకులు అమిత్ షా, జేపీ నడ్డాలతో దాదాపు గంటన్నర పాటు సమావేశమయ్యారు. హోంమంత్రి అమిత్ షా ఇంట్లో ఈ నలుగురి నాయకుల సమావేశం జరిగింది. నేడు ఉదయం కూడా ఈ చర్చలు కొనసాగనున్నాయి. నిన్న రాత్రి జరిగిన భేటీలో మూడు పార్టీల మధ్య పొత్తుకు సంబంధించి అన్ని ప్రధాన విషయాలపై లోతుగా అగ్రనాయకులు చర్చించినట్లు సమాచారం. ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలో నెలకొన్న దారుణ పరిస్థితులు, అన్ని వర్గాల ప్రజలు పడుతున్న బాధలు సమావేశంలో ప్రస్తావనకు వచ్చాయి. మూడు పార్టీల మధ్య సీట్ల విభజన, పోటీ చేసే స్థానాలపై కూడా చర్చ జరిగింది. జనసేన ఇప్పటికే మూడు లోక్‌సభ, 24 శాసనసభ స్థానాల్లో పోటీ చేయడానికి అంగీకరించింది. తెదేపా 94 శాసనసభ స్థానాల్లో జనసేన ఐదు స్థానాల్లో అభ్యర్థులను

- మిగతా 3లో...

## ఉమ్మడి మేనిఫెస్టో ఈ నెల 17న..

**10 లక్షల మంది ప్రజల సమక్షంలో**



- చంద్రబాబు, పవన్ కల్యాణ్‌ల నిర్ణయం
- చిలకలూరిపేట వద్ద భారీ బహిరంగ సభ
- సభలో సూపర్-6, ఉమ్మడి కార్యక్రమాలపై కీలక ప్రకటనలు
- జగన్ పాలనలో ప్రతి బాధితునికి భరోసా ఇచ్చేందుకే పొత్తు

- వివరాలు 3 పేజీలో..

54 కౌంట్‌డౌన్ కామెంట్రీ



రాష్ట్ర సంక్షేమమే ధ్యేయంగా రెండున్నర లక్షల కోట్లు బటన్ నొక్కి మీ ఖాతాల్లోకి వేశాను. నా అక్కచెల్లెమ్మలకు ఒక మంచి తమ్ముడిగా, మంచి అన్నగా దేవుడు నాకు ఇంత గొప్ప అవకాశం ఇచ్చినందుకు దేవుడికి రుణపడి ఉంటాను: జగన్

అక్కలంటు అమ్మలంటు
ఆడబిడ్డె ప్రాణమంటు..
పాడిందే పాడుతుండు
రాష్ట్రానికి రాచపుండు!!

ఇలా ఇచ్చి అలా గుంజి
మళ్లీ బటను నొక్కుతుండు!
ఆంధ్ర బతుకు జాడ చూడ
కరిమింగిన వెలగపండు!!

ఎవరి సొమ్ములిచ్చినావు
రెండున్నర లక్ష కోట్లు..
రాష్ట్రానికి మిగిల్చావు
అంధకార చీకట్లు..!?

జగనన్నను గద్దె దింపు
తిరుగుబాటు ప్రతిన..
అక్క చెల్లి చేస్తున్నరు..
మహిళా దినోత్సవాన!!

-మహాదేవ

# ప్రిజనరీ నోట విజన్ మాటా!

**హిందూపూర్ శంఖారావం సభలో లోకేష్ ఎద్దేవా**

- లక్ష కోట్లు దోచిన దొంగ దృష్టి దోపిడీపైనే..
- దోపిడీదారులకు అభివృద్ధి విజన్ ఉంటుందా
- బాబాయ్‌ని లేపేసిందెవరో చెప్పాలి
- తల్లి, చెల్లిని తరిమేసినవాడు మహిళలకు న్యాయం చేస్తాడా
- ప్రజలను ఆదుకునేందుకే సూపర్ - 6

4



**అడుగుపెడితే అరిష్టమే** 5

**బీసీల వెన్ను విరిచిన జగన్‌రెడ్డి** 6



## కష్టాల్లో కాపుకాస్తాం

- కార్యకర్తల కుటుంబాలకు భువనేశ్వరి భరోసా
- అనంతపురం, కర్నూలు జిల్లాల్లో 'నిజం గెలవాలి'
- ఆరు కుటుంబాలకు పరామర్శ
- రూ. 3 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందజేత

2

విద్యార్థుల తరపున

## పోరాటం స్ఫూర్తిదాయకం

- కిలారు నాగశ్రావణ్‌కు అచ్చెన్నాయుడి ప్రశంస
- దౌర్జన్యంగా నిరాహార దీక్ష భగ్నం చేయడంపై ఆగ్రహం
- విద్యార్థులను ఉగ్రవాదుల్లా చిత్రీకరించడం ప్రభుత్వ దౌర్జన్యానికి నిదర్శనమని ధ్వజం

10

చైతన్యరథం

# మహిళ.. సమాజశక్తిలో సగం

## మహిళలను తోబుట్టువులుగా చూసిన ఏకైక పార్టీ టీడీపీ

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సోదరీమణులకు చంద్రబాబు శుభాకాంక్షలు



అమరావతి (చైతన్యరథం): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. మహిళలంటే సమాజంలో సగం జనాభా మాత్రమే కాదు, సమాజశక్తిలో సగం అని పేర్కొన్నారు. అందుకే మహిళలను తోబుట్టువుల్లా చూసిన ఏకైక పార్టీ తెలుగుదేశం అని గుర్తు చేశారు. మహిళల ఆత్మగౌరవాన్ని నిలబెట్టి, వారిలో ఆత్మవిశ్వాసం నింపి, ఆర్థిక స్వావలంబనకు నిరంతరం పని చేసింది టీడీపీనే అని అన్నారు.

విద్యా, ఉద్యోగాల్లో మహిళా రిజర్వేషన్లు వంటి విప్లవాత్మక నిర్ణయాలతో ఆడబిడ్డల జీవితాల్లో తెలుగుదేశం పార్టీ వెలుగులు నింపిందని, ప్రత్యేకంగా మహిళలకు 22 సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు టీడీపీ ప్రభుత్వం అమలు చేసిందని గుర్తు చేశారు. నేడు మహిళలను మహాశక్తులుగా మార్చేందుకు మహాశక్తి పథకం ప్రకటించామన్నారు. ఈ పథకం కింద చదువుకునే పిల్లలకు ఒక్కొక్కరికి ఏడాదికి రూ 15,000 చొప్పున ఆర్థిక సహాయం, ప్రతి మహిళకు నెలకు రూ.1,500ల ఆడబిడ్డ నిధి, ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు చొప్పున అందిస్తామని హామీ ఇచ్చారు.

మహిళా సాధికారత అంటే ఓట్ల రాజకీయం కాదని, మన ఆడబిడ్డలు బాగుండేలా చూడడం అన్నారు. ప్రతి తల్లి, ప్రతి చెల్లి, ప్రతి ఇల్లు బాగుంటేనే నిజమైన మహిళా సాధికారిత, ఆ దిశగా అడుగులువేద్దామని పిలుపునిచ్చారు. మీ అందరి మద్దతుతో త్వరలో ఏర్పడే టీడీపీ- జనసేన ప్రభుత్వంలో మీకు అభివృద్ధి, భద్రత కల్పిస్తాం అని చంద్రబాబు హామీ ఇచ్చారు.



# కష్టాల్లో కాపుకాస్తాం

- కార్యకర్తల కుటుంబాలకు భువనేశ్వరి భరోసా
- అనంతపురం, కర్నూలు జిల్లాల్లో 'నిజం గెలవాలి'
- ఆరు కుటుంబాలకు పరామర్శ
- రూ. 3 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందజేత

అనంతపురం,కర్నూలు(చైతన్యరథం): ఎన్నికష్టాలు వచ్చినా టీడీపీని వీడకుండా ప్రాణాలొడ్డి పోరాడుతున్న కార్యకర్తలకు, వారి కుటుంబాలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి స్పష్టంచేశారు. అధినేతకోసం ప్రాణ త్యాగం చేసిన కార్యకర్తల కుటుంబాలను ఆదుకోవటం తమ బాధ్యత అన్నారు. ఆ కుటుంబాలకు కష్టకాలంలో అండగా ఉంటామని, అన్ని విధాలా తోడుగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు అక్రమఅరెస్ట్‌తో మనస్తాపానికి గురై మృతిచెందిన కార్యకర్తల కుటుంబాలను పరామర్శించి,ఆర్థికసాయం అందించేందుకు నిజం గెలవాలి పేరుతో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా భువనేశ్వరి గురువారం అనంతపురం,కర్నూలు జిల్లాల్లో గుంతకల్లు, పత్తికొండ,ఆలూరు నియోజకవర్గాల్లో పర్యటించారు. మూడు నియోజకవర్గాల్లో ఆరుగురు కార్యకర్తల కుటుంబాలను పరామర్శించారు. మృతి చెందిన కార్యకర్తల చిత్రపటాలకు పూలమాలలువేసి నివాళులు అర్పించారు. కార్యకర్తల కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఒక్కో కుటుంబానికి రూ.3 లక్షల రూపాయల చొప్పున ఆర్థికసాయం అందించారు.

తొలుత గుంతకల్లు నియోజకవర్గం, గుత్తి మండలం, ధర్మపురం గ్రామంలో గత ఏడాది సెప్టెంబర్ 9న మృతిచెందిన మక్కెల ఆంజనేయులు(68) కుటుంబాన్ని పరామర్శించారు. భువనేశ్వరి. అనంతరం అదే మండలం,బేతాపల్లి గ్రామంలో గత ఏడాది సెప్టెంబర్ 25న మృతి చెందిన జిగి జయమ్మ(61) కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు.

తరువాత పత్తికొండ నియోజకవర్గం తుగ్గలి మండలం,మిట్టి తండా గ్రామంలో గత ఏడాది సెప్టెంబర్ 9న మృతిచెందిన రామావత్ లక్ష్మి (67) కుటుంబాన్ని పరామర్శించారు. భువనేశ్వరి. అనంతరం అదే మండ లం కదమకుంట్ల గ్రామంలో గత ఏడాది సెప్టెంబర్ 17న మృతి చెందిన వడ్డే చినరాముడు (55) కుటుం బాన్ని పరామర్శించారు. ఆ తరువాత పత్తికొండ నియో జకవర్గంలోనే కృష్ణగిరి మండలం, ఎర్రగుడి గ్రామంలో గత ఏడాది సెప్టెంబర్ 11న మృతి చెందిన పింజరి సుభాన్(45) కుటుంబాన్ని పరామర్శించారు.

చివరగా ఆలూరు నియోజకవర్గం, ఆస్పరి మండలం, హాలిగేరి గ్రామంలో గత ఏడాది సెప్టెంబర్ 27 మృతి చెందిన ఉరుకుందప్ప (50) కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు.











## కార్యకర్త కుటుంబానికి అండగా భువనమ్మ

**- చూపులేని బాలికకు చికిత్స, కుమారుడికి ఉచిత విద్య అందిస్తామని హామీ**

పత్తికొండ (చైతన్యరథం): టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టు సమయంలో మనస్తాపంతో గుండెపోటుకు గురై చనిపోయిన కార్యకర్త పిల్లలకు అండగా ఉంటానని భువనమ్మ భరోసా ఇచ్చారు. కర్నూలు జిల్లా పత్తికొండ నియో జకవర్గం, కృష్ణగిరి మండలం, ఎర్రగుడి గ్రామంలో పార్టీ కార్యకర్త పింజరి సుభాన్ కుటుంబాన్ని గురవారం భువనమ్మ పరామర్శించారు. సుభాన్ పిల్లలను చూసి చలించిపోయారు. పిల్లలు చిన్న వయస్సులో ఉన్న సమయం లో సుభాన్ మృతికుటుంబానికి తీరని లోటుగా పరిగణించిన భువనమ్మ వారికి అన్ని విధాలా తోడుంటానని హామీఇచ్చారు. సుభాన్ కుమార్తె ఆస్మకు కంటి చూపులేని విషయం తెలుసుకుని తగిన చికిత్స అందించే బాధ్యత తీసుకున్నారు.

ఆస్మకు చూపు వచ్చేందుకు అవసరమైన వైద్య పరీక్షలు చేయిస్తామన్నారు. అదేవిధంగా అంధ బాలల విద్యాలయంలో ఆస్మకు ఉచిత విద్య అందించే ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. ఆస్మకు కంటి చూపు వస్తుందని డాక్టర్లు ధృవీకరిస్తే ఆపరేషన్ కు అయ్యే పూర్తి ఖర్చు తానే భరించి ఆదుకుంటానన్నారు. సుభాన్ పెద్ద కుమారుడు ఖలీల్‌బాషాకు ఉచిత విద్య అందిస్తానని హామీఇచ్చారు. భువనమ్మ తమ కుటుంబం పట్ల చూపుతున్న ప్రత్యేక శ్రద్ధకు సుభాన్ భార్య జమీలా, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



# ఉమ్మడి మేనిఫెస్టో ఈనెల 17న..

## 10 లక్షల మంది ప్రజల సమక్షంలో

- చంద్రబాబు, పవన్ కల్యాణ్‌ల నిర్ణయం
- చిలకలూరిపేట వద్ద భారీ బహిరంగ సభ
- సభలో సూపర్-6, ఉమ్మడి కార్యక్రమాలపై కీలక ప్రకటనలు
- సభను విజయవంతం చేయాలని అచ్చెన్నాయుడు, మనోహర్‌ల పిలుపు
- జగన్ పాలనలో ప్రతి బాధితునికి భరోసా ఇచ్చేందుకే పొత్తు
- జనసేన సిబ్బంది ఇళ్లపై అర్ధరాత్రి దాడులను ఖండించిన నేతలు



అమరావతి: రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం ఏర్పడిన తెలుగుదేశం-జనసేన కూటమి ఉమ్మడి మేనిఫెస్టోను ఈ నెల 17న చిలకలూరిపేట వద్ద 10 లక్షల మంది ప్రజల సమక్షంలో విడుదల చేస్తామని ఇరు పార్టీలు గురువారం నాడు ప్రకటించాయి. తెదేపా రాష్ట్ర శాఖ అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు, జనసేన పొలిటికల్ అఫైర్స్ కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ నిన్న తెదేపా కేంద్ర కార్యాలయంలో పత్రికా సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించారు. బుధవారంనాడు జరిగిన భేటీలో తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు వారు వెల్లడించారు.

ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాలు పీడనకు గురయ్యాయని, ప్రతి బాధితునికి భరోసా ఇచ్చేందుకే ఇరుపార్టీలు పొత్తు పెట్టుకున్నాయని, ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా ఈ కూటమి విజయపథం వైపు దూసుకుపోతుందని ఇద్దరునేతలు స్పష్టం చేశారు. రెండు పార్టీల అగ్ర నేతలు ఇప్పటికే పలుమార్లు చర్చలు జరిపి కూటమిని విజయం వైపు నడిపించే దిశగా పలు నిర్ణయాలు తీసుకున్నారని, వారి ఉమ్మడి ప్రయత్నంలోని ఉన్నత లక్ష్యాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలని అచ్చెన్నాయుడు, నాదెండ్ల మనోహర్ కోరారు. ఇరు పార్టీల నాయకులు, శ్రేణులు, అభిమానులు, ప్రజలు పెద్దఎత్తున కదలివచ్చి చిలకలూరిపేట సభను భారీగా విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

### కీలక ప్రకటనలు

చిలకలూరిపేట వద్ద ఈనెల 17న నిర్వహించనున్న భారీ సభ రాష్ట్ర రాజకీయ చరిత్రలో చారిత్రాత్మకంగా నిలిచిపోతుందని, 10 లక్షల మంది ప్రజల సమక్షంలో ఉమ్మడి మేనిఫెస్టోను విడుదల చేయడంతోపాటు భవిష్యత్ కార్యక్రమాల ప్రణాళిక, ఇప్పటికే ప్రకటించిన సూపర్-6 పథకాలపై ఇరు పార్టీల అగ్రనేతలు ఆ సభలో కొన్నికీలక ప్రకటనలుచేస్తారని అచ్చెన్నాయుడు, నాదెండ్ల మనోహర్ తెలిపారు.

### కూటమి అడుగులతో వైసీపీలో గుబులు

గత నెల 24న కూటమి విడుదల చేసిన 99 మంది అభ్యర్థుల జాబితా, తాడేపల్లిగూడెంలో నిర్వహించిన 'జెండా' సభ, మంగళవారం నాడు చారిత్రాత్మక రీతిలో ఇరు పార్టీలు నిర్వహించిన 'జయహో బీసీ' సభ, అందులో వెల్లడించిన బీసీ డిక్లరేషన్‌లతో జగన్‌రెడ్డి బృందంలో కలవరం ఏర్పడిందని, కూటమిని భగ్నం చేయడానికి చేసిన అన్ని ప్రయత్నాలు విఫలమయ్యాయని అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు.

### బీసీ డిక్లరేషన్ పై విస్తృత ప్రచారం

తెదేపా-జనసేన కూటమి ప్రకటించిన బీసీ డిక్లరేషన్ వెనుకబడిన తరగతులవారి తలరాతలు మారుస్తుందని, ఈ డిక్లరేషన్‌లోని అన్ని అంశాలపై రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత ప్రచారం చేసి ప్రతి బీసీ వ్యక్తిలో చైతన్యం కలిగిస్తామని అచ్చెన్నాయుడు తెలిపారు. ఈ మేరకు 2000కు పైగా గ్రామాల్లో ప్రత్యేక సభలు, సమావేశాలు నిర్వహిస్తామని అన్నారు.

### కుట్రలు, దమనకాండ

రాష్ట్ర ప్రజానీకాన్ని ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి పూర్తిగా అంధకారంలోకి నెట్టేస్తే.. ప్రజల్లో ఉత్సాహం నింపటానికి తెదేపా, జనసేనలు పొత్తు పెట్టుకుని, ప్రణాళికాబద్ధంగా ముందుకు నడుస్తుంటే, దీనికి వ్యతిరేకంగా వైసీపీ కుట్రలు పన్నుతోందని జనసేన నేత నాదెండ్ల మనోహర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడేపల్లిగూడెంలో ఇటీవల నిర్వహించిన 'జెండా' సభను భగ్నం చేయడానికి భారీ కుట్రలు జరిగాయని, సభను నిర్వహించిన జనసేన నాయకత్వం దృఢంగా నిలబడడంతో ఆ కుట్ర విఫలమైందని ఆయన తెలిపారు. కలిసికట్టుగా పనిచేసి ఇరు పార్టీల శ్రేణులు చిలకలూరిపేట సభ విజయం కోసం కృషి చేయాలని మనోహర్ ఆకాంక్షించారు.

బుధవారం రాత్రి మంగళగిరిలోని జనసేన కార్యాలయంలోని పార్టీ సిబ్బంది ఇళ్లపై గోడలు దూకి మరీ అర్ధరాత్రి సోదాల పేరుతో పోలీసులు దాడులు చేయటాన్ని ఇరువురు నేతలుతీవ్రంగా ఖండించారు. తుపాకీలతో వాచ్‌మెన్‌లను బెదిరించి ఇళ్లల్లోకి ప్రవేశించి బీభత్సం సృష్టించటం రాజకీయ కక్షలో భాగమని మనోహర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోదాలంటూ ఏవో కొన్ని వస్తువులు పెట్టి కేసులు బనాయించాలనే దుర్బుద్ధితోనే ఈ దమనకాండకు రాష్ట్ర ప్రభుత్వం దిగజారిందని.. ఈ వైఖరిని చూస్తూ ఊరుకోమని ఆయన అన్నారు. రాజకీయ ఒత్తిడితో అరాచకంగా వ్యవహరించే అధికారులపై భవిష్యత్తులో తగు చర్యలుంటాయిని మనోహర్ హెచ్చరించారు.

### ఫిర్యాదుల కోసం కాల్ సెంటర్ ఏర్పాటు

తెదేపా, జనసేన పార్టీలకు చెందిన సోషల్ మీడియా కార్యకర్తలపై పోలీసులు జులుం ప్రదర్శిస్తున్నారని, ఫోన్లు చేసి మరీ బైండోవర్ కేసులు పెడతామని బెదిరి స్తున్నారని, ఈ దమనకాండపై సమాచారం ఇచ్చేందుకు, ఫిర్యాదులు చేసేందుకు తెదేపా ఒక కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేసిందని, సమాచారం అందిన వెంటనే పార్టీ యంత్రాంగం తగు సహాయక చర్యలు చేపడుతుందని అచ్చెన్నాయుడు వివరించారు. పోలీసు బాధితులు 7306299999 నెంబరుకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

### ఆర్టీసీకి హెచ్చరిక

ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి కనుసన్నల్లో రాష్ట్ర ఆర్టీసీ పక్షపాత ధోరణితో వ్యవహరిస్తోందని.. అధికార పార్టీ సభలకు విచ్చలవిడిగా బస్సులను ఏర్పాటుచేస్తూ ప్రత పక్ష పార్టీలకు నిరాకరిస్తోందని అచ్చెన్నాయుడు అగ్ర హం వ్యక్తం చేశారు.

చిలకలూరిపేట సభకు బస్సుల కోసం వెంటనే దరఖాస్తు చేస్తామని, నియమాల ప్రకారం ఆర్టీసీ వ్యవహరించాలని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ఇప్పటికే ఆర్టీసీ తీరుపట్ల సంస్థను హెచ్చరిం చామని, తీరు మారకపోతే ఎన్నికల సంఘానికి కూడా ఫిర్యాదు చేస్తామని ఆయన అన్నారు.

# పొత్తు పొడుపు దిశగా...

(మొదటి పేజీ తరువాయి)

గత నెల 24వ తేదీన ప్రకటించి ఎవ్వరూ ఊహించని విధంగా తొలి అడుగు వేశారు.

### సానుకూల సంకేతాలు

గురువారం రాత్రి బీజేపీ, తెలుగుదేశం, జనసేన నాయకుల సమావేశం సుహృద్భావ వాతావరణంలో జరిగి రాష్ట్రంలో తెదేపా-జనసేనలతో బీజేపీ చేతులు కలిపే దిశగా స్పష్టమైన సంకేతాలు ఇచ్చిందని ఈ చర్చల వివరాలు తెలిసిన నాయకులు తెలిపారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు ఇటీవలే విడివిడిగా అమిత్‌షా, నడ్డాలతో పొత్తుపై మొదటి విడత చర్చలు జరిపారు. గతంలో ఎన్డీయేలో భాగాస్వాములుగా ఉండి కొన్ని కారణాల వల్ల దూరమైన పాత మిత్రులను తిరిగి కూటమిలోకి ఆహ్వానిస్తూ చర్చలు జరుపు తున్నామని బీజేపీ అగ్రనాయకత్వం తెలిపింది. తెలుగుదేశం-జనసేన మధ్య పొత్తు కుదరకుండా చేయడానికి కూటమి ఏర్పాటుకు ముందు, తర్వాత వైసీపీ నాయకత్వం తీవ్ర ప్రయత్నాలు చేసింది. ఇరు పార్టీల మధ్య విబేధాలు సృష్టించడానికి జగన్ బృందం నానాపాట్లు పడినా తెదేపా-జనసేనలు కూటమిగా ఏర్పడి ముఖ్యమంత్రి గుండెల్లో గుబులు రేకిత్తించారు. ఈ రెండు పార్టీల కూటమి ఏర్పాటుతో బెంబేలెత్తి పోయిన జగన్‌రెడ్డి.. వీరితో బీజేపీ ఎట్టి పరిస్థితుల్లో కలవకూడదని తీవ్రంగా ఆకాక్షించారు. గత నెలలో చంద్రబాబు నాయుడు అమిత్‌షాతో సమావేశమైన వెంటనే హడావిడిగా ఢిల్లీ వెళ్లి ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ప్రధాని మోదీతో సమావేశమయ్యారు. ఎట్టిపరిస్థితుల్లోనూ చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌తో బీజేపీ చేయి





కలపరాదంటూ తనదైన రీతిలో జగన్‌రెడ్డి మాట్లాడి ఉండవచ్చునని రాజకీయ విశ్లేషకులు భావించారు. ఈ నేపథ్యంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు గురువారం రాత్రి అమిత్ షా, జెపి నడ్డాలతో సుదీర్ఘ చర్చలు జరపడం జగన్‌రెడ్డి బృందానికి ఏ మాత్రం మింగుడు పడడం లేదు.

### బీజేపీతో పొత్తుపై నేడో, రేపో ప్రకటన

ఇప్పటికే కూటమిగా ఏర్పడిన తెలుగుదేశం, జనసేన పార్టీలతో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) పొత్తుపై నేడో, రేపో ప్రకటన వస్తుందని ఇరు పార్టీల అగ్ర నాయకులు గురువారం నాడు స్పష్టం చేశారు. నిన్న తెదేపా కేంద్ర కార్యాలయంలో పత్రికా సమావేశంలో తెదేపా రాష్ట్ర శాఖ అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు, జనసేన సీనియర్ నేత నాదెండ్ల మనోహర్ ఈ విషయంపై విలేఖరులు అడిగిన సమాధానాలకు స్పందించారు. ఇరు పార్టీల అగ్ర నేతలు నారా చంద్రబాబునాయుడు, పవన్ కల్యాణ్ లు బీజేపీ నాయకత్వం పిలుపుమేరకు గురువారం నాడు చర్చల కోసం ఢిల్లీ వెళ్లారని, అతి త్వరలో మూడు పార్టీల పొత్తుపై తగు నిర్ణయం వెల్లడౌతుందని అచ్చెన్నాయుడు, మనోహర్ తెలిపారు. మూడు పార్టీల పొత్తు కుదరకుండా చేయటానికి భారీ ప్రయత్నాలు జరిగాయని, దీనికి తగు సమాధానం నేడో, రేపో తెలుస్తుందని జనసేన నేత నాదెండ్ల మనోహర్ అన్నారు. ఇరు పార్టీల అగ్ర నేతల ఢిల్లీ పర్యటనతో సీట్ల సర్దుబాటుపై కూడా స్పష్టత వస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. జనసేన రెండవ విడత అభ్యర్థుల జాబితాపై అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ.. ఈ విషయం ఇప్పటికే ఒక కొలిక్కి వచ్చిందని బీజేపీతో పొత్తు అంశంపై స్పష్టత వచ్చాక రెండో జాబితా విడుదల అవుతుందని మనోహర్ స్పష్టం చేశారు.

### గతంలో మూడు పార్టీల కూటమి

2014 ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బీజేపీలు కూటమిగా ఏర్పడ్డాయి. జనసేన బరిలో నిలవకుండా సంపూర్ణ మద్దతు నివ్వగా టీడీపీ, బీజేపి సీట్లు పంచుకున్నాయి. ఆ ఎన్నికల్లో బీజేపీ నాలుగు లోక్‌సభ స్థానాలైన విశాఖ, నర్సాపురం, తిరుపతి, రాజంపేటల్లో పోటీ చేసి విశాఖ, నర్సాపురంలో విజయం సాధించింది. పది అసెంబ్లీ స్థానాలు... విశాఖ నార్త్, పాడేరు, రాజమండ్రి సిటీ, తాడేపల్లిగూడెం, కైకలూరు, విజయవాడ వెస్ట్, నర్సారావుపేట, నెల్లూరు రూరల్, మదనపల్లె, కొడుమూరులో బీజేపీ పోటీ చేసి నాలుగు చోట్ల విశాఖ నార్త్, రాజమండ్రి సిటీ, తాడేపల్లిగూడెం, కైకలూరులో గెలిచారు. ఎన్నికల అనంతరం ఏర్పడిన సంకీర్ణ ప్రభుత్వంలో బిజెపి తరఫున డాక్టర్ కామినేని శ్రీనివాస్, పైడికొండల మాణిక్యలరావు మంత్రులుగా పని చేశారు.

# ఫ్రెజనరీ నోట విజన్ మాటా!

- లక్ష కోట్లు దోచిన దొంగ దృష్టి దోపిడీపైనే..
- దోపిడీదారులకు అభివృద్ధి విజన్ ఉంటుందా
- బాబాయ్‌ని లేపేసిందెవరో చెప్పాలి
- తల్లి, చెల్లిని తరిమేసినవాడు మహిళలకు న్యాయం చేస్తాడా
- ప్రజలను ఆదుకునేందుకే సూపర్-6

హిందూపూర్(చైతన్యరథం): ఫ్రిజనరీ జగన్ నోట విజన్ అనేమాట వినటం ప్రపంచంలో ఎనిమిదో వింతగా టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఎద్దేవా చేశారు. లక్ష కోట్లు దోచేసి, అక్రమ ఆస్తుల కేసులు, అవినీతి కేసుల్లో జైలుకు వెళ్లి వచ్చినవాళ్లకు అభివృద్ధి విజన్ ఉంటుందా అని ప్రశ్నించారు. శ్రీసత్య సాయి జిల్లా హిందూపూర్‌లో గురువారం జరిగిన శంఖారావం సభలో యువనేత లోకేష్ మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం సభ అదిరిపోయిందన్నారు. లేపాక్షి వీరభద్ర ఆలయం, సుగూరు ఆంజనేయస్వామి ఆలయం, పుట్టపర్తిలో భగవాన్ సత్యసాయి నిలయం ఉన్న పుణ్యభూమి ఈఅనంతపురం.ప్రపంచంలోనే అతి పెద్ద,పవిత్రమైన తిమ్మమ్మ మర్రిమానుఉన్న పుణ్యభూమి అనంతపురం. కష్టాన్ని నమ్ముకున్న వారు అనంతపురం ప్రజలు. వీరికి మంచిచేస్తే పైకి తీసుకెళ్తారు. తప్పుచేస్తే ఇదే గడ్డపై పాతేసే శక్తి అనంతపురానికి ఉంది.ఇంతటి చరిత్రఉన్న అనంతపురం గడ్డపై రెండోసారి పర్యటిస్తుండటం తన అదృష్టంగా భావిస్తున్నానని లోకేష్ అన్నారు.

### ఎనిమిదో వింత

విశాఖకు వెళ్లిన జగన్ తనకు విజన్ ఉంది అంటున్నాడు. ఇదిమనం నమ్మాలా? ప్రపంచంలో 7 వింతలు ఉన్నాయి. జగన్ మాటను 8వ వింతగా చెప్పుకోవచ్చు. ఫ్రిజనరీ జగన్‌కు విజన్ ఉందంటా? జైలుకు వెళ్లిన వాళ్లకు విజన్ ఉంటుందా? మద్యం ద్వారా ఎలా సంపాదించాలి? క్వారీల్లో ఎలా డబ్బులు సంపాదించాలి... ఇసుకలో ఎలా డబ్బులు లేపేయాలనే ఆలోచన ఉంటుంది. గనులు, సెంటుపట్టా భూమల్లో ఎలా డబ్బులు దోచేయాలనే విజన్ ఉన్న వ్యక్తి జగన్‌రెడ్డి. మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడారు. విశాఖలో మూడు పనులు మాత్రం చేశారు. మొదటిది రూ.500కోట్ల ఖర్చుతో ప్యాలెస్ కట్టుకున్నాడు. అందులో బాత్‌రూమ్ ఖర్చు రూ.25 లక్షలు. ఇక విశాఖలో బస్‌షెల్టర్లు కట్టారు. గట్టిగా గాలి వస్తే కూలిపోతున్నాయి. చివరగా విశాఖ తీరంలో ఫ్లోటింగ్ బ్రిడ్జి కడితే వారంలోనే అది కొట్టుకుపోయింది. ఇప్పుడు ఏకంగా విశాఖకు పరిశ్రమలు తీసుకువస్తాను, విజన్ ఉందని చెబుతున్నాడని లోకేష్ దుయ్యబట్టారు.

### 100 సంక్షేమ పథకాలు రద్దు

సైకో జగన్ అద్భుతమైన కటింగ్, ఫిటింగ్ మాస్టర్. బల్లపైన బులుగు బటన్. బల్ల కింద రెడ్ బటన్. బల్ల పైన బటన్ నొక్కి రూ.10 జనం అకౌంట్‌లో వేసి రెడ్ బటన్‌తో రూ.100 లాగేస్తారు. కరెంట్ ఛార్జీలు 9సార్లు పెంచి బాదుడే బాదుడు. ఆర్టీసీ ఛార్జీలు మూడు సార్లు పెంచి బాదుడే బాదుడు. పెట్రోల్, డీజిల్ ధరలు, గ్యాస్ ధరలు, క్వార్టర్ బాటిల్, ఇంటి పన్ను, చెత్తపన్ను పెంచి బాదుడే బాదుడు. ఇక కటింగ్ మాస్టర్..అన్న క్యాంటీన్ కట్, పెళ్లికానుకలు కట్, పండుగ కానుకలు, చంద్రన్న బీమా, డ్రిప్ ఇరిగేషన్, 6 లక్షల మంది వృద్ధులకు పెన్షన్ కట్. 100సంక్షేమ పథకాలు కట్‌చేసిన ఏకైక ముఖ్యమంత్రి ఈ సైకో జగన్‌రెడ్డి అని లోకేష్ దుయ్యబట్టారు.




### సూపర్-6 హామీలు

పవనన్న, చంద్రబాబు కలిసి బాబు సూపర్-6 హామీలు ప్రకటించారు. మొదటిది నిరుద్యోగ యువతీ, యువకులకు ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు మనం కల్పిస్తాం. ఉద్యోగాలు వచ్చే వరకు ప్రతినెల రూ.3వేలు నిరుద్యోగ భృతి కల్పిస్తాం. అమ్మక వందనం కింద స్కూల్‌కు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15వేలు ఇస్తాం. ఇంట్లో ముగ్గురుంటే రూ.45 వేలు వస్తాయి. ప్రతిరైతుకు ఆర్థికసాయం కోసం ఏడాదికి రూ.20వేలు మన ప్రభుత్వం ఇస్తుంది. ప్రతి ఇంటికి ఏడాదికి 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తాం.మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే సౌకర్యం కూడా మన ప్రభుత్వం కల్పిస్తుంది. ఇక 18 నుంచి 59 ఏళ్ల మహిళలకు నెలకు రూ.1500 చొప్పున ఏడాదికి రూ.18వేలు, ఐదేళ్లలో రూ.90 వేలు ఇస్తామని లోకేష్ వివరించారు.

### టీడీపీ పాలనలోనే అనంత అభివృద్ధి

ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలు విశ్వవిఖ్యాత ఎన్టీఆర్ దగ్గరి నుంచి చంద్రబాబు వరకు ఎంతో ప్రేమ చూపిచారు, అందుకే టీడీపీ ఐదేళ్ల పాలనలో చంద్రబాబు ఎంతో అభివృద్ధి చేశారు. కరవు జిల్లాలో ఏకంగా కార్లు తయారుచేసే పరిశ్రమ తీసుకువచ్చిన విజనరీ చంద్రబాబునాయుడు.కియా అనుబంధ సంస్థల ద్వారా 50వేల మందికి ఉద్యోగాలు కల్పించారు. ఐదేళ్లలో లక్షా 30వేల మంది రైతులకు 90శాతం సబ్సిడీ ద్వారా డ్రిప్ ఇరిగేషన్ కూడా అందించాం. అనంతను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దాం. కరవు వస్తే రైతులను ఆదుకునేందుకు ట్యాంకర్ల ద్వారా నీరు అందించి పంటలను కాపాడాం.ఒకే సంవత్సరం ఇన్‌పుట్ సబ్సిడీ ద్వారా రూ.2వేల కోట్లు రైతులకు అందజేశాం. జిల్లాలో రోడ్లు, బ్రిడ్జిలు, సాగునీటి పథకాలు వచ్చాయంటే దానికి కారణం తెలుగుదేశంపార్టీ. హంద్రీ-నీవా ప్రాజెక్టు ఫేజ్-2, హెచ్ఎల్‌సీ హైలెవల్ మెయిన్ కెనాల్, మిడ్‌పెన్నా సౌత్ కెనాల్, గుంతకల్లు బ్రాంచ్ కెనాల్, ధర్మవరం బ్రాంచ్ కెనాల్ పనులు చేసింది మన తెలుగుదేశం పార్టీ.

### హామీలు గాలికొదిలేసిన జగన్

2019లో పాలిచ్చే ఆవును కాదని తన్నే దున్నపోతును తెచ్చుకున్నారు. అనంతపురం జీవనాడిగా ఉన్న డ్రిప్ ఇరిగేషన్ పథకాన్ని ఈ సైకో జగన్ రద్దు చేశాడు. 50ఏళ్లలో ఎప్పుడూ చూడని కరవు అనంతపురం జిల్లాలో ఉంది. అలాంటి దరిద్రపు పాదం ఈ జగన్‌రెడ్డిది.

## బాలయ్య సొంత నిధులతో..

లేపాక్షి ఉత్సవాలు, కోవిడ్ సమయంలో 3 కోట్ల 50 లక్షల సొంత నిధులతో వెంటిలేటర్లు, కిట్‌లు పంపిణీ చేసిన వ్యక్తి మన బాలయ్య. అన్న క్యాంటీన్లు కూడా మళ్లీ ప్రారంభించారు. ఆరోగ్య రథం, బసవతారకం క్యాన్సర్ స్క్రీనింగ్ బస్సు కూడా మన నియోజకవర్గానికి అనేక సార్లు తీసుకువచ్చారు. బ్రాహ్మణి దగ్గర నుంచి సీఎస్ఆర్ ఫండ్లు మొత్తం హిందూపూర్ నియోజక వర్గానికి ఖర్చుపెట్టారు. మన బాలయ్య బాబు నీతి, నిజాయతీగా పరిపాలన అందించారు. ఆయన హ్యాట్రిక్ కొట్టడం ఖాయం. అందుకే ప్రజలందరినీ కోరుతున్నా. ఏపీలోనే ఎవరికి రాని భారీ మెజార్టీతో బాలయ్య బాబుని గెలిపించి శాసనసభకు పంపించాలని కోరుతున్నా. వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత హిందూపూర్ కు చేసిందేమిటి? సంవత్సరానికో ఇంఛార్జ్ వస్తాడు, వెళ్తాడు. ఇసుక, గ్రావెల్ లో డబ్బులు దొబ్బుతారు, వెళ్తారు. వైసీపీ నాయకులు ఆనాడు హిందూపూర్ ను జిల్లా కేంద్రం చేస్తానన్నారు, హిందూపురానికి మెడికల్ కాలేజీ తీసుకువస్తానన్నారు, అవేమీ రాలేదని లోకేష్ విమర్శించారు.

రైతులకు కనీసం ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వడానికి కూడా జగన్‌రెడ్డికి చేతులు రాలేదు. పట్టు రైతులను ఆదుకుంటానని హామీ ఇచ్చిన జగన్‌రెడ్డి గాలికి వదిలేశాడు. రూ.3వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తామని చెప్పి ఒక్క రూపాయి ఇవ్వలేదు. పండించిన పంటలకు గిట్టుబాటు ధర కూడా లేదు. మన ప్రభుత్వ హయాంలో దాదాపు 15లక్షల ఎకరాల్లో వేరుశనగ సాగు చేసే వాళ్ళు. ఈ ప్రభుత్వం పంట కొనుగోలు చేయకపోవటంతో నేడు మూడు లక్షల ఎకరాలకు పడిపోయింది. హంద్రీనీవా ప్రాజెక్టును రెండేళ్లలో పూర్తి చేస్తామని చెప్పి తట్టమట్టి కూడా వేయలేదు. హెచ్ఎల్‌సీని ఆధునీకరిస్తామని చెప్పి రూపాయి ఖర్చుపెట్టలేదు. టీడీపీ హయాంలో జీడిపల్లి-పేరూరు ప్రాజెక్టును ప్రారంభిస్తే జగన్‌రెడ్డి వెళ్లి మళ్లీ శిలాఫలకాలు వేశాడు. ఎక్కడ చూసినా శిలాఫలకాలు దిష్టిబొమ్మల్లా కనిపిస్తున్నాయి. ఆనాడు రూ.840 కోట్ల రూపాయలతో మెగా డ్రిప్ ఇరిగేషన్ ప్రాజెక్టును ఈ ప్రాంతానికి తీసుకువచ్చాం. సైకో జగన్ నేడు దానిని రద్దు చేశాడని లోకేష్ విమర్శించారు.

### టీడీపీ కంచుకోట హిందూపూర్

టీడీపీకి కంచుకోట అంటే గుర్తుకువచ్చే మొదటి నియోజకవర్గం హిందూపూర్.మా కుటుంబాన్ని ఆశీర్వదించింది, దీవించింది హిందూపూర్ నియోజకవర్గం. ఆనాడు అన్న ఎన్టీఆర్‌ని ఎమ్మెల్యేగా గెలిపించి ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రిగా పంపించిన ఘనత హిందూపూర్ నియోజకవర్గానికి దక్కుతుంది. మా మావయ్య హరికృష్ణని కూడా శాసనసభకు పంపించిన నియోజకవర్గం హిందూపూర్. రెండో మామయ్య నందమూరి బాలకృష్ణని రెండుసార్లు శాసనసభకు పంపించిన ఘనత ఈ హిందూపూర్‌ది. టీడీపీ హయాంలో హిందూపూర్‌ను పెద్దఎత్తున అభివృద్ధి చేశాం.ఆనాడు బాలకృష్ణ రూ.2వేల కోట్లు ఖర్చుపెట్టి అనేక అభివృద్ధి కార్యక్రమాలు మన నియోజకవర్గంలో చేశారు. గొల్లపల్లి రిజర్వాయర్ నుంచి పైప్‌లైన్ వేసి హిందూపూర్ పట్టణానికి తాగునీరు అందించిన వ్యక్తి బాలయ్య బాబు. పంటకుంటలు తవ్వారు. సీసీ రోడ్లు వేశారు. ఆసుపత్రులు అప్‌గ్రేడ్ చేశారు. తాగునీటి ట్యాంక్‌లు ఏర్పాటు చేశారు. పాడిపరిశ్రమను ప్రోత్సహించారు. నేను పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్నప్పుడు బాలయ్య బాబు నుంచి కాగితం రావడమే ఆలస్యం.. వెంటనే సంతకం పెట్టి శాంక్షన్ చేసే పంపేవాడ్ని. ఇక ఇరిగేషన్ శాఖ నుంచి కూడా అనేక ప్రాజెక్టులు తీసుకువచ్చాం. టిడ్కో కింద 2800 ఇళ్లు కట్టించిన ఘనత బాలయ్యది. బీసీ సోదరులకు, ఎస్సీ, ఎస్టీ సోదరులకు పెద్ద సంఖ్యలో రుణాలు ఇచ్చామని లోకేష్ చెప్పారు.

### పాపాల పెద్దిరెడ్డిని తరిమికొట్టాలి

కానీ మా జిల్లా నుంచి ఒకడొచ్చాడు. వాడి పేరు పాపాల పెద్దిరెడ్డి. మా సొంత జిల్లా చిత్తూరును క్యాన్సర్ లా తినేస్తున్నాడు. అక్కడ నేను పాదయాత్ర చేసేప్పుదు ఎక్కడికి వెళ్లినా పిఎల్ఆర్ పేరుతో టిప్పర్లు కనిపించేవి. ఆ టిప్పర్లను ఎవరూ ఆపరు. ప్రతి టిప్పర్‌లో ఇసుక, మద్యం నిండుగా వెళ్లేవి. ఏకంగా గ్రావెల్ కూడా తోలేస్తున్నారు. మన నియోజకవర్గానికి రానిస్తే క్యాన్సర్ గడ్డలా తినేస్తారు. చిత్తూరు ప్రజలు ఇప్పటికే గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు. ఇక్కడకు వస్తే తరిమితరిమి కొట్టాలని లోకేష్ పిలుపునిచ్చారు.

### ప్రాజెక్టులు పూర్తి చేస్తాం

ఇక మన నియోజకవర్గానికి కొన్ని సమస్యలు ఉన్నాయి. మన ప్రభుత్వం వచ్చాక పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు అన్ని పూర్తిచేస్తాం. పట్టణంలో ట్రాఫిక్ సమస్య, రోడ్లు మెరుగుపరుస్తాం. భూగర్భ డ్రైనేజీ నిర్మిస్తాం. ఇళ్లు లేనివారికి ఇళ్లు కట్టిస్తాం, హిందూపురాన్ని మోడల్ పట్టణంగా తీర్చిదిద్దుతాం, లేపాక్షిలో పెద్ద ఎత్తున పరిశ్రమలు తీసుకువచ్చి స్థానికులకు ఉద్యోగాలు, ఉపాధి కల్పిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

### రా.. కదలిరా అంటే చాలు

టీడీపీ బలం టీడీపీ కార్యకర్తలు. నాయకులు పార్టీ మారి వెళ్లినా కార్యకర్తలు అండగా నిలబడ్డారు. వైకాపా కార్యకర్తలకు ఊపు రావాలంటే బూమ్ బూమ్, ప్రెసిడెంట్ మెడల్, ఆంధ్రా గోల్డ్ కావాలి. మనకి మాత్రం చంద్రబాబు రా.. కదలిరా.. అనే పిలుపు చాలు.. పరిగెత్తుకుంటూ వస్తారు. 2014లో కార్యకర్తల కోసం సంక్షేమ నిధి ఏర్పాటుచేశాం. ప్రమాదంలో కార్యకర్తలు చనిపోతే వారి కుటుంబాలకు 2 లక్షల బీమా అందజేసి ఆదుకున్నాం. ఇందుకు 100 కోట్లు ఖర్చుపెట్టాం. పిల్లలను చదివించలేకపోతే వారిని దత్తత తీసుకుని చదివిస్తోంది నా తల్లి భువనేశ్వరమ్మ. అది కార్యకర్తల పట్ల మా చిత్తశుద్ధి. నాకు అక్కచెల్లెళ్లు లేరు, అన్నాదమ్ములు లేరు. అన్న ఎన్టీఆర్ 60 లక్షల మంది అక్కాచెల్లెళ్లు, అన్నాదమ్ములను ఇచ్చారు. మిమ్మల్ని నా గుండెల్లో పెట్టుకుని కాపాడతానని లోకేష్ అన్నారు.

### వడ్డీతో చెల్లిస్తాం

2019 నుంచి మనపై అనేక కేసులు పెట్టారు. నాపై 22 కేసులు పెట్టారు. హత్యాయత్నం కేసు కూడా ఉంది, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టారు. ఏమీ చేయలేకపోయారు. ఎవరిపైన ఎక్కువ కేసులు ఉన్నాయో వారికి అంతపెద్ద నామినేటెడ్ పదవులు ఇస్తాం. చట్టాన్ని ఉల్లంఘించి ఇబ్బంది పెట్టిన అధికారులను వదిలిపెట్టను. వారి పేర్లు ఎర్ర పుస్తకంలో ఉన్నాయి. సుప్రీంకోర్టులో కూడా దీనిపై చర్చ జరిగింది. నేను చెప్పిన దాంట్లో తప్పేముంది. మొదట జైలుకెళ్లేది పాపాల పెద్దిరెడ్డి. ఎన్టీఆర్ మన దేవుడు. చంద్రబాబు మన రాముడు. కానీ వైకాపా వాళ్ల విషయంలో మాత్రం లోకేష్ మూర్ఖుడు. వడ్డీతో సహా చెల్లిస్తామని లోకేష్ హెచ్చరించారు.

సభ అనంతరం రాబోయే ఎన్నికలను ఎదుర్కోవడం, బాబు సూపర్ సిక్స్ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంపై కేడర్‌కు యువనేత దిశా నిర్దేశం చేశారు. బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం అమలులో మెరుగైన పనితీరు కనబర్చిన కార్యకర్తలకు ప్రశంసాపత్రాలు అందజేశారు.

## బాబాయ్‌ని లేపేసింది ఎవరు?

ఒక ప్రశ్న అడుగుతాను. దానికి నాలుగు సమాధానాలు ఇస్తాను. ఏది సరైనదో చెప్పాలి. బాబాయిని లేపేసింది ఎవరు? 1. జగన్‌రెడ్డి, 2. అవినాష్‌రెడ్డి, 3. భాస్కర్‌రెడ్డి, 4. పైనున్న ముగ్గురు. నాలుగో సమాధానం సరైనది. ముందు గుండెపోటు అన్నారు. తర్వాత శవానికి కుట్లు వేసి హడావుడిగా అంత్యక్రియలు చేయాలని చూశారు. చంద్రబాబు చేతిలో గొడ్డలితో ఫొటో సృష్టించి, నారాసుర రక్త చరిత్ర అని సాక్షి దినపత్రికలో రాయించారు. అబద్ధం ప్రపంచం చుట్టి తిరిగివచ్చింది. కానీ ఈ రోజు నిజం బయటకు వచ్చింది. వివేకా కూతురు, జగన్ చెల్లి సునీత నిజాలు బయటకు చెప్పారు. హంతకులు పాలకులు అయ్యారని, జగన్ కు ఓటు వేయవద్దని కూడా సునీత పిలుపునిచ్చారు. విలువలు, విశ్వసనీయత, మాట తప్పను, మడమ తిప్పను అనే మాటలన్నవి అన్నీ అబద్ధాలే అని చెప్పారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉండాలంటే జగన్ ను ఓడించాలని కూడా చెప్పారు. అవినాష్ రెడ్డిని అరెస్ట్ చేసేందుకు సీబీఐ వస్తే జగన్‌రెడ్డి అడ్డం పడ్డారని ఆమె చెప్పారు. వీటన్నింటికి జగన్ రెడ్డి సమాధానం చెప్పాలి. ఆమెకు న్యాయం జరగాలి. రెండు నెలలు ఓపిక పడితే మేం న్యాయం చేస్తాం. వివేకా హత్య కేసు దోషులను అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లో మేం జైలుకు పంపిస్తాం. తల్లి, చెల్లిని జగన్ రెడ్డి మెడ పట్టుకుని బయటకు గెంటేశారు. మరో చెల్లెమ్మ...అన్న విడిచిన బాణం. పాపం ఆమెను కూడా మెడ పట్టి గెంటేశారు. తల్లి, చెల్లికి న్యాయం చేయలేని జగన్‌రెడ్డి మనకు న్యాయం చేస్తాడా అని రాష్ట్రంలోని అక్కచెల్లెమ్మలు ఆలోచించాలని లోకేష్ హితవు పలికారు.

చైతన్యరథం



# అడుగుపెడితే అరిష్టమే

- జగన్‌ది దరిద్రపు పాదం
- సైకో అంతిమయాత్రకు ఉత్తరాంధ్ర ప్రజలు సిద్ధం
- ఎమ్మెల్యే తిప్పేస్వామి పెద్ద వసూల్‌రాజా
- మడకశిర శంఖారావం సభలో లోకేష్

మడకశిర (చైతన్యరథం): జగన్ రెడ్డిది దరిద్రపు పాదం అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ధ్వజమెత్తారు. ఆయన అడుగుపెట్టిన చోట అరిష్టమేనన్నారు. శ్రీసత్యసాయి జిల్లా మడకశిరలో గురువారం జరిగిన శంఖారావం సభలో యువనేత లోకేష్ మాట్లాడుతూ జగన్ మొదటిసారి వస్తానంటే విశాఖలో ఎల్జీ పాలిమర్స్‌లో గ్యాస్ లీకై అనేకమంది ప్రాణాలు కోల్పోయారన్నారు. రెండోసారి ఫ్యాక్టరీలో రియాక్టర్లు పేలిపోయాయి. నిన్నగాక మొన్న బైజూస్ సెంటర్ తగలబడిపోయింది. ఈ సారి ఉత్తరాంధ్ర నుంచి ప్రమాణస్వీకారం చేస్తానంటున్నాడు.. ప్రమాణ స్వీకారానికి కాదు.. ఆయన అంతిమయాత్ర చేయడానికి ఉత్తరాంధ్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారు. తాజాగా విశాఖలో నిర్మిస్తానంటూ సెక్రటేరియట్ పేరుతో గ్రాఫిక్స్‌తో కొత్త భవనాన్ని జగన్ చూపించాడు. ఒక డిజైన్ చూపించాడు. చూస్తే ఆశ్చర్యం కలిగింది. రెండు కోడికత్తులు కలిపి నిలబెడితే ఎలా ఉంటుందో అలా ఉంది. కోడికత్తితో పొడిపించుకుని అది జీవితాంతం గుర్తుండేలా కోడికత్తి బిల్డింగ్ కడతానంటున్నాడు. సాక్షి ఆఫీసు నుంచి గ్రాఫిక్స్ పంపించారు. కోడికత్తి తప్పితే వారికేం తెలుసునని లోకేష్ ఎద్దేవా చేశారు.

## పనిచేసిన వారికే పదవులు

నేను కష్టాల్లో ఉన్నప్పుడు అన్నగా మొదట ఫోన్ చేసిన వ్యక్తి పవన్ కల్యాణ్. చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసి 53 రోజుల పాటు రిమాండ్ విధించారు. అయినా చంద్రబాబు సింహంలా బయటకు వచ్చారు. చంద్రబాడు అక్రమ అరెస్ట్ సమయంలో ఆనాడు పవనన్న నాకు మొదటగా ఫోన్ చేసి అండగా నిలబడతానని, ధైర్యంగా ఉండాలని చెప్పారు. పవనన్న ఏపీకి వస్తుంటే విమానానికి పర్మిషన్లు క్యాన్సిల్ చేశారు. రోడ్డు మార్గంలో వస్తుంటే బోర్డర్ లో ఆపేసి మూడు గంటలు ఇబ్బంది పెట్టారు. అప్పుడే పవనన్న నిర్ణయించుకున్నారు.. తెలుగుదేశం-జనసేన ప్రభుత్వం ఏర్పడాలి, ఈ సైకో జగన్ ను ఏపీ నుంచి తరిమి తరిమి కొట్టాలని. టీడీపీ-జనసేన మధ్య చిచ్చుపెట్టేందుకు వైకాపా పేటీఎం బ్యాచ్ ప్రయత్నిస్తారు. వారి కుట్రలను అడ్డుకోవాలి. దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి. ఒకే నినాదానికి కట్టుబడి ఉండాలి.. హలో ఏపీ.. బైబై వైసీపీ. పార్టీ కార్యక్రమాలు బాదుడే బాదుడు, ఇదేం ఖర్మ రాష్ట్రానికి, బాబు ష్యూరిటీ-భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాల్లో బాగా పనిచేసిన వారికి ఉత్తమ కార్యకర్త అవార్డు ఇస్తున్నాను. బాబు సూపర్ సిక్స్ హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా కోరుతున్నా. బాగా పనిచేసిన వారి దగ్గరకి నేనే వెతుక్కుంటూ వచ్చి నామినేటెడ్ పదవులు ఇస్తాం. కలసికట్టుగా పనిచేసి ప్రజాప్రభుత్వం ఏర్పాటుకు టీడీపీ-జనసేన కార్యకర్తలు కృషిచేయాలని లోకేష్ పిలుపు ఇచ్చారు.

## పనులు నిలిపేసిన జగన్

టీడీపీ ఐదేళ్ల పాలనలో ఇరిగేషన్ ప్రాజెక్టులపై వేలకోట్లు ఖర్చుపెట్టి పనులు చేశాం. ఆనాడు తిప్పేస్వామి, ఈరన్న నాయకత్వంలో మడకశిర నియోజకవర్గంలో పెద్దఎత్తున అభివృద్ధి చేశాం. సీసీ రోడ్లు, బీటీ రోడ్లు వేశాం. అంగన్ వాడీ భవనాలు, మూడు గురుకుల పాఠశాలలు నిర్మించాం. ఏకంగా ఇండోర్ స్టేడియాలు కట్టిన ఘనత టీడీపీది. తాగునీటి సమస్య పరిష్కారం కోసం నిధులు కేటాయిస్తే.. నేడు పనులు నిలిపివేశారని లోకేష్ దుయ్యబట్టారు.

## వసూల్‌రాజా ఎమ్మెల్యే తిప్పేస్వామి

ఇక్కడొక ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి ఉన్నారు. ఆయన అవినీతి గురించి చెప్పాలంటే రోజు మొత్తం సరిపోదు. రైతుల వద్ద తక్కువ ధరకు భూములు కొని సెంటు స్థలాల పేరుతో డబ్బు దోచుకున్నారు. అంగన్ వాడీల పోస్టులు కూడా అమ్ముకున్నారు. ఇసుక దోచుకున్నారు.

రోడ్లు వేయాలంటే ఎమ్మెల్యేకు కప్పం కట్టాల్సిన పరిస్థితి. క్వారీలను కూడా వదిలిపెట్టడం లేదు. గతంలో పరిశ్రమలు తీసుకువస్తే నేడు వెనక్కి వెళ్లే పరిస్థితి. అవినీతి ఫుల్, అభివృద్ధి నిల్. ఇక్కడ ఎమ్మెల్యేకు వసూల్ రాజా అని పేరు పెడదాం. ఆనాడు పాదయాత్రలో జగన్ అనేక హామీలు ఇచ్చారు. వాటి గురించి ఏనాడూ ఇక్కడి వసూల్ రాజా పట్టించుకోలేదు. శాసనసభలో సైతం మాట్లాడలేదు. వక్క మార్కెట్ ఏర్పాటు చేస్తామన్నారు, హంద్రీనీవా నుంచి పిల్ల కాలువల ద్వారా నీరు అందిస్తామన్నారు. ఏదీ చేయలేదు.

పరిశ్రమలు, డిగ్రీ కాలేజీలు ఏర్పాటుచేస్తామని మాట తప్పారు. టీడీపీ-జనసేన ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మొదటి సంవత్సరంలోనే వక్క మార్కెట్ ఏర్పాటుచేసే బాధ్యత తీసుకుంటాం. పిల్ల కాలువల ద్వారా సాగునీరు అందిస్తాం. పరిశ్రమలు తీసుకువచ్చే బాధ్యత వ్యక్తిగతంగా నేను తీసుకుంటాం. పెండింగ్ లో ఉన్న గురుకుల పాఠశాలలు పూర్తిచేస్తాం. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేస్తాం. పట్టు రైతులకు సబ్సిడీలు పునరుద్ధరిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

సభ అనంతరం రాబోయే ఎన్నికలను ఎదుర్కోవడం, బాబు సూపర్ సిక్స్ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంపై కేడర్‌కు యువనేత దిశా నిర్దేశం చేశారు. బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం అమలులో మెరుగైన పనితీరు కనబర్చిన కార్యకర్తలకు ప్రశంసాపత్రాలు అందజేశారు.















## నేటి శంఖారావం షెడ్యూల్

**ఉమ్మడి అనంతపురం జిల్లాలో 08-03-2024 (శుక్రవారం)**

**పుట్టపర్తి అసెంబ్లీ నియోజకవర్గం (ఉదయం)**

10.00 - హిందూపూర్ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు బీకే పార్థసారథి ప్రసంగం.
10.05 - ఉమ్మడి అనంతపురం జిల్లా జనసేన అధ్యక్షుడు టీసీ వరుణ్ ప్రసంగం.
10-15 - బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ, మన టిడిపి యాప్‌లో ప్రతిభ కనబర్చిన వారికి లోకేష్ అభినందన.
10.32 - పుట్టపర్తి నియోజకవర్గ జనసేన సమన్వయకర్త పి.చంద్రశేఖర్ ప్రసంగం.
10.34 - పుట్టపర్తి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ పల్లె రఘునాథరెడ్డి ప్రసంగం.
10.36 - పుట్టపర్తి నియోజకవర్గ శంఖారావం సభలో యువనేత లోకేష్ ప్రసంగం.
10.56 - పార్టీ కేడర్ తో లోకేష్ ముఖాముఖి.
11.26 - పార్టీ కేడర్ కు లోకేష్ చేతులమీదుగా సూపర్ - 6 కిట్ల అందజేత.
11.28 - పార్టీ కేడర్ తో ప్రతిజ్ఞ చేయించనున్న లోకేష్.
11.29 - పార్టీకేడర్ తో యువనేత లోకేష్ గ్రూప్ సెల్ఫీ.
1.00 - యువనేత నారా లోకేష్ మడకశిర కదిరి చేరిక.
2.30 - కదిరి నియోజకవర్గంలో భోజన విరామం.

**కదిరి నియోజకవర్గం (మధ్యాహ్నం)**

2.30 - హిందూపూర్ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు బీకే పార్థసారథి ప్రసంగం.
2.35 - ఉమ్మడి అనంతపురం జిల్లా జనసేన అధ్యక్షులు టీసీ వరుణ్ ప్రసంగం.
2-45 - బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ, మన టిడిపి యాప్‌లో ప్రతిభ కనబర్చిన వారికి లోకేష్ అభినందన.
3.02 - కదిరి నియోజకవర్గ జనసేన సమన్వయకర్త భైరవ ప్రసాద్ ప్రసంగం.
3.04 - కదిరి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కందికుంట వెంకటప్రసాద్ ప్రసంగం.
3.06 - కదిరి నియోజకవర్గ శంఖారావం సభలో యువనేత లోకేష్ ప్రసంగం.
3.26 - పార్టీ కేడర్‌తో యువనేత లోకేష్ ముఖాముఖి.
3.54 - పార్టీ కేడర్‌కు లోకేష్ చేతులమీదుగా సూపర్ - 6 కిట్ల అందజేత.
3.58 - పార్టీ కేడర్ తో ప్రతిజ్ఞ చేయించనున్న లోకేష్.
3.59 - పార్టీకేడర్‌తో యువనేత లోకేష్ సెల్ఫీ.

# బీసీల వెన్ను విరిచిన జగన్‌రెడ్డి

- ఎన్నికల ముందు మాయమాటలు..
- తరువాత హత్యలు, అక్రమ కేసులు
- రెండు నెలల తరువాత అన్ని కేసులూ ఎత్తేస్తాం
- నియోజకవర్గాన్ని నమిలేస్తున్న ఎమ్మెల్యే సోదరులు
- పెనుకొండ శంఖారావం సభలో లోకేష్



పెనుకొండ (చైతన్యరథం): ఎన్నికల ముందు బీసీలను మాయమాటలతో ఊదరగొట్టిన జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక వారి వెన్ను విరిచేశాడని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ధ్వజమెత్తారు. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండలో గురువారం జరిగిన శంఖారావం సభలో యువనేత లోకేష్ మాట్లాడుతూ జగన్ హయాంలో బీసీలకు జరిగిన న్యాయం ఏమిటో చెప్పాలని సూటిగా ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు బీసీలంటే బ్యాక్‌వర్డ్ క్లాస్ కాదు.. బ్యాక్‌బోన్ క్లాస్ అన్నారు. ఇప్పుడు ఏకంగా బీసీల బ్యాక్‌బోన్ విరగ్గొట్టాడు ఈ సైకో జగన్. ఈ దుర్మార్గపు పాలనలో 26వేల మంది బీసీలపై దొంగ కేసులు పెట్టారు, 300 మంది బీసీలను హత్య చేశారు. ఇదేనా బీసీలకు ఇచ్చే గౌరవం? రెండు నెలలు ఓపిక పట్టండి... బీసీలపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేస్తాం. అమర్ నాథ్ గౌడ్, నందం సుబ్బయ్య, చంద్రయ్య, జల్లయ్య లాంటి అనేక మంది బీసీలను ఈ ప్రభుత్వం హత్య చేసింది. బీసీలకు రావాల్సిన రూ.75వేల కోట్ల సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 10శాతం రిజర్వేషన్లు తగ్గించారు. బీసీ సోదరుల గొంతు విన్నాం. అందుకే బీసీ డిక్లరేషన్ ప్రకటించాం. 50 ఏళ్లు నిండిన బీసీలకు నెలకు రూ.4వేలు పెన్షన్ అందించబోతోంది మన ప్రభుత్వం. బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం ఏర్పాటుచేస్తాం. బీసీలకు సబ్‌ప్లాన్ కింద ఐదేళ్లలో లక్షా 50వేల కోట్ల రూపాయలు మన ప్రభుత్వం ఖర్చుపెడుతుంది. బీసీల స్వయం ఉపాధి కోసం ఐదేళ్లలో 10వేల కోట్ల రూపాయలు ఖర్చుపెడతాం. ఆదరణ పథకం కింద 5వేలు కోట్లు ఖర్చు పెట్టి పని ముట్లు అందిస్తుంది మన ప్రభుత్వం. చంద్రన్న బీమా కింద రూ.10లక్షలు, బీసీ సోదరుల ఇంట్లో పెళ్లి జరిగితే పెళ్లి కానుక కింద లక్ష రూపాయలు, బీసీ సోదరులకు పర్మినెంట్ క్యాస్ట్ సర్టిఫికెట్లు కూడా మన ప్రభుత్వం ఇస్తుంది. గతంలో టీడీపీ హయాంలో బీసీ కమ్యూనిటీ భవనాల పనులు ప్రారంభించాం. ఇప్పుడు ఆగిపోయాయి. మన ప్రభుత్వ ఏర్పడిన మొదటి రెండు సంవత్సరాల్లో పూర్తిచేస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

## టీడీపీ పాలనలోనే అభివృద్ధి

పెనుకొండ నాడు విజయనగర సామ్రాజ్యానికి రెండో రాజధాని. చంద్రబాబు పెద్ద ఎత్తున సాగునీటి ప్రాజెక్టులు తీసుకొచ్చారు. బాబాస్వామి దర్గా ఉన్న పుణ్యభూమి, పరిటాల శ్రీరాములు పట్టిన నేల ఇది. అణగారిన వర్గాలవారి కోసం పోరాడిన యోధుడు పరిటాల రవీంద్రను శాసనసభకు పంపిన నియోజకవర్గం ఈ పెనుకొండ. పౌరుషానికి మారు పేరు పెనుగొండ. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ఎప్పుడూ లేని విధంగా అభివృద్ధి చేసుకున్నాం. నేను మంత్రిగా ఉన్న సమయంలో ఇక్కడి ఎమ్మెల్యే బీకే పార్థసారధి కాగితాలు పట్టుకుని వచ్చేవారు. సంతకాలు పెట్టనిదే వెళ్లేవాడు కాదు. గత ప్రభుత్వంలో ఏకంగా 500కి.మీ సీసీ రోడ్లు వేశాం. ఐదేళ్లలో రూ.1500కోట్లు ఈ నియోజకవర్గంలో ఖర్చు చేశాం. ఆర్టీసీ డిపో పనులు ప్రారంభించాం. పెనుగొండ పట్టణానికి గొల్లపల్లి రిజర్వాయర్ ద్వారా పైపు లైన్లు వేశాం. ఎవరూ ఊహించని విధంగా కియాను తెచ్చిన ఘనత టీడీపీదని లోకేష్ అన్నారు.

## ఎమ్మెల్యే అవినీతి అనకొండ

గత ఎన్నికల్లో ఇక్కడ గెలిచిన ఎమ్మెల్యే ఏం చేశారు? ఆయనో అవినీతి అనకొండ. అన్నదమ్ములు నియోజకవర్గాన్ని కేక్‌లా కట్ చేసుకుని తినేస్తున్నారు. కియా అనుబంధసంస్థల వాళ్లను బెదిరించి మామూళ్లు అడగడంతో వెనక్కి పోయారు. లేబర్ కాంట్రాక్టులు తీసుకుని సకాలంలో జీతాలు కూడా చెల్లించడం లేదు. లే అవుట్ వేయాలంటే కమీషన్.. సెంటు పట్టా కావాలన్నా కమీషన్ కట్టాల్సిందే. అందుకే ఈ సైకోను పక్క నియోజకవర్గానికి తరిమేశారు. చెత్త ఎక్కడ వేసినా చెత్తే కదా అని లోకేష్ ప్రశ్నించారు.

## పరిశ్రమలు తెచ్చి ఉద్యోగాలు ఇస్తాం

పాదయాత్రలో జగన్ అనేక హామీలు ఇచ్చాడు. గోరంట్ల మండలానికి మడకశిర బ్రాంచ్ కెనాల్ నుండి నీళ్లిస్తానని చెప్పాడు. గొర్రెల పెంపకానికి శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తానని చెప్పి పట్టించుకోలేదు. మెడికల్ కాలేజీ కూడా పనులు ఎలా జరుగుతున్నాయో చూశాం. మడకశికర బ్రాంచ్ కెనాల్ 10శాతం పనులు కూడా పూర్తి చేయలేదు. టీడీపీ-జనసేన ప్రకటించిన సవితను గెలిపించి శాసనసభకు పంపండి. ప్రతి ఇంటికి నీటి కుళాయి అందిస్తాం. పెనుగొండ కోటను పర్యాటకంగా అభివృద్ధిచేస్తాం. గొల్లపల్లి రిజర్వాయర్ పెండింగ్ పనులు పూర్తి చేస్తాం. లేపాక్షి భూములు వెనక్కి తీసుకుని పరిశ్రమలు తెచ్చి ఉద్యోగాలు ఇస్తాం.

సభ అనంతరం రాబోయే ఎన్నికలను ఎదుర్కోవడం, బాబు సూపర్ సిక్స్ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంపై కేడర్‌కు యువనేత దిశానిర్దేశం చేశారు. బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం అమలులో మెరుగైన పనితీరు కనబర్చిన కార్యకర్తలకు ప్రశంసాపత్రాలు అందజేశారు.













# చంద్రబాబును తిరిగి సీఎం చేసుకోవాలి

**- టీడీపీ హిందూపూర్ పార్లమెంటు అధ్యక్షుడు బీకే పార్థసారధి**

హిందూపూర్, పెనుకొండ (చైతన్యరథం): రాబోయే ఎన్నికలు యుద్ధం లాంటివని, కార్యకర్తలు సర్వశక్తులా ఒడ్డి పోరాడాలని హిందూపూర్ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు బీకే పార్థసారథి అన్నారు. హిందూపూర్, పెనుకొండల్లో గురువారం జరిగిన యువనేత లోకేష్ శంఖారావం సభల్లో పార్థసారథి మాట్లాడుతూ చంద్ర బాబును మళ్లీ సీఎం చేసేందుకు కార్యకర్త లంతా సిద్ధంగా ఉండాలనికోరారు. రాష్ట్రం లో అరాచకపాలనను అంతమొందించడా నికి సైనికుల్లా ముందుకు సాగాలన్నారు. అధికార పార్టీ కుట్రలను, కుయుక్తులను ఛేదించుకుని కార్యకర్తలందరూ టీడీపీ-జనసేన కూటమి విజయం కోసం కృషి చేయాలని పార్థసారథి పిలుపు ఇచ్చారు.



జగన్ అధికారంలోకి వచ్చాక అన్ని వ్యవస్థలను నాశనం చేశారు. పెనుకొండ వైసీపీ ఎమ్మెల్యే శంకరనారాయణ కార్య కర్తలపైన, నాపైన ఎన్నో తప్పుడు కేసులు పెట్టి వేధించాడు, గుండెధైర్యంతో ఎదుర్కొ న్నాం. టీడీపీహయాంలో పెనుకొండ నియో జకవర్గ పరిధిలో 500కి.మీ.లు సీసీ రోడ్లు వేస్తే, వైసీపీ పాలన అయిదేళ్లలో కి.మీ. రోడ్డు కూడా వేయలేదు. వైసీపీ నాయకులు అడ్డుపడి కోర్టుకెళ్లినా చంద్రబాబునాయుడు అందరినీ ఒప్పించి ఎకరాకు రూ.10.5లక్ష లు ఇచ్చి కియా పరిశ్రమను తెచ్చారు. పెను కొండకు నీళ్లిచ్చిన ఘనత కూడా చంద్ర బాబునాయుడిదే. 2014-19 నడుమ నియోజకవర్గం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందింది. రాబోయే రోజుల్లో మరిన్ని పరిశ్రమలు వచ్చి మన బిడ్డలకు ఉద్యోగాలు రావాలంటే మళ్లీ చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని పార్థసారథి అన్నారు.

# వైసీపీని చిత్తు చేసేందుకు సిద్ధం

**- హిందూపూర్ జనసేన సమన్వయకర్త ఆకుల ఉమేష్**

హిందూపూర్(చైతన్యరథం): వందల కోట్లు ప్రజాధనాన్ని వెచ్చించి సిద్ధం అంటున్న జగన్ ఎందుకు సిద్ధమో ప్రజ లకు సమాధానం చెప్పాలని హిందూ పూర్ జనసేన సమన్వయకర్త ఆకుల ఉమేష్ డిమాండ్‌చేశారు. హిందూపూర్ లో గురువారం జరిగినయువనేత లోకేష్ శంఖారావం సభలో ఉమేష్ మాట్లాడు తూ ఎటువంటి అభివృద్ధి చేయని జగన్ సిద్ధమంటూ వస్తే, ఆయనకు యుద్ధం ఇవ్వడానికి తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. వైసీపీని నామరూపాల్లే కుండా చేయడానికి టీడీపీ-జనసైనికు లు సిద్ధంగా ఉన్నారు. తొలి విజయం హిందూపురం నుంచే ప్రారంభమవు తుంది,హిందూపురం నియోజకవర్గంలో 2,294 కోట్లతో అభివృద్ధి చేసిన



బాలకృష్ణను 3వ సారి 50వేల మెజారిటీ తో గెలిపిస్తాం. జగన్మోహన్‌రెడ్డి అరాచక పాలనపై సమరశంఖం పూరించడానికి వచ్చిన లోకేష్ కు ఉమేష్ అభినందనలు తెలిపారు.

## జాబు కావాలంటే బాబు రావాలి

**- మడకశిర టీడీపీ ఇన్‌ఛార్జి సునీల్‌కుమార్**

మడకశిర (చైతన్యరథం): రాబోయే ఎన్నికలు నీతికి, అవినీతికి జరుగుతున్న యుద్ధమని మడకశిర టీడీపీ ఇన్‌చార్జి సునీల్‌కుమార్ అన్నారు. మడకశిరలో గురువారం జరిగిన శంఖారావం సభలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడును సీఎం చేసుకునేందుకు అం దరం కలసికట్టుగా పనిచేయాలన్నారు. నవ్యాంధ్రను స్వర్ణాంధ్రగా మార్చేందుకు



చంద్రబాబును తిరిగి సీఎంను చేయాల్సిన అవసరం ఉంది. దాదాపు రూ.1350కోట్లతో గత టీడీపీ ప్రభుత్వ హయాంలో మడకశిర నియో జకవర్గాన్ని అభివృద్ధి చేశాం. మడకశిరకు నీళ్లు రావాలన్నా, ఇక్కడ యువతకు ఉద్యోగాలు రావాలన్నా చంద్రబాబు తిరిగి సీఎం కావాలి. ఇక్కడనుంచి చాలామంది కియా ఫ్యాక్టరీలో పనిచేస్తున్నారు. వేల సంఖ్య లో స్థానికులకు ఉపాధికల్పించిన చంద్రబాబుకు కృతజ్ఞతలు. మడకశిర లో 30వేల మెజారిటీతో గెలిచి చంద్రబాబునాయుడుకు కానుకగా అందిసామని సునీల్‌కుమార్ అన్నారు.

## సవితమ్మను భారీ మెజారిటీతో గెలిపించుకుంటాం

**- పెనుకొండ జనసేన సమన్వయకర్త ఈడిగ కుమార్**

పెనుకొండ (చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వం అన్ని వర్గాలనూ మోసం చేసిందని పెనుకొండ జనసేన సమన్వయకర్త ఈడిగ కుమార్ అన్నారు. పెనుకొండలో గురువారం యువనేత నారా లోకేష్ శంఖారావం సభలో ఆయన మాట్లాడుతూ టీడీపీ-జనసేన ఉమ్మడి అభ్యర్థి సవితమ్మను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామన్నారు.



జగన్ ఎన్నికలకు ముందు ఎన్నో హామీ లిచ్చి, అధికారంలోకి వచ్చాక అందరినీ దారుణంగా మోసగించారు. యువత, మహిళలు, రైతులు అందరూ వైసీపీ ప్రభుత్వ బాధితులే. రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలు ప్రశాంతంగా జీవించాలంటే టీడీపీ-జనసేన ప్రభుత్వం రావాల్సిందేనన్నారు.

## లోకేష్ స్ఫూర్తిగా పోరాడదాం

**- పెనుకొండ టీడీపీ ఇన్‌ఛార్జి సవిత**

పెనుకొండ (చైతన్యరథం): బడుగు, బలహీనవర్గాలకు పెద్దపీట వేసిన పార్టీ తెలుగుదేశంపార్టీ అని టీడీపీ పెనుకొం డ ఇన్‌ఛార్జి సవిత అన్నారు. పెనుకొండ లో గురువారంజరిగిన యువనేత లోకేష్ శంఖారావం సభలో ఆమె మాట్లాడుతూ సామాన్య కుటుంబానికి చెందిన నా తండ్రి కురుబ రామచంద్రారెడ్డికి గతం లో టీడీపీ అవకాశ మిచ్చింది.. మళ్లీ



ఇప్పుడు నాకు అవకాశమిచ్చారన్నారు. అయిదేళ్ల జగన్ అరాచకపాలన లో రాష్ట్రం సర్వనాశనమైంది. నా బీసీలు, నా ఎస్సీలు, నా ఎస్టీలు అంటూ అణగారిన వర్గాలను మోసగించిన వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి. ఈ ప్రభుత్వంపై నారా లోకేష్ చేస్తున్న పోరాటానికి యువత, మహిళలు అండగా నిలుస్తున్నారు. నియోజకవర్గంలో వైసీపీ పెద్దలు రోజుకో వలసపక్షిని రంగంలోకి దింపుతున్నారు. ఉషశ్రీ చరణ్ ను ఇక్కడ అభ్యర్థిగా తెచ్చారు. ఆమె వాలంటీర్లు, పోలీసులను అడ్డుపెట్టుకొని టీడీపీ కేడర్ పై తప్పుడు కేసులు పెడుతున్నారు. యువనేత లోకేష్ స్ఫూర్తితో వైసీపీ నాయకుల అరాచకాన్ని దీటుగా ఎదుర్కొంటాం. వాలంటీర్ వ్యవస్థను అడ్డుపెట్టుకొని టీడీపీ కేడర్‌ను వైసీపీ నేతలు బెదిరిస్తున్నారు. రాయలసీమకు తాగునీరు, సాగునీటి కష్టాలను తీర్చి కియాపరిశ్రమతో యువతకు ఉపాధి కల్పించిన విజనరీ చంద్రబాబు నాయుడు. రాష్ట్రంలో అభివృద్ధి జరగాలన్నా, యువతకు జాబులు రావాలన్నా మళ్లీ బాబు రావాల్సిందే. పెనుకొండ ప్రాంతం ఇండస్ట్రియల్ హబ్ గా అభివృద్ధి చెందడానికి చంద్రబాబు కృషే కారణం. పెనుకొండ నియోజకవర్గంలో భారీ మెజారిటీతో గెలిచి చంద్రబాబు, లోకేష్ లకు కానుకగా ఇస్తాం. టీడీపీ-జనసేన కార్యకర్తలు చైతన్యవంతులై వైసీపీ అరాచకాలను ఎదుర్కోవాలని సవిత పిలుపు ఇచ్చారు.



## మనసున్న నాయకుడు చంద్రబాబు

**- మాజీమంత్రి నిమ్మల కిష్టప్ప**

పెనుకొండ (చైతన్యరథం): నిరంత రం కరువుతో కొట్టుమిట్టాడే అనంత పురం జిల్లాలో వేరుశెనగకు పరిహారం ఇచ్చి ఆదుకున్న మనసున్న నాయకుడు చంద్రబాబు నాయుడు అని టీడీపీ సీని యర్ నాయకుడు,మాజీ మంత్రి నిమ్మల కిష్టప్ప అన్నారు. పెనుకొండలో గురు వారం జరిగిన యువనేత లోకేష్ శంఖా రావం సభలో ఆయన మాట్లాడుతూ ఈ



రోజు మంత్రులు, ఎమ్మెల్యేలకు జగన్ అపాయింట్ మెంటే దొరకడం లేదు. ఇక వారు ఏ విధంగా నిధులు తెచ్చి అభివృద్ధి చేయగలరని ప్రశ్నించారు. దోచుకోవడం తప్ప ప్రజానీకానికి మేలు చేద్దామనే ఆలో చన ఏ ఒక్క వైసీపీ ప్రజాప్రతినిధికి లేదు. టీడీపీ హయాంలో స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పించడంవల్లే వేలాదిమంది బీసీలు వివిధ పద వులు పొందగలిగారు. జగన్ అరాచకపాలనలో బీసీలు మళ్లీ దశాబ్దాల క్రితం నాటి భయానక పరిస్థితులు ఎదుర్కొంటున్నారు.బీసీలకు రక్షణగా నిలిచేందుకు చంద్రబాబు ప్రత్యేక చట్టంతెస్తామని చెప్పారు. అన్నివర్గాలు ప్రశాంతంగా జీవించాలన్నా, కరువు సీమ అభివృద్ధి చెందాలన్నా మళ్లీ చంద్రబాబును సీఎం చేసుకోవాలని కిష్టప్ప అన్నారు.

## టీడీపీ-జనసేన జెండా ఎగరేస్తాం

**- మడకశిర జనసేన సమన్వయకర్త రంగస్వామి**

మడకశిర (చైతన్యరథం): రాష్ట్ర ప్రజలు చంద్రబాబు,పవన్‌కళ్యాణ్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని మడకశిర జనసేన సమన్వయకర్త రంగస్వామి అన్నారు. మడకశిరలో గురువారం జరిగిన యువ నేత లోకేష్ శంఖారావం సభలో ఆయన మాట్లాడుతూ రెండుపార్టీల ఉమ్మడి అభ్యర్థి సునీల్‌కుమార్‌ను అత్యధిక మెజా రిటీతో గెలిపించి మడకశిరలో టీడీపీ-



జనసేన జెండా ఎగురవేస్తామన్నారు. రాబోయే ప్రజాప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తుందన్నారు. యువ నేత లోకేష్ శంఖారావం స్ఫూర్తితో అరాచకపాలన అంతానికి టీడీపీ-జనసేన కార్యకర్తలంతా కలసికట్టుగా పనిచేయాలని రంగస్వామి సూచించారు.

# బీసీల వ్యతిరేకి జగన్‌రెడ్డి: అచ్చెన్నాయుడు



అమరావతి: రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉండే వెనుకబడిన తరగతుల (బీసీ లు) పట్ల గత ఐదేళ్లుగా జగన్‌రెడ్డి పాలన లో బహిరంగమైన వ్యతిరేక, నిర్లక్ష్య ధోరణి ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రంగా నిర సించారు. గురువారంనాడు తెదేపా కేంద్ర కార్యాలయంలో పత్రికా సమావేశంలో మాట్లాడుతూ జగన్‌రెడ్డి బీసీ వ్యతిరేక మానసికతను ఆయన ఎండగట్టారు.

బీసీల సమగ్రాభివృద్ధికి తెదేపా-జన సేన కూటమి మంగళవారం నాడు విడు దల చేసిన బీసీ డిక్లరేషన్ ప్రాధాన్యతను ప్రస్తావిస్తూ.. దీనిపై వైసీపీ నాయకులు అవాకులు, చవాకులు మాట్లాడుతున్న నేపథ్యంలో అచ్చెన్నాయుడు ముఖ్యమంత్రికి ఈ క్రింది ప్రశ్నలు సంధించి, సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

1. ఈ ఐదేళ్ల పాలనలో రూ.75వేల కోట్ల బీసీ సబ్‌ప్లాన్ నిధులను జగన్‌రెడ్డి ప్రభుత్వం దారి మళ్లించింది నిజమా? కాదా?
2. స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్‌ను 34శాతం నుండి 24శాతానికి తగ్గించి బీసీలు 16,800 రాజ్యాంగ పదవుల ను కోల్పోవటానికి జగన్ రెడ్డి కారణం కాదా?
3. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 4 లక్షల మంది బీసీలకు రూ.3,700 కోట్ల మేరకు రుణాలందించి సహాయ పడితే, గత ఐదేళ్లుగా ఈ దిశలో జగన్ రెడ్డి ప్రభుత్వం చేసిందిశూన్యం కాదా?
4. యాభై ఆరు బీసీ కార్పొరేషన్‌లను ఏర్పాటు చేసి ఏ కార్పొరేషన్ ద్వారా అయినా ఒక్క రూపాయి ఆర్థిక సహాయమైనా సంబంధిత బీసీ కులాలకు అందజేశారా?

బీసీల బాగోగుల గురించి మాట్లాడే నైతిక హక్కు ముఖ్యమంత్రి జగన్ రెడ్డికి లేదని.. తానడిగిన ప్రశ్నలకు ముఖ్యమంత్రి సూటిగా సమాధానం చెప్పాలని అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు.

# దళిత నాయకులను వేదికపై నుంచి దించేయడం నేరం

- ఎస్సీ, ఎస్టీ యాక్టు కింద కేసు నమోదు చేయాలి
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య డిమాండ్

అమరావతి (చైతన్యరథం): వెలిగొండ సభలో వేదికపై నుండి దళిత నాయకులను సీఎం జగన్‌రెడ్డి దించేయడం క్షమించరాని అపరాధం, చట్టరీత్యా నేరమని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వర్ల రామయ్య మాట్లాడుతూ జగన్ దళిత వ్యతిరేకి అన్నారు. తన పక్కన దళితులు కూర్చుంటే ఆయనకు గిట్టదు. ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెంలోని వెలిగొండసభలో వైసీపీ ఇన్‌ఛార్జ్ తాడిపత్రి చంద్రశేఖర్, మంత్రి ఆదిమూలపు సురేష్‌లను వేదిక నుండి కిందికి పంపేశారు. ఆ స్థానాల్లో తన సామాజిక వర్గానికి చెందిన వైవీ సుబ్బారెడ్డి, జడ్పీ ఛైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మలను జగన్‌రెడ్డి కూర్చోబెట్టారు. జగన్ పక్కన దళితులు కూర్చోవడం ఇష్టం లేకనే లేపి కిందికి పంపారు. గతంలో డిప్యూటీ సీఎం పినిపే విశ్వరూప్‌ని సభలో మోకాళ్లపై కూర్చోబెట్టారు. మరో సభలో అందరూ కుర్చీలలో కూర్చునిఉండగా డిప్యూటీ సీఎం నారాయణ స్వామి అందరికన్నా వెనుక చేతులు కట్టుకొని నిలబడేలా చేశారు. దళితులను వేదిక దిగిపోవాలని ముఖ్యమంత్రి అనటం చట్టరీత్యా నేరమని వర్ల రామయ్య స్పష్టం చేశారు.

### కేసు నమోదు చేయాలి

నేషనల్ ఎస్సీ కమిషన్ ఛైర్మన్ ఈ ఘటనను సుమోటోగా తీసుకొని ఎస్సీ, ఎస్టీ యాక్టు కింద కేసు నమోదుచేయాలి. గతంలో టీడీపీ అధినేత చంద్రబాబు పర్యటన సందర్భంగా ఇదే ఆదిమూలపు సురేష్ చొక్కా విప్పి నడిరోడ్డుపై తిరుగుతూ దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశాడు. ఇప్పుడు ఆయనకే అవమానం జరిగింది. వెలిగొండ సభలో వైసీపీ తరఫున పోటీ చేయబోయే వ్యక్తిని, పక్కన ఉన్న మంత్రి ఆదిమూలపు సురేష్‌ను కూడా సీఎం జగన్‌రెడ్డి అవమానపరచి మీరు వేదిక కిందికి వెళ్లిపోండి అని పంపించేయడం ఎంతవరకు సబబు? జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, వైవీ సుబ్బారెడ్డిలను ఆ స్థానాల్లో కూర్చోబెట్టడం న్యాయమా అని వర్ల ప్రశ్నించారు.

### దళితుల ఓట్లు మాత్రమే కావాలి

జగన్‌కు దళితులంటే అస్సలు పడదు. ఆయన దళిత వ్యతిరేకి. జగన్‌కు దళితులు వద్దు గానీ దళితుల ఓట్లు మాత్రం కావాలి. దళితుల ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చి దళితులను అడుగడుగునా ఇబ్బందులపాలు చేస్తున్నాడు. ఇంతగా దళితులను ఈసడించుకుంటున్నా అవమానాలకు గురిచేస్తున్నా చైతన్యం కొరవడిన దళిత నాయకులు, ఇప్పటికీ జగన్‌కు జీ హుజూర్ అంటున్నారు. దళితులంటే జగన్‌కు ఎందుకింత వ్యతిరేకత, అసూయ, ఈసడింపు? వెలిగొండ సభలో జగన్‌కు దళితుల పట్ల ఉన్న అభిప్రాయం కొట్టొచ్చినట్లు కనబడింది. ఈ సంఘటనపై దళితులకు జగన్ సమాధానం చెప్పాలని వర్ల డిమాండ్ చేశారు.

దళిత వ్యతిరేకి అయిన జగన్‌ను ప్రజలు నమ్మర్దు.



ముఖ్యమంత్రిగా ప్రతి మూడు నెలలకు ఒకసారి దళితులపై జరిగే దాడులపై సమీక్షించాల్సి ఉంది. కానీ ఈ ఐదేళ్లలో ఒక్కసారి కూడా సమీక్షించిన దాఖలాలు లేవు. దీన్ని బట్టి ప్రభుత్వానికి నైతిక విలువలు లేవని భావించాల్సి వస్తోందని వర్ల అన్నారు.

### రెడ్లను అందలమెక్కించడం జగన్ వ్యవహారశైలి

గతంలో ఒక సభలో దళిత వర్గానికి చెందిన డిప్యూటీ సీఎం నారాయణస్వామిని నిలబెట్టి, ఆయనకంటే తక్కువ హెూదాలో ఉన్న అప్పటి టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిలను వేదికపై కుర్చీల్లో కూర్చోబెట్టారు. నారాయణస్వామి హెూదాలో, వయసులో పెద్దవాడైనా కించపరిచే రీతిలో ఆయనను నిలబెట్టించారు. మామూలు మంత్రిని, టీటీడీ ఛైర్మన్‌ని కూర్చోబెట్టారు. నారాయణస్వామికి నైతిక విలువలుంటే వేదికలో కుర్చీ లేనప్పుడు కేబినెట్‌లో ఎందుకని రాజీనామా చేసిఉండాల్సిందని వర్ల అన్నారు.

### ఏపీపీఎస్సీ సభ్యుడు సోనీఉడ్ సైతం..

జగన్ ప్రభుత్వంలో దళితులపై జరుగుతున్న దారుణాలు చూసి, ఒక దళితుడుగా బాధపడుతున్నానని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మెంబర్ సోనీఉడ్ సైతం ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ కమిషన్ మెంబర్‌గా ఎందుకు ఉన్నానా అని బాధపడ్డారు. ఆయనను ఆ పదవిలో నియమించింది జగన్ రెడ్డి ప్రభుత్వమే. ఆయన విమర్శలకు, ఆవేదనకు కూడా ప్రభుత్వం నుంచి స్పందన లేదు. జగన్ ప్రభుత్వంలో దళితులపై విపరీతంగా దాడులు జరుగుతున్నాయి. మాస్క్ అడిగినందుకు డాక్టర్ సుధాకర్ ను పిచ్చివాడిని చేసి చంపేశారు. ఇసుక అక్రమ రవాణా జరుగుతోందంటే వరప్రసాద్ అనే దళితుడికి పోలీసు స్టేషన్‌లో శిరోముండనం చేశారు. నలుగురు వైసీపీ సానుభూతిపరులు ఒక దళిత మహిళపై అత్యాచారం చేశారు. మాస్క్ పెట్టుకోలేదని కిరణ్ కుమార్ అనే దళితుడిని కొట్టి చంపారు. అధిక ధరలకు నాసిరకం మద్యం అమ్ముతున్నారని ప్రశ్నించినందుకు ఓంప్రకాశ్ అనే దళిత యువకుడిని చంపారు. ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలో లక్ష్మీ అనే దళిత మహిళను అత్యాచారం చేసి చంపారు. వెటర్నరీ డాక్టర్ అచ్చెన్నను వేధించి చంపేశారని వర్ల రామయ్య ఆవేదన వ్యక్తం చేశారు.

# చేయూత కాదు, జగన్‌రెడ్డి చేతివాటం

- ఆర్థిక సాయం పేరుతో అక్కచెల్లెమ్మలకు నమ్మకద్రోహం
- 45 ఏళ్లు దాటిన మహిళలకు నెలకు రూ. 3 వేల హామీకి తూట్లు
- ఐదేళ్లకు కలిపి రూ.75 వేలతో సరిపెట్టి మోసం
- ధ్వజమెత్తిన ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ



అమరావతి (చైతన్యరథం): మాటల్లో నా అక్క చెల్లెమ్మలంటూ కల్లబొల్లి కబుర్లు చెప్పే జగన్‌రెడ్డి చేతల్లో వారిని నట్టేట ముంచుతున్నాడని టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ విమర్శించారు. అనకాపల్లి జిల్లాలో చేయూత పథకం 4వ విడత నిధుల విడుదల సందర్భంగా మహిళలను ఉద్ధరించినట్టు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పచ్చి అబద్ధాలు చెప్పడం సిగ్గుచేటని ఒక ప్రకటనలో అనురాధ తప్పుబట్టారు. ఎన్నికలకు ముందు చేయూత పథకం కింద 45ఏళ్లు దాటిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ మహిళలకు నెలకు రూ.3 వేల చొప్పున పెన్షన్ ఇస్తానని జగన్ హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక పెన్షన్‌కాదు...ఐదేళ్లకు కలిపి రూ.75,000 ఆర్థికసాయం అందిస్తానని మాట మార్చారు. జగన్ రెడ్డి చేసిన మోసంతో ఒక్కో మహిళకు రూ.1.05 లక్షల చొప్పున నష్టం జరిగిం ది. ఇది మహిళలను మోసం చేయడంకాదా అని అనురాధ ప్రశ్నించారు.

మహిళా సంక్షేమానికి ఈ ఐదేళ్లలో జగన్‌రెడ్డి చేసింది శూన్యం. మహిళల ఆర్థిక స్వావలంబనకు చంద్రబాబు అమలు చేసిన అనేక పథకాలను రద్దు చేసి తాను మహిళా ఉద్ధారకుడిగా మాట్లాడటం దుర్మార్గం. పిన్నమ్మ తాళి తెంచిన నరహంతకుల్ని రక్షిస్తున్న జగన్‌రెడ్డి మహిళా ద్రోహి కాదా? చెల్లికి ఆస్తిలో భాగం ఇవ్వని జగన్‌రెడ్డి మోసగాడు కాదా? సొంత చెల్లెళ్లకే న్యాయంచేయలేని జగన్‌రెడ్డి రాష్ట్రంలోని ఆడబిడ్డలను ఉద్ధరిస్తాడా? జీతాలు పెంచమని వేడుకున్న అంగన్వాడీ, ఆశా వర్కర్లపై పోలీసులతో లాఠీచార్జి చేయించడం, ఏపీని అత్యాచారాలకు కేరాఫ్ అడ్రస్‌గా మార్చడం మహిళల పట్ల జగన్ రెడ్డి చిత్తశుద్ధికి నిదర్శనం. జగన్‌రెడ్డి చెప్పే కల్లబొల్లి మాటలు నమ్మేందుకు ప్రజలు సిద్ధంగా లేరు. రాబోయే ఎన్నికల్లో జగన్‌రెడ్డి ప్రభుత్వాన్ని మహిళలే గద్దె దించుతారని అనురాధ స్పష్టం చేశారు.



## టీడీపీ - జనసేన విజయం సాధించడం ఖాయం

*- కేశినేని శివనాథ్ వెల్లడి*

తిరువూరు (చైతన్యరథం): జగన్ ప్రభుత్వం గత నాలుగున్నరేళ్లుగా వ్యాపారస్తులు, ఉద్యోగులను అనేక రకాలుగా ఇబ్బందులు పెట్టిందని విజయవాడ పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి కేశినేని శివనాథ్ అన్నారు. గురువారం గంపలగూడెం తోటమూల సెంటర్లో జనసేన పార్టీ కార్యాలయాన్ని ఆ పార్టీ నేతలతో కలిసి చిన్ని ప్రారంభించారు. గంపలగూడెంలో భారీ ర్యాలీతో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో చిన్ని, తిరువూరు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి కొలికపూడి శ్రీనివాసరావు, జనసేన నాయకురాలు రావి సౌజన్య, బొలియశెట్టి శ్రీకాంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేశినేని చిన్ని మాట్లాడుతూ... రాబోయే రెండు నెలల్లో జనసేన - టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని తెలిపారు. వ్యాపారస్తులకు చంద్రబాబు ఎప్పుడు అండగా ఉంటారని చెప్పారు. వ్యాపారులకు ఇష్టమైన నాయకుడు దివంగత ముఖ్యమంత్రి రోశయ్య చనిపోయినప్పుడు దండ కూడా వేయటానికి ఇష్టపడని జగన్ ఈ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నారని మండిపడ్డారు. ఎంత విద్వేషం, ద్వేషం ఉన్న నాయకులు ఉన్నారో వ్యాపారులు ఒకసారి ఆలోచించుకోవాలని చెప్పారు. తాము అధికారంలో రాగానే వ్యాపారులకు ఎలాంటి వేధింపులు ఉండవని హామీ ఇచ్చారు. టీడీపీ - జనసేన ఉమ్మడి అభ్యర్థి కొలికపూడి శ్రీనివాసరావు అండగా ఉంటారని తెలిపారు. శ్రీనివాసరావు ఎంతోమంది ఐఏఎస్, ఐపీఎస్‌లను తయారు చేశారని చెప్పారు. అలాంటి వ్యక్తి చేతుల్లో మన నియోజకవర్గం ఉందంటే ఈ నియోజకవర్గ అభివృద్ధి ఎంతో ఉన్నతంగా ఉంటుందని కేశినేని చిన్ని పేర్కొన్నారు.

# ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా పాటించాలి

*- రాజకీయ పార్టీలతో సమావేశంలో సీఈఓ*



అమరావతి: ఎన్నికల షెడ్యూల్ వచ్చిన వెంటనే రాజకీయ పార్టీలు ప్రవర్తనా నియమావళిని అనుసరించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో) ముఖేశ్ కుమార్ మీనా స్పష్టం చేశారు. సచివాలయంలో గురువారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన సమావేశం నిర్వహించారు. నామినేషన్ల ప్రక్రియలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రచారంలో హెలికాప్టర్లు, వాహనాల వినియోగం, సభలు, సమావేశాలు, ఊరేగింపుల నిర్వహణకు ముందుగా తీసుకోవాల్సిన అనుమతుల వ్యవహారంపై సూచనలు చేశారు.

ప్రత్యేకించి ఎన్నికల ప్రచారంలో రాజకీయ పార్టీలు, అభ్యర్థులు చేసే వ్యయంపై సూచనలిచ్చారు. పోలింగ్ ప్రక్రియతో పాటు కౌంటింగ్ రోజున రాజకీయ పార్టీలు, వారి తరపున ప్రతినిధులు అనుసరించాల్సిన విధివిధానాలను వివరించారు. కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా రాజకీయ పార్టీలు నడుచుకోవాలన్నారు. మార్గదర్శకాలపై అవగాహన ఉంటే త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో సందేహాలకు, గందరగోళానికి తావుండదని పేర్కొన్నారు. మరోవైపు రాజకీయ పార్టీలు ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న వివిధ అంశాలను సీఈవో దృష్టికి తెచ్చాయి. ఎన్నికల విధుల్లో వాలంటీర్ల జోక్యం, కొందరు ఉద్యోగులు పరిధి దాటి వ్యవహరిస్తోన్న అంశంపై టీడీపీ, సీపీఎం నేతలు ఫిర్యాదు చేశారు.

# ఏపీఎస్ ఆర్టీసీ కాదు... వైఎస్సార్టీసీ

- వైసీపీ సేవలో తరిస్తున్న ఆర్టీసీ
- నిబంధనలకు విరుద్ధంగా వైసీపీ సభలకు బస్సులు
- ప్రతిపక్ష సభలకు మాత్రం అనుమతి లేదు
- స్మగ్లర్ విజయానందరెడ్డి చేతిలో ఆర్టీసీ విలవిల



అమరావతి, చైతన్యరథం: రాష్ట్ర ప్రగతి చక్రం ఏపీఎస్ ఆర్టీసీ ఒక ఎర్రచందనం స్మగ్లర్ చేతిలో చిక్కి విలవిలలాడుతోంది. స్మగ్లింగ్‌చేస్తూ పట్టుబడి జైలు జీవితం కూడా గడిపిన విజయానందరెడ్డికి జగన్‌రెడ్డి... ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పదవి ఇచ్చి అందలం ఎక్కించాడు. దానికి కృతజ్ఞతగా విజయానందరెడ్డి ఏపీఎస్ ఆర్టీసీని వైఎస్సార్టీసీగా మార్చేశాడు. జాతీయ స్థాయిలో పేరు గాంచిన ఏపీఎస్‌ఆర్టీసీని మరింత సమర్థవంతంగా నడపడం మానేసి దాన్ని తమ రాజకీయ అవసరాలు తీర్చే సంస్థగా మార్చేశారు. ఆర్టీసీలో ఉన్న మొత్తం 8,250 సొంత బస్సుల్లో 1630 బస్సులు డొక్కుగా మారగా... వాటిని రీప్లేస్ చేసే ఆలోచనలు ఏమాత్రం చేయడం లేదు.కానీ ప్రయాణీకులపై మాత్రం ఈ ఐదేళ్ల కాలంలో మూడుసార్లు ఛార్జీలు పెంచి రెండువేల కోట్ల రూపాయల భారాన్ని మోపారు. మరోవైపున ఆర్టీసీని తమ జేబుసంస్థలా వాడుతూ ఆ సంస్థకు నష్టం తెస్తున్నారు.

### సిద్ధం సభతో ఆర్టీసీకి నాలుగు కోట్ల నష్టం

ప్రభుత్వ, ప్రయివేట్ కార్యక్రమాల కోసం ఆర్టీసీ అద్దె ప్రాతిపదికన బస్సులు పంపిస్తుంది. ప్రయివేట్ కార్యక్రమాలకయితే ముందుగానే సెక్యూరిటీ డిపాజిట్ కట్టి బస్సులను తీసుకెళ్లాలి. అతర్వాత జీఎస్టీతో సహా అద్దె వసూలు చేస్తుంది. అయితే వైసీపీ పార్టీ కార్యక్రమాలకు బస్సులను కేటాయించేప్పుడు ఈ నిబంధనను పాటించడం లేదు. ప్రయాణీకుల అవస్థలను దృష్టిలో పెట్టుకోకుండా పరిమితికి మించి కూడా వైసీపీ సభలకు బస్సులను కేటాయిస్తున్నారు. ఇటీవల రాప్తాడులో జరిగిన సిద్ధం సభకు ఏకంగా మూడు వేల ఆర్టీసీ బస్సులను కేటాయించారు. అంతకుముందు 2022లో నాగార్జున యూనివర్శిటీ ఎదురుగా వైసీపీ పార్టీ ప్లీనం కోసం 1857 బస్సులను కేటాయించారు. అంటే ఆర్టీసీకున్న బస్సుల్లో దాదాపు 25శాతం బస్సులను వైసీపీ సభలకు కేటాయిస్తే ప్రయాణీకులు ఎంత అవస్థలు పడతారు అనేది ఆర్టీసీ వైస్ ఛైర్మన్ విజయా నందరెడ్డికి పట్టడం లేదు. పైగా రాప్తాడు సభకు పంపించిన బస్సుల అద్దె కింద 8.79కోట్ల రూపాయలను కట్టాల్సి ఉండగా వైసీపీ కేవలం 5కోట్ల రూపాయలను మాత్రమే చెల్లించింది. ఒక్క రాప్తాడు సభకే ఆర్టీసీ నాలుగు కోట్ల రూపాయలను నష్టపోయింది.

### ప్రతిపక్ష పార్టీల సభలకు మాత్రం బస్సులు ఇవ్వరు

ఒకవైపు వైసీపీ సభలకు నిబంధలకు విరుద్ధంగా, సంస్థకు నష్టం చేస్తూ కూడా ఇబ్బడిముబ్బడిగా బస్సులు కేటాయిస్తున్న వైఎస్ ఛైర్మన్ విజయానందరెడ్డి ప్రతిపక్షాలు సభలు పెట్టుకుంటే మాత్రం ఆర్టీసీ బస్సులు కేటాయించకుండా అడ్డుపడుతున్నాడు. నిబంధనల ప్రకారమే బస్సులు అద్దెకు తీసుకుంటామని, ముందుగానే సెక్యూరిటీ డిపాజిట్ చేస్తామని ప్రతిపక్ష నేతలు ముందుకు వచ్చినప్పటికీ ఆర్టీసీ బస్సులు మాత్రం కేటాయించడం లేదు. ఆఖరికి ఖమ్మంలో జరిగిన బీఆర్ఎస్ సభకు సైతం 150 బస్సులను పంపించిన ఆర్టీసీ టీడీపీ సభలకు మాత్రం బస్సులు అడిగితే కాదు అంటోంది. రాజమహేంద్రవరంలో జరిగిన మహానాడుకు గానీ, విజయనగరం జిల్లాలో నిర్వహించన యువగళం సభకు గానీ, తాడేపల్లి గూడెంలో జరిగిన జెండా సభకు గానీ బస్సులు కోరితే ఒక్కటి కూడా ఇవ్వలేదు. అడ్వాన్స్ తీసుకొని బస్సులను పంపాలని టీడీపీ అధికారులు వివిధ డిపోల అధికారులను కలిసినా... టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు చివరకు ఆర్టీసీ ఎండీకి లేఖ రాసినా గానీ ఒక్క బస్సును కూడా పంపించలేదు. బస్సుల కేటాయింపులో ఒక వైపు ఆర్టీసీకి నష్టం కల్గిస్తున్నారు. మరోవైపు రాజకీయ కక్ష సాధింపులకు కూడా పాల్పడుతున్నారు.

---

# ఈవో ధర్మారెడ్డి చేసేవన్నీ అధర్మాలే!

- టీటీడీ పవిత్రతకు భంగం
- పదవిని అడ్డుపెట్టుకొని అక్రమ పనులు
- జగన్‌రెడ్డి కోసం లాబీయింగ్‌లు



అమరావతి, చైతన్యరథం: టీటీడీ ఈవో ధర్మారెడ్డి తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను మంటగలుపుతున్నాడు. అధర్మాలు, అవినీతి, అక్రమాలు చేస్తూ ఆ ఏడుకొండల స్వామి ఆలయానికి అపకీర్తిని తెస్తున్నాడు. నిత్యం ధర్మ పరిరక్షకుడిగా ఉండి భక్తులసేవలో తరలించాల్సిన టీటీడీ ఈవో...సిఎం జగన్‌రెడ్డి సేవలో అన్యాయాలకు,అక్రమాలకు అడ్రస్‌గా మారాడు. స్వామి కార్యం చేయాల్సింది పోయి తనకు పదవిని కట్టబెట్టిన జగన్‌రెడ్డి అక్రమాలను దాచిపెట్టేందుకు లాబీయింగ్ చేసే పనిలో నిమగ్నమయ్యాడు. తిరుమల తిరుపతి దేవస్థానం పేరు ప్రఖ్యాతులను వాడుకొని, తానుచేసిన తప్పులను కప్పిపుచ్చుకునే పనులు చేసిపెట్టేందుకే అర్హతలేని ధర్మారెడ్డిని ఒక సీనియర్ ఐఎఎస్ నిర్వహించాల్సిన పోస్టులో సిఎం జగన్‌రెడ్డి కూర్చొబెట్టాడు. దానికి ప్రతిఫలంగా టీటీడీ పవిత్రతను మంటకలుపుతూ ధర్మారెడ్డి అన్నిరకాల అధర్మాలకు పాల్పడుతున్నాడు.

### పదవిని అడ్డుపెట్టుకొని లాబీయింగ్‌లు

తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో పదవిలో ఉన్న ధర్మారెడ్డి ఆ పదవిని అడ్డుపెట్టుకొని జగన్‌రెడ్డి చేసిన అన్యాయాలను కప్పిపుచ్చేందుకు వివిధ వ్యవస్థలను, సంస్థలను, వ్యక్తులను మేనేజ్ చేసే పనులు చేస్తున్నాడు. ఈ క్రమంలోనే రాష్ట్ర హైకోర్టులోని ఒక సీనియర్ న్యాయమూర్తికి రెండు కోట్ల రూపాయల విలువైన విలువైన బంగారు వాచ్‌ను ఎరగావేశాడు ధర్మారెడ్డి. అయితే ఆ న్యాయమూర్తి వాచ్‌ను విసిరి కొట్టి ఈ వ్యవహారాన్ని సుప్రీంకోర్ట్ దృష్టికి తీసుకెళ్లారనే వార్తలు వచ్చాయి. అంతకు ముందు వైఎస్ వివేకానంద రెడ్డి హత్యను పక్కదారి పట్టించే ప్రయత్నం చేశాడు. వైఎస్ వివేకా కూతురు సునీతారెడ్డికి కేంద్ర హోంశాఖ కార్యదర్శితో మీటింగ్ ఏర్పాటు చేశాడు. ధర్మారెడ్డి కేసును తప్పుదోవ పట్టించే ప్రయత్నంలో భాగంగానేఈ మీటింగ్ ఏర్పాటుచేశాడని సునీతారెడ్డి ఇచ్చిన వాంగ్మూలంలో పేర్కొన్నారు. అంతేకాక ఎంపీ రఘురామకృష్ణరాజును అక్రమంగా అరెస్ట్ చేసి, కొట్టిన విషయంలో మిలటరీ హాస్పిటల్‌ను మేనేజ్ చేసేందుకు కూడా ధర్మారెడ్డి ప్రయత్నించాడు. ఈవిధంగా టీటీడీ ఈవో పోస్టును అడ్డుపెట్టుకొని దాని ద్వారా వచ్చిన పరిచయాలను జగన్‌రెడ్డి కోసం ధర్మారెడ్డి దుర్వినియోగం చేస్తూ టీటీడీ పవిత్రతను మంటగలుపుతున్నాడు.

### చరిత్రంతా అక్రమాలే

ఈవో ధర్మారెడ్డి చరిత్ర మొదటి నుండి అక్రమాలతోనే నిండి ఉంది. ఢిల్లీ కంటోన్మెంట్‌లో డిఫెన్స్ సీఈవోగా ఉన్నప్పుడు అతనిపై కేసు నమోదైంది. ధర్మారెడ్డి అవినీతిపై 14 సెక్షన్ల కింద ఢిల్లీలో కేసులు నమోదయ్యాయి. ఆ కేసులను దాచిపెట్టి దొడ్డిదారిలో టీటీడీ ఈవోగా వచ్చాడు. టీటీడీలో జరిగిన డాలర్ల కుంభకోణంలో ధర్మారెడ్డికి పాత్ర ఉంది. ఈ కేసుకు సంబంధించి ఆయన పీఏ ఆత్మహత్యకు కూడా ప్రయత్నించాడు. అన్ని రకాలుగానూ ధర్మారెడ్డి అవినీతికి, అక్రమాలకు కేరాఫ్‌గా మారాడు. ఇతనిపై కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని టీటీడీ పవిత్రతను కాపాడాలి.

---

# జగన్ మళ్లీ వస్తే సీమలో ఏమీ మిగలదు: పవన్

- తనకు సలహాలు ఇచ్చినవాళ్లు వైసీపీలో చేరుతున్నారని వ్యాఖ్య
- ముద్రగడ, జోగయ్యపై పరోక్ష విమర్శలు



అమరావతి: రాయలసీమ ప్రాంతం కొందరి కబంధహస్తాల్లో చిక్కుకు పోయిందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. చిత్తూరు వైసీపీ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు గురువారం పవన్ సమక్షంలో జనసేనలో చేరారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ...కాపునేతలు ముద్రగడ పద్మనాభం, చేగొండి హరిరామ జోగయ్యలపై పరోక్షంగా విమర్శలు గుప్పించారు. మొన్నటి వరకు కొందరు తనకు సలహాలు ఇచ్చారని... ఇప్పుడు వైసీపీలోకి వెళ్లిపోయారని ఎద్దేవాచేశారు. అవసరాల మేరకు మాట్లాడే వ్యక్తులు తనకు అవసరం లేదని అన్నారు. సీట్లు ఎన్ని తీసుకోవాలి, రాజకీయాలు ఎలా చేయాలి అనేవిషయంపై ఇలాంటి వాళ్ల సలహాలు, సూచనలు తనకు అవసరం లేదని చెప్పారు. ఇకపై కాపురిజర్వేషన్ల గురించి కానీ, ఇతర అంశాలగురించి కానీ పద్ధతి ప్రకారం మాట్లాడాలని పవన్ సూచించారు.

రాయలసీమ బానిస సంకెళ్లలో ఉండిపోయింది. ప్రత్యేకించి చిత్తూరు జిల్లా ఒక కుటుంబం చేతిలో చిక్కుకుపోయింది. వ్యక్తిగతంగా పెద్దిరెడ్డి, ఆయన తనయుడు మిథున్‌రెడ్డితో నాకు విభేదాలు లేవు. కానీ, సీమలో కొందరు నేతలు ఆధిపత్యం చెలాయిస్తున్నారు. మరోసారి వైసీపీ వస్తే ఈప్రాంతంలో ఇంకేమీమిగలదు. ఉపాధి కోసం చాలా మంది అక్కడి నుంచి గల్ఫ్ దేశాలకు వెళ్లిపోతున్నారు. భయం వదిలేస్తేనే పరిస్థితులుమారతాయి.జగన్ గుంపు నుంచి సీమను రక్షించుకోవాలి. వైకాపా నేతలు తిరుపతిని అడ్డగోలుగా దోచుకుంటున్నారు. నాకు వ్యక్తిగతంగా పలుకుబడి, డబ్బులుఉన్నాయి, పెద్ద కుటుంబం ఉంది. కానీ, అన్నీ వదులుకుని రాజకీయాల్లోకి ఎందుకు వచ్చానంటే తెలుగు జాతి నా కుటుంబం అనుకున్నా. ఈసారి అణగారిన వర్గాలకు అండగా ఉందాం. చిన్న కులాల్లో ఐక్యత లేక జగనుకు ఊడిగం చేస్తున్నారు.

సెర్చ్ వారెంట్ లేకుండా పోలీసులు మా ఆవరణలోకి వచ్చారు. రాజకీయాల్లో ఇదంతా సహజం అంటే కుదరదు. ప్రజాస్వామ్యాన్ని అందరూ గౌరవించాలి.. లేదంటే సంకీర్ణ ప్రభుత్వం వచ్చాక అలాంటి వారిని గుర్తు పెట్టు కుంటాం. వైసీపీకి కొమ్ముకాసే పోలీసు అధికారులు జాగ్రత్తగా ఉండాలని పవన్ హెచ్చరించారు.

# పెదకూరపాడులో సమస్యాత్మక బూత్‌ల వద్ద భారీ బందోబస్తు, లైవ్ వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేయాలి

**- సీఈఓకు టీటీపీ సీనియర్ నేత షరీఫ్ లేఖ**

అమరావతి (చైతన్యరథం): పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గంలోని సమస్యాత్మక, సున్నితమైన పోలింగ్‌బూత్‌ల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ)కి టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, శాసనమండలి మాజీ ఛైర్మన్ ఎంఏ షరీఫ్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం సీఈఓకి షరీఫ్ లేఖ రాశారు. పెదకూరపాడు నియోజకవర్గంలోని సున్నితమైన పోలింగ్ బూత్‌ల వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేసి లైవ్ వెబ్ కాస్టింగ్ నిర్వహించాలని కోరారు.నియోజకవర్గంలో శాంతి భద్రతల సమస్యలు వచ్చే 25 ప్రాంతాల్లో భారీ బందోబస్తు పెట్టి నిరంతరం వెబ్ కాస్టింగ్ నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారికి మాజీ ఎమ్మెల్యే శ్రీధర్ ఇప్పటికే లేఖ రాశారన్నారు. శాంతియుతంగా ఎన్నికలు నిర్వహణకు పల్నాడు ఎస్పీ, కలెక్టర్, ఎన్నికల అధికారులకు తగిన ఆదేశాలను సీఈఓ తక్షణమే జారీ చేయాలి. శాంతి భద్రతలు సమస్యలు తలెత్తే 25 గ్రామాల జాబితాను తన లేఖకు షరీఫ్ జతచేశారు.



చైతన్యరథం

## టూకీగా..

### ఈసీ సమావేశానికి నన్నెందుకు పిలవలేదు

**- కేఏ పాల్ నిరసన**



అమరావతి: ఎన్నికల మార్గదర్శకాలపై రాజకీయ పార్టీలతో నిర్వహించిన సమావేశానికి తనను ఆహ్వానించకపోవటంపై ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ సచివాలయం వద్ద నిరసనకు దిగారు. తొలుత సచివాలయం ప్రధాన గేట్ వద్ద ఆయనను భద్రతా సిబ్బంది అడ్డుకున్నారు. వాగ్వాదానికి దిగడంతో అనుమతించారు. అయితే, సీఈవో ముఖేశ్‌కుమార్ మీనా వీడియో కాన్ఫరెన్స్‌లో ఉన్నారని, ఇప్పుడు కలవలేరని పాల్‌కు సిబ్బంది తెలిపారు. దీంతో ఆయన ఐదో బ్లాక్ మెట్ల వద్దే కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. రాజకీయ పార్టీలతో నిర్వహించిన సమావేశానికి తనను ఎందుకు ఆహ్వానించలేదని ప్రశ్నించారు. సీఈవో కార్యాలయం వద్ద నిరసన తెలిపేందుకు వీల్లేదంటూ భద్రతా సిబ్బంది ఆయనను బయటకు తరలించారు

### బీజేపీలో చేరిన కరుణాకరన్ కుమార్తె

ఢిల్లీ: కేరళలో కాంగ్రెస్‌పార్టీకి షాక్ తగిలింది. ఆ పార్టీ దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి కె.కరుణాకరన్ కూతురు పద్మజా వేణుగోపాల్ కాంగ్రెస్ పార్టీని వీడి బీజేపీలో చేరారు. ఆమె ఢిల్లీలోని బీజేపీ కార్యాలయంలో గురువారం కాషాయం కండువాను కప్పుకున్నారు. బీజేపీ కేరళ ఇంచార్జ్, కేంద్ర మాజీ మంత్రి ప్రకాశ్ జవదేకర్, ఇతర సీనియర్ల సమక్షంలో ఆమె పార్టీలో చేరారు. బీజేపీలో చేరిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీలో తనకు పార్టీలో ప్రాధాన్యత దక్కలేదని, అధిష్ఠానానికి ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆరోపించారు. సోనియా గాంధీ అంటే తనకు చాలా గౌరవం ఉందని... కానీ తనకు ఎప్పుడూ సమయం ఇవ్వలేదని విమర్శించారు.

ఇదిలావుంటే,పద్మజా వేణుగోపాల్ బీజేపీలో చేరడంపై ఆమె సోదరుడు, కాంగ్రెస్ ఎంపీ కె.మురళీధరన్ తీవ్రంగా స్పందించారు. ఆమె నిర్ణయం నమ్మకద్రోహమని విమర్శించారు.తన తండ్రి కరుణాకరన్ ఎప్పుడూ బీజేపీతో రాజీపడలేదని, ఆయన లౌకికవాదం వైపు ఉన్నారని వ్యాఖ్యానించారు. తన కుటుంబంలోని ఒకరు బీజేపీలో చేరడం విచారకరమన్నారు.

### రేషన్ కార్డు అంటే అడ్రస్ ప్రూఫ్ కాదు

**- ఢిల్లీ హైకోర్టు స్పష్టీకరణ**

రేషన్ కార్డు అంటే చిరునామాకు రుజువు (అడ్రస్ ప్రూఫ్) కాదని... ప్రజాపంపిణీ కోసమేనని ఢిల్లీ హైకోర్టు గురువారం స్పష్టం చేసింది. రేషన్ కార్డును అడ్రస్ లేదా నివాసానికి సంబంధించిన రుజువుగా పరిగణించలేమని వెల్లడించింది. ప్రజాపంపిణీ వ్యవస్థ కింద నిత్యావసర వస్తువులను పొందడానికి ప్రత్యేకంగా రేషన్ కార్డు జారీ చేస్తారన్నారు. కాబట్టి దీనిని ప్రూఫ్‌గా చూడలేమని తెలిపింది. ఢిల్లీలోని కాత్పుత్లీ కాలనీని అభివృద్ధి చేసిన తర్వాత పునరావాస పథకం కింద ప్రత్యామ్నాయ వసతి కల్పించాలని కోరుతూ అక్కడి వారు దాఖలు చేసిన పిటిషన్లపై ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి చంద్రధారి సింగ్ విచారణ జరిపారు. ఈ పథకం కింద ప్రయోజనం పొందేందుకు తప్పనిసరి ధ్రువీకరణపత్రంగా రేషన్ కార్డు ఉండాలని అధికార నోటీసులో పేర్కొన్నారు. దీనిని హైకోర్టు తప్పుబట్టింది. ఈ నిర్ణయం ఏకపక్షం, చట్టవిరుద్ధమని పేర్కొంది.

# విద్యార్థుల తరపున పోరాటం స్ఫూర్తిదాయకం

- కిలారు నాగశ్రావణ్‌కు అచ్చెన్నాయుడి ప్రశంస
- దౌర్జన్యంగా నిరాహార దీక్ష భగ్నం చేయడంపై ఆగ్రహం
- విద్యార్థులను ఉగ్రవాదుల్లా చిత్రీకరించడం ప్రభుత్వ దౌర్జన్యానికి నిదర్శనమని ధ్వజం



విజయవాడ (చైతన్యరథం): విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల కోరుతూ తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగశ్రావణ్ కిలారు చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షను పోలీసులు దౌర్జన్యంగా భగ్నం చేయడంపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రశ్నించే వారి గొంతు నొక్కాలని చూడటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి వ్యతిరేకమని మండిపడ్డారు. శ్రావణ్ పోరాటం యువతరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని ప్రశంసించారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ప్రకటన విడుదల చేశారు. మేనమామలా చదువుల పూర్తి బాధ్యత వహిస్తామని చెప్పిన జగన్.. విద్యార్థులను మోసం చేసి, కంస మామగా మారారని ధ్వజమెత్తారు. విద్యా దీవెన, వసతి దీవెన సహా అన్ని పథకాల్లో కోత విధించారని విమర్శించారు.

### మొత్తంగా రూ.3,400 కోట్ల బకాయిలు..

గత ఐదేళ్లలో రాష్ట్రప్రభుత్వం మొత్తంగా 20 విడతల్లో విద్యాదీవెన, వసతి దీవెన, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాల్సి ఉందని అచ్చెన్నాయుడు తెలిపారు. అయితే కేవలం 16 విడతల్లో మాత్రమే నిధులు విడుదల చేశారని గుర్తు చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌లో రూ.2,800 కోట్లు, పీజీ విద్యార్థులకు రూ.450 కోట్ల బకాయిలు, విద్యాదీవెనలో రూ.150 కోట్ల బకాయి పడిందని వెల్లడించారు. మొత్తంగా విద్యార్థులకు రూ.3,400 కోట్లు రాష్ట్రప్రభుత్వం చెల్లించాలని వివరించారు. వీటిపై విద్యార్థుల తరఫున పోరాటం చేస్తున్న నాగశ్రావణ్‌ను అక్రమంగా అరెస్ట్ చేయడం సరికాదన్నారు. తమ హక్కుల కోసం పోరాటం చేస్తున్న విద్యార్థులను ఉగ్రవాదుల్లా చిత్రీకరించి, దౌర్జన్యంగా వ్యవహరించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో యువత, విద్యార్థులే వైసీపీ పతనానికి నాంది పలుకుతారని స్పష్టం చేశారు.



# కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 4 శాతం డీఏ పెంపు

- ఏఐ అభివృద్ధి కోసం రూ.10 వేల కోట్లు కేటాయింపు
- ఈశాన్య భారతం కోసం కొత్త పారిశ్రామిక అభివృద్ధి పథకం
- జనపనారకు మద్దతు ధర పెంపు
- ఉజ్వల లబ్దిదారులకు గ్యాస్ రాయితీ పొడగింపు
- కేంద్ర కేబినెట్ నిర్ణయాలు

ఢిల్లీ: సార్వత్రిక ఎన్నికలకు ముందు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు తీపికబురు వచ్చేసింది. వారి కరవు భత్యం 4% పెరిగింది. దీంతో ఇప్పటి వరకు ఉన్న 46శాతం డీఏ 50శాతానికి చేరుకున్నట్లయ్యింది. జనవరి 1, 2024 నుంచే అమల్లోకి వస్తుందని ప్రభుత్వం తెలిపింది. తాజానిర్ణయంతో దాదాపు కోటి మంది ఉద్యోగులు, పెన్షనర్లు ప్రయోజనం పొందనున్నారు. తాజాగా జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి పీయూష్ గోయల్ వెల్లడించారు. డీఏ/ డీఆర్ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయంతో ఖజానాపై ఏటా రూ.12,889 కోట్ల అదనపు భారం పడనున్నట్లు అంచనా. 2024-25 ఆర్థిక సంవత్సరానికి దీని ప్రభావం రూ.15,014 కోట్లు అని ప్రభుత్వం పేర్కొంది. భారత్‌లో కృత్రిమ మేధ అభివృద్ధి, పరిశోధనల కోసం సమగ్ర వ్యవస్థ ఏర్పాటు చేసే దిశగా. రూ.10వేల కోట్లతో 'ఏఐ మిషన్‌కు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీనిద్వారా 'ఏఐ'పై యువతకు శిక్షణ, ఆవిష్కరణ కేంద్రాల ఏర్పాటు, కంప్యూటింగ్ మౌలిక సదుపాయాల కల్పన వంటి చర్యలు తీసుకోనున్నారు. గోవా శాసనసభలో షెడ్యూల్డ్ తెగలకు రిజర్వేషన్లు కల్పించే బిల్లుకు పచ్చజెండా ఊపింది. 40 స్థానాలున్న గోవా అసెంబ్లీలో ప్రస్తుతం ఎస్టీలకు రిజర్వేషన్ సీట్లు లేవు. జనాభా ఆధారంగా తదుపరి చర్యలు తీసుకోనున్నారు. ఈశాన్య భారతం కోసం రూ.10,081కోట్లతో కొత్త పారిశ్రామిక అభివృద్ధి పథకం 'ఉన్నతి'కి కేబినెట్ ఆమోదం లభించిం ది. సంబంధిత రాష్ట్రాల్లో పరిశ్రమల అభివృద్ధి, ఉపాధి కల్పన కోసం ఈ పథకాన్ని రూపొందించారు. ఆ 24-25 సీజన్‌లో ముడి జనపనారకు కనీస మద్దతు ధరను క్వింటాల్‌కు రూ.285 పెంచారు. దీంతో మొత్తం ధర రూ.5,885కి చేరింది.

ఈ నిర్ణయంతో తూర్పు రాష్ట్రాలు... ముఖ్యంగా పశ్చిమ బెంగాల్ రైతులకు ఎంతో మేలు జరుగుతుందని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. కేంద్ర కేబినెట్ ఉజ్వల లబ్ధిదారులకు కూడా గుడ్‌న్యూస్ చెప్పింది. వారికి వంట గ్యాస్ సిలిండర్‌పై ఇస్తున్న రాయితీ గడువును పొడిగించింది. ఒక్కో సిలిండర్‌పై ప్రస్తుతం రూ.300 సబ్సిడీని కేంద్రం అందిస్తోంది. ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమయ్యే ఆర్థిక సంవ త్సరానికీ ఈ రాయితీని వర్తింపజేసింది. ఏడాదికి 12 సిలిండర్ల వరకు ఈ రాయితీ లభిస్తుంది. మార్చి 31తో ఈ గడువు ముగియనున్న వేళ మోదీ నేతృత్వంలో జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ పొడిగింపు నిర్ణయం తీసుకున్నారు. దీనివల్ల 10 కోట్ల కుటుంబాలకు ప్రయోజనం చేకూరనుందని కేంద్రమంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. ప్రభుత్వ ఖజానాపై రూ.12వేల కోట్ల భారం పడనుందని చెప్పారు.

## కుక్క కాటు... చెప్పు దెబ్బ

**నీలివార్త**

### గత ప్రభుత్వం మహిళలను పట్టించుకోలేదు: సీఎం జగన్

**- సాక్షి వార్త**

**నిప్పులాంటి నిజం**

- మాటల్లో నా అక్కచెల్లెమ్మలంటూ కల్లబొల్లి కబుర్లు చెప్పే జగన్‌రెడ్డి చేతల్లో వారిని నట్టేట ముంచుతున్నాడు. అనకాపల్లి జిల్లాలో చేయూత పథకం 4వ విడత నిధుల విడుదల సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మహిళలను ఉద్ధరించినట్టు పచ్చి అబద్ధాలు చెప్పడం సిగ్గుచేటు.
- ఎన్నికలకు ముందు చేయూత పథకం కింద 45 ఏళ్లు దాటిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ మహిళలకు రూ.3 వేల చొప్పున పెన్షన్ ఇస్తానని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక పెన్షన్ కాదు... ఐదేళ్లకు కలిపి రూ.75,000 ఆర్థికసాయమని మడమ తిప్పారు. జగన్‌రెడ్డి చేసిన మోసంతో ఒక్కో మహిళకు రూ.1.05 లక్షల చొప్పున నష్టం జరిగింది. ఇది మహిళలను మోసం చేయడం కాదా జగన్‌రెడ్డీ?
- మహిళా సంక్షేమానికి ఈ ఐదేళ్లలో జగన్ రెడ్డి చేసింది శూన్యం. మహిళల ఆర్థిక స్వావలంబనకు చంద్రబాబు గారు అమలు చేసిన అనేక పథకాలను రద్దు చేసి తాను మహిళా ఉద్ధారకుడిగా మాట్లాడటం దుర్మార్గం. పిన్నమ్మ తాళి తెంచిన నరహంతకుల్ని రక్షిస్తున్న జగన్‌రెడ్డి మహిళా ద్రోహి కాదా? చెల్లికి ఆస్తిలో భాగం ఇవ్వని జగన్‌రెడ్డి మోసగాడు కాదా? సొంత చెల్లిళ్లకే న్యాయం చేయలేని జగన్‌రెడ్డి రాష్ట్రంలోని ఆడబిడ్డలను ఉద్ధరిస్తాడా?
- జీతాలు పెంచమని వేడుకున్న అంగన్వాడీ, ఆశా వర్కర్లను పోలీసులతో లాఠీచార్జ్ చేయించడం, ఏపీని అత్యాచారాలకు కేరాఫ్ అడ్రస్‌గా మార్చడం మహిళల పట్ల జగన్ రెడ్డి చిత్తశుద్ధికి నిదర్శనం. జగన్ రెడ్డి చెప్పే కల్లబొల్లి మాటలు నమ్మేందుకు ప్రజలు సిద్ధంగా లేరు. రాబోయే ఎన్నికల్లో జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని మహిళలే గద్దె దించుతారు.



పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

### కొత్త ఊపిరి!

# విజనరీ విధ్వంసం!?



## మాటకు మాట



# బీసీల కోసం జగన్‌రెడ్డి చేసిందేమిటి

## నిలదీసిన టీడీపీ బీసీ నేత గురుమూర్తి

### - బీసీ డిక్లరేషన్‌పై హర్షం వ్యక్తం చేస్తూ జిల్లా పార్టీ కార్యాలయంలో పాలాభిషేకం

**విజయవాడ (చైతన్యరథం)**: బీసీల జీవితాల్లో వెలుగులు నింపేలా, బీసీలకు ఆర్థిక స్వాతంత్ర్యం, సామాజిక గుర్తింపు, రాజకీయ ప్రోత్సాహం అందించేలా టీడీపీ-జనసేన డిక్లరేషన్ ఉంది. బీసీల ఆశయాలను ప్రస్ఫుటించేలా డిక్లరేషన్ రూపొందించడంపై తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద చంద్రబాబు-పవన్ కల్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. తెలుగుదేశం ప్రకటించిన డిక్లరేషన్ చూసి జగన్ రెడ్డికి మతి భ్రమించింది. ఏం చేయాలో తెలియక తన అవినీతి పుత్రిక 'సాక్షి' పత్రికలో దిక్కుమాలిన రాతలు రాస్తున్నాడన్నారు. పిచ్చి రాతలు రాయిస్తూ, పెయిడ్ బ్యాచ్‌తో కారు కూతలు కూయిస్తున్న జగన్ రెడ్డికి సిగ్గుంటే.. బీసీల కోసం అమలు చేసిన ఒక్క పథకం పేరు చెప్పాలి. అందరికీ అందించే పెన్షన్లు, రేషన్, స్కాలర్ షిప్స్ ని బీసీల ఖాతాల్లో వేయడానికి బుద్ధి ఉందా అని ప్రశ్నించారు. చంద్రబాబు కంటే ఎక్కువ చేశానని చెబుతున్న జగన్ రెడ్డీ.. కార్పొరేషన్ల ద్వారా చంద్రబాబు 4.26 లక్షల మందికి రుణాలిచ్చారు. నీవెంత మందికిచ్చావ్? బీసీల చదువుల కోసం బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, విదేశీ విద్య అమలు చేశారు. నీవేం చేశావ్? స్టడీ సర్కిల్స్, విద్యోన్నతి, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్స్ ఎందుకు ఆగిపోయాయి? ఆదరణ పథకం, పారిశ్రామిక రాయితీలు ఎందుకు ఇవ్వడం లేదు? బీసీ భవన్స్, కమ్యూనిటీ హాల్స్, రెసిడెన్షియల్ స్కూల్స్ ఎందుకు పూర్తి చేయలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

జగన్ రెడ్డికి ఊడిగం చేసే మంత్రి వేణు, ఇతర బీసీ ఎమ్మెల్యేలకు బీసీలపై జరుగుతున్న దాడులు కనిపించవా? కోస్తున్న పీకలు కనిపించడం లేదా? విద్య, ఉద్యోగం, ఉపాధి, రాజకీయ అవకాశాలను నాశనం చేసిన జగన్ రెడ్డి భజన చేయడానికి కాస్తైనా సిగ్గుపడండి. బీసీల జీవితాల్లో వెలుగులు తీసుకురావడమే లక్ష్యంగా ప్రకటించిన డిక్లరేషన్ రాష్ట్ర చరిత్రలో మైలు రాయిగా నిలిచిపోవడం తథ్యం. చంద్రబాబు బీసీలకు ఆరాధ్యుడిగా నిలిచి పోవడమూ తథ్యం అన్నారు. బీసీలకు జగన్ రెడ్డి చేసిన దగాను రాష్ట్రంలోని ప్రతి గడపకూ వెళ్లి వివరిస్తాం. మా బతుకుల కోసం ఎవరేం చేశారో



చెబుతాం. అన్యాయాన్ని నిలదీయలేని దద్దమ్మలు మంత్రులుగా ఉన్నారు. బీసీలందరినీ ఏకం చేస్తాం. తిరుగుబాటులో చరిత్రను తిరగరాస్తాం. జగన్ మాఫియా చేతుల్లో హత్యకు గురైన ప్రతి ఒక్కరినీ చైతన్యవంతుల్ని చేస్తాం. ప్రతి చేతినీ.. జగన్ రెడ్డి అంతానికి ఆయుధంగా మలుస్తాం.

తెలుగుదేశం పార్టీ కార్యదర్శి, సీనియర్ నేత కనకాచారి మాట్లాడుతూ.. బీసీల సమస్యలు, వారి కష్టాలను దృష్టిలో పెట్టుకుని టీడీపీ-జనసేన ప్రకటించిన డిక్లరేషన్ హర్షణీయం, పెళ్లి కానుక లక్షకు పెంచారు. బీసీలందరికీ 50 సంవత్సరాలకే పెన్షన్ హామీ మరింత సంతోషాన్ని కల్పించింది. కుల వృత్తుల్ని ప్రోత్సహించడమే కాకుండా, స్వయం ఉపాధి, విద్య, ఉద్యోగపరంగా తోడ్పాటు అందించేలా రూపొందించడం చాలా ఆనందంగా ఉంది. డిక్లరేషన్ చూసి జగన్ ముఠాకు వెన్నులో వణుకు మొదలైంది. జగన్ రెడ్డికి అమ్ముడుపోయి పిచ్చి పిచ్చిగా వాగుతున్నారు. అలాంటి వారందరినీ హెచ్చరిస్తున్నా. బీసీల జీవితాల్లో వెలుగులు నింపిన తెలుగుదేశం పార్టీ గురించి, చంద్రబాబు గురించి తిక్క తిక్కగా మాట్లాడితే తాట తీస్తాం. ప్రాణాలు తీసే జగన్ రెడ్డిని వెనకేసుకొస్తున్నందుకు వైసీపీలోని బీసీ నాయకులు సిగ్గుపడాలి. బీసీల ప్రాణాలు తీసి, వారిని దగా చేసిన జగన్ రెడ్డి అరాచకాన్ని బంగాళాఖాతంలో కలపబోతున్నామని హెచ్చరించారు.

# బీసీలకు రక్షణగా నిలుస్తాం

- కిమిడి నాగార్జున, అదితి గజపతిరాజు
- చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చిత్ర పటాలకు పాలాభిషేకం

విజయనగరం (చైతన్యరథం) : తెలుగు రాష్ట్రాల్లో బీసీలకు న్యాయం చేసిన పార్టీ టీడీపీనేనని విజయనగరం జిల్లా టీడీపీ అధ్యక్షులు కిమిడి నాగార్జున, పూసపాటి అదితి గజపతి రాజు తెలిపారు.

విజయనగరం అశోక్ బంగ్లాలో గురువారం బీసీ డిక్లరేషన్ చేయటం వలన చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చిత్ర పటాలకు పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ పార్టీ స్థాపించక ముందు బీసీల పరిస్థితి దుర్భరంగా ఉండేదన్నారు. టీడీపీ ఆవిర్భావం తర్వాత గణనీయంగా మార్పులు వచ్చాయని గుర్తు చేశారు. ఎంతోమంది బీసీలను రాజకీయాల్లోకి తీసుకొచ్చి పదవులు ఇచ్చారన్నారు. కళా వెంకటరావు, పతివాడ నారాయణస్వామినాయుడు, ఎర్రన్నాయుడు, యనమల రామకృష్ణుడు వంటివారు ఉన్నారని తెలిపారు. బీసీల సంక్షేమం టీడీపీతోనే సాధ్యమైందన్నారు. జగన్ ముఖ్యమంత్రి అవ్వాలని 2019 ఎన్నికలకు ముందు బీసీలకు అనేక హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. కార్పొరేషన్లు పెట్టి బీసీలకు ఏమైనా నిధులు ఇచ్చారా? అని ప్రశ్నించారు. వెనుకబడిన వర్గాలకు ఇవ్వాల్సిన సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్లించారని తెలిపారు. బీసీలపై దాడులు జరుగుతున్నా ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. జగన్‌కు ఈ సామాజిక వర్గాలంతా బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. టీడీపీ, జనసేనల బీసీ డిక్లరేషన్‌తో బీసీలకు అన్ని విధాలా రక్షణ లభిస్తుందన్నారు. 50 సంవత్సరాలకే పింఛన్, బీసీలకు రక్షణ చట్టం, సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లిపోకుండా బీసీలకు మాత్రమే అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. బీసీలకు ఆర్థికంగా, రాజకీయంగా, ఉపాధిపరంగా అండగా నిలవడమే తమ అభిమతమన్నారు. కులగణన చట్టబద్ధంగా, న్యాయబద్ధంగా చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాజు, పిళ్లా విజయ్ కుమార్, ఆవనాపు విజయ్,ప్రసాదుల ప్రసాద్,కనకల మురళి మోహనరావు, కంది మురళి నాయుడు, కొండ్రు శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## కూల్చే పాలన కావాలా ?అభివృద్ధి పాలన కావాలా ?

# ప్రజలే నిర్ణయం తీసుకోవాలి : ఇంటూరి

**కందుకూరు (చైతన్యరథం):** ఆంధ్ర రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి, కూల్చే దుర్మార్గపు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కావాలా..? అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో అందించే నారా చంద్రబాబునాయుడు కావాలా అని ప్రజలే నిర్ణయం తీసుకోవాలని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు.కందుకూరు పట్టణంలోని 3వ వార్డు ఉప్పు చెరువు ప్రాంతంలో పార్టీ నేతలతో కలిసి ఇంటింటికి తిరుగుతూ, సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ, బాబు షూరిటీ బాండ్లను ప్రజలకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు అందజేశారు. తన దుర్మార్గపు పరిపాలనలో రాష్ట్ర ప్రజానీకంపై పన్నుల భారాన్ని మోపి, తాడేపల్లి ప్యాలెస్ ఖజానాను నింపుకున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డినేనని ఆయన అన్నారు. ఈ వైసీపీ ప్రభుత్వంలో ఆర్టీసీ ఛార్జీలు పెరిగాయి, ఇంటి పన్ను, కరెంట్ పన్నులు, ఆఖరికి చెత్తపై కూడా పన్ను వేసిన ఘనత ముఖ్యమంత్రిది.ప్రతిపక్ష నేతలను అక్రమ అరెస్టులు చేయడం, వారిపై అన్యాయాలకు పాల్పడడం తప్ప ఈ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి మాత్రం శూన్యమన్నారు. జగన్మోహన్ రెడ్డి విధానాలు నచ్చక, ఇక ఆ పార్టీ గెలవదని తెలిసి, వైయస్సార్ పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు సైతం పక్క పార్టీలకు వలసలు వెళుతున్నారు.

త్వరలో జరగనున్న ఎన్నికలలో రాష్ట్ర ప్రజానీకం వైస్సార్ పార్టీని



ఇంటికి సాగనంపడానికి సంసిద్ధంగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, వార్డు అధ్యక్షుడు పువ్వాడి కోటయ్య, 3వ వార్డు నాయకులు మరియు వడ్డెళ్ళ రవిచంద్ర, రెబ్బవరపు మాల్యాద్రి, రాయపాటి శ్రీనివాసరావు, షేక్ మున్నా, ముచ్చు వేణు, షేక్ సలాం, పులి నాగరాజు, కల్లూరి వెంకటేశ్వర్లు, పీలా శ్రీనివాసులు, సయ్యద్ జియావుద్దీన్, నగర జయకృష్ణ, షేక్ గౌస్ బాషా, షేక్ శతాక్షి, చుంచు వేణు, ముప్పవరపు వేణు, మచ్చ మనోహర్, గుమ్మా శివ, మనికే మాల్యాద్రి, బద్దిపూడి శికామణి ఇతర నాయకులు పాల్గొన్నారు.

## బీసీ డిక్లరేషన్‌తో దిక్కుతోచని స్థితిలో వైసీపీ

- టీడీపీని విమర్శించే అర్హత వైసీపీ నేతలకు లేదు
- మండిపడ్డ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్రయాదవ్



నెల్లూరు (చైతన్యరథం): టీడీపీ -జనసేన పార్టీలు ఉమ్మడిగా ప్రకటించిన బీసీ డిక్లరేషన్ తో వైసీపీ నేతలు దిక్కతోచని స్థితిలో పడ్డారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్రయాదవ్ వ్యాఖ్యానించారు. గురువారం నెల్లూరు జిల్లా టీడీపీ కార్యాలయం లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... వైసీపీ ఐదేళ్ల పాలనలో బీసీలకు ఎలాంటి ఆదరణ, సంక్షేమం అందలేదన్నారు. అభివృద్ధి లేక బీసీల బ్రతుకులు చితికిపోయాయన్నారు. ఇటువంటి సమయంలో టీడీపీ - జనసేన కూటమి డిక్లరేషన్ ప్రకటించడం హర్షణీయమన్నారు. బీసీల పేరు ఎత్తే హర్హత వైసీపీకి లేదని, బీసీలంటే వైసీపీ దృష్టిలో ఓటు బ్యాంకు మాత్రమేనన్నారు. బీసీల సంక్షేమం, అభ్యున్నతికి వైసీపీ ఏ మాత్రం చిత్తశుద్ధిగా పనిచేయలేదన్నారు. బీసీలను బానిసలుగా బాధితులుగా వైసీపీ ప్రభుత్వం మార్చేసిందన్నారు. బీసీలను ఉద్ధరించానని పదే పదే చెబుతున్న జగన్ రెడ్డి... పత్రికా ప్రకటనలతో ప్రజల్ని మాయ చేస్తున్నారని అన్నారు. ఐదేళ్ళగా బీసీ భవన్‌లు ఎందుకు నిర్మించలేకపోయారని ఆయన ప్రశ్నించారు. బీసీ భవన్‌లు నిర్మించలేని మంత్రులు, ఎమ్మెల్యేలు బీసీ సంక్షేమంపై చర్చకు తెలుగుదేశం పార్టీ నేతలను పిలవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. నెల్లూరులో బీసీ భవన్ కు స్థలం కేటాయిస్తే ఇంత వరకు పనులు చేపట్టలేదన్నారు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్‌లను 34 నుండి 24 శాతంకు వైసీపీ ప్రభుత్వం కుదించడంతో 16,860 పదవులను బీసీలు కోల్పోయరని, 139 కులాలకు 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేశామని గొప్పలకుపోతున్న వైసీపీ ప్రభుత్వం... వాటికి కేటాయించిన నిధుల వివరాలు, బీసీలకు జరిగిన లబ్ధి ఏమిటో చెప్పాలన్నారు.

# ఎన్నికల్లో వైసీపీని చిత్తు చిత్తుగా ఓడించండి

- డిమాండ్ల పరిష్కారానికి కృషి చేయాలని వై.వి.బి ఆధ్వర్యంలో నిరసన
- నెల్లూరు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత

నెల్లూరు (చైతన్యరథం) : 73, 74 వ రాజ్యాంగంలోని ఆర్టికల్ 243జి, 11వ షెడ్యూల్ ప్రకారం 29 ప్రభుత్వ శాఖలను గ్రామపంచాయతీలకు, మండల పరిషత్‌లకు, జిల్లా పరిషత్‌లకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బదిలీ చేయాలని ఏపీ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు వై.వి.బి రాజేంద్రప్రసాద్ పిలుపునిచ్చారు. బుధవారం ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ మరియు సర్పంచ్ల సంఘం ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించిన సర్పంచుల ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ నెల్లూరు కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టిన వారు... అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వై.వీ.బీ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ... మహాత్మా గాంధీ కలలు గన్న గ్రామ స్వరాజ్య సాధన కోసం, 73, 74వ రాజ్యాంగ సవరణ చట్టాలలో పేర్కొన్న ఆర్టికల్ 243జి, 11వ షెడ్యూల్లో పేర్కొన్న 29 ప్రభుత్వ శాఖలకు చెందిన సిబ్బందిని, నిధులను, అభివృద్ధి - సంక్షేమ కార్యక్రమాల నిర్వహణను ఆయా స్థాయిలలో మా గ్రామ పంచాయతీలకు, మండల పరిషత్ లకు, జిల్లా పరిషత్ లకు బదిలీ చేయాలని ఈ విషయంలో పశ్చిమ బెంగాల్, కర్ణాటక, కేరళ రాష్ట్రాలను ఆదర్శంగా తీసుకుని పనిచేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా వచ్చే ఎన్నికల్లో వైసీపీని ఓడించాలని ఆయన కోరారు.

**జగన్ ఓడితేనే మన మనుగడ : వానపల్లి లక్ష్మీ ముత్యాలరావు**

రెండు నెలల్లో జరగబోయే ఏపీ అసెంబ్లీ- పార్లమెంట్ ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్ ను ఓడించడానికి రాష్ట్రంలోని అన్ని పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు సిద్ధంగా ఉన్నారని అన్నారు. పంచాయతీలను నిర్వీర్యం చేస్తున్న జగన్ కు వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. జగన్ ఓడితేనే - మన మనుగడ అనే నినాదంతో అన్ని పార్టీల సర్పంచులు, ఎంపీటీసీలు,ఎంపీపీలు, జడ్పీటీసీలు, కౌన్సిలర్స్, కార్పొరేటర్లు పని చేయాలని సూచించారు.



# ప్రజల్లో తిరుగుబాటు మొదలైంది

- ప్రలోభాలు, బెదిరింపులకు కాలం చెల్లింది
- ఎమ్మెల్యే చెవిరెడ్డికి రోజులు దగ్గర పడ్డాయి
- ఇంటింటి ప్రచారంలో పులివర్తి నాని



**చంద్రగిరి (చైతన్యరథం):** ప్రజలలో తిరుగుబాటు మొదలైందని, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఇంటికి పంపించే రోజులు దగ్గర పడ్డాయని చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు పులివర్తి నాని అన్నారు. గురువారం "మీ ఇంటి వద్దకు.. మీ పులివర్తి నాని" "బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమంలో భాగంగా తిరుపతి రూరల్ మండలం, ముళ్లపూడి పంచాయితీలో పర్యటించారు. గ్రామస్తులు పులివర్తి నానికి శాలువా కప్పి, భారీ గజమాలతో స్వాగతం పలికారు. యువత టపాకాయలు కాలుస్తూ... వాయిస్తున్న డ్రమ్స్ మధ్యలో డాన్సులు వేస్తూ... మహిళలు హారతులతో ఘనంగా స్వాగతం పలికారు. పులివర్తి నాని ప్రతి ఒక్కరిని అప్యాయంగా పలకరిస్తూ నమస్కరిస్తూ ముందుకు సాగుతున్నారు. ఈ సందర్భంగా జనసేన, టీడీపీ నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాలను గురించి ప్రజలకు వివరించారు. పులివర్తి నాని మాట్లాడుతూ ప్రలోభాలు, బెదిరింపులకు కాలం చెల్లిందని వైసీపీ ప్రభుత్వాన్ని, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ప్రజలు ఇంటికి పంపిస్తారని జోస్యం చెప్పారు. కొందరు వైసీపీ నాయకులు, కార్యకర్తలు కూడా ప్రభుత్వ పనితీరుని పై విరక్తి చెంది ఉన్నారని చెప్పారు. 5ఏళ్ల పాలనలో ఎమ్మెల్యే చెవిరెడ్డి ఏ అభివృద్ధి కార్యక్రమం చేపట్టలేదన్నారు. చేయలేదన్నారు. రాష్ట్రంలో నిత్యవసర ధరలు, పెట్రోల్, డీజిల్, విద్యుత్, గ్యాస్, ఆర్టీసీ, ఇంటిపన్నులు, ఇసుక ధరలను భారీగా పెంచేశారని ఆరోపించారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ఇసుకను ఫ్రీగా ఇచ్చి పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపితే నేడు వైసీపీ ప్రభుత్వంకు ఇసుక ఒక ఆదాయ వనరుగా మారిందన్నారు. నాణ్యత లేని బ్రాండ్స్ మద్యాన్ని రాష్ట్రంలో ఏరులై పారించి వాటిపై వచ్చే పర్సెంటేజీలతో దోచుకుంటున్నారని మండిపడ్డారు. కొందరు మందు ప్రియులు ప్రభుత్వ మద్యం దుకాణంలో నాసిరకం కల్తీ మద్యం తాగి అకాల మరణం చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

**చట్టాన్ని గౌరవించిందేది "టీడీపీ" నే**

దొంగ ఓట్ల పై చంద్రగిరి ఎమ్మెల్యే ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా పులివర్తి కుటుంబం చట్టాన్ని గౌరవిస్తూ న్యాయపోరాటంతో ప్రశ్నించారు. రాష్ట్రంలో ఉద్యోగులకు, పోలీసులకు మెదటి తేదీన జీతాలు, డీఏలు ఇచ్చే పరిస్థితి లేదన్నారు .రాష్ట్రానికి క్రమశిక్షణ నేర్పడంతో పాటు చట్టాన్ని గౌరవించి పోలీసులకు విలువ ఇచ్చిన పార్టీ ఒక్క తెలుగుదేశం పార్టీ నే అని అన్నారు. అన్ని వ్యవస్థలు బాగుండాలంటే తెలుగుదేశం పార్టీ మళ్లీ అధికారంలోకి రావాల్సిందేనని స్పష్టం చేశారు పులివర్తి నాని.. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు మహిళలు యువత తదితరులు పాల్గొన్నారు.

## రాయచోటి 14వ వార్డులో 30 కుటుంబాలు టీడీపీలో చేరిక

**రాయచోటి (చైతన్యరథం):** అన్నమయ్య జిల్లా, రాయచోటి పట్టణంలో తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం, రాయచోటి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి , తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా ఆధ్వర్యంలో 14వ వార్డులోని బూత్ ఇంచార్జ్ షేక్. పజిల్, అరబ్ ఖాన్, రఫీతో సహా 30 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సంజీవరెడ్డి, గవర్నర్ ఫంక్షన్ హాల్ యజమాని జాఫర్ వలీ, బాషా ఖాన్,ఆర్షాద్, ఖలీల్, తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## 34వ డివిజన్‌లో సూపర్ సిక్స్ పథకాలను వివరించిన మాధవిరెడ్డి



**కడప (చైతనరథం):** నగరంలోని 34 వ డివిజన్ లో శివలింగం బీడీ ఫ్యాక్టరీ ప్రాంతంలో కడప నియోజకవర్గ టీడీపీ-జనసేన కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్డప్ప మాధవి రెడ్డి బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమలో భాగంగా ఆమె ఇంటింటికి వెళ్ళి తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ కర పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో షేక్ జావీద్ బాషా, లయన్ పి మన్సూర్ అలీ ఖాన్, జీలాన్, దస్తగిరి, హమీద్ బుఖారీ, జీలాన్ షేక్, షఫీవుల్లా, రషీద్, షకీల్, నవాజ్ అలీ, విజయ్ కుమార్, గండికోట ఈశ్వరయ్య, ,ఇంతియాజ్, వసీం ఖాన్. ఖాసిగి, సయ్యద్ మస్తాన్., షేక్ అఫ్సర్ తదితరులు ముఖ్య నాయకులు పాలుగోన్నారు.

# పేకాట మాజీ మంత్రి మాకొద్దు

## నిరసనలతో భగ్గుమన్న తెలుగు తమ్ముళ్లు

**- గుమ్మనూరు గో బ్యాక్ అంటు గుత్తి పట్టణంలో హోరెత్తిన నినాదాలు**

**గుంతకల్లు (చైతన్యరథం):** పేకాట మాజీ మంత్రి మనకు వద్దు జూదంతో మాకు సావాసం వద్దంటు, గుమ్మనూరు గో బ్యాక్ అంటూ పెద్ద ఎత్తున తెలుగు తమ్ముళ్లు నినాదాలు చేశారు. నియోజకవర్గం లోని గుత్తి పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా కు వేలాదిమంది టీడీపీ శ్రేణులు స్వచ్ఛందంగా చేరుకొని, అక్కడి నుండి రాజీవ్ గాంధీ సర్కిల్ మీదుగా ఆర్టీసీ బస్టాండ్ నుండి స్వచ్ఛందంగా వేలాదిమంది గాంధీ సర్కిల్‌లో బైటాయించి పేకాట మాజీ మంత్రి వద్దు జితేంద్ర గౌడ్ ముద్దు అంటు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. పక్క జిల్లాలో,ఆలూరు లో పనికిరాని చెత్త గుంతకల్లు లో పనికి వస్తుందా, పేకాట మాజీ మంత్రి మనకు వద్దు జూదంతో మాకు సావాసం వద్దంటు, గుమ్మనూరు గో బ్యాక్ అంటు నినాదాలు చేశారు. అధినేత చంద్రబాబుని, యువ నాయకుడు లోకేష్ బాబు గారిని అసభ్యకరంగా దూషించిన వ్యక్తికి, టీడీపీని భూస్థాపితం చేస్తానన్న వ్యక్తికి మేము సహకరించమని గళమేత్తారు.అధిష్టానం జితేంద్ర గౌడ్‌కి టికెట్ కేటాయిస్తే భారీ మెజార్టీతో చంద్రబాబుకి కానుకగా అందిస్తామని పేర్కొన్నారు...ఈ



కార్యక్రమం లో గుంతకల్లు, గుత్తి, పామిడి పట్టణం, మండలం అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, మూడు మండలాల 12 క్లస్టర్ ఇంచార్జ్‌లు, యూనిట్, బూత్ ఇంచార్జ్‌లు, ప్రస్తుత కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జులు,మాజీ ఎంపీపీ లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ కమిటీ అధ్యక్షులు మరియు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని కాపాడాలన్నా.. భవిష్యత్తు కావాలన్నా చంద్రబాబుతోనే సాధ్యం!



- మహిళలు మెచ్చే విధంగా ఈసారి సంక్షేమ పథకాలు
- ఎన్నికల ప్రచారంలో పరిటాల జ్ఞాన

**ధర్మవరం (చైతన్యరథం):** రాష్ట్రాన్ని కాపాడాలన్నా.. భవిష్యత్తు కావాలన్నా.. అది చంద్రబాబు తోనే సాధ్యమని పరిటాల శ్రీరామ్ సతీమణి పరిటాల జ్ఞాన అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు ఆమె 23వ వార్డులో విస్తృతంగా పర్యటించారు. కోటగడ్డ పెద్దమ్మ ఆలయం నుంచి ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఇంటింటికి వెళుతూ బాబు సూపర్ సిక్స్ పథకాలకు సంబంధించిన కరపత్రాలను అందజేస్తూ ముందుకు సాగారు. మేనిఫెస్టోలో ఉన్న పథకాలు వాటి వలన కలిగే లబ్ధి గురించి వివరించారు. పలుచోట్ల మహిళలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పరిటాల జ్ఞాన మాట్లాడుతూ ధర్మవరంలో ఎక్కడ చూసినా సమస్యలు కనిపిస్తున్నాయని ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గతంలో శ్రీరామ్ పాదయాత్ర చేసిన సమయంలో ఈ సమస్యలను గుర్తించారని అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యం గా చేనేత కార్మికులకు ఆయన అండగా ఉంటారన్నారు. హ్యాండ్ లూమ్ పరిశ్రమను కాపాడేం దుకు ఆయన ఒక ప్రణాళికతో ఉన్నారని అలాగే మహిళలకు ఉపాధి కల్పించే విధంగా స్టిచ్చింగ్ యూనిట్లను తీసుకొస్తారని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కొన్ని ప్రత్యేకమైన పరిస్థితు లు ఉన్నాయని ఇలాంటి సమయంలో చంద్రబాబు ఒక్కరే రాష్ట్రాన్ని కాపాడగలరని అన్నారు.

## జగన్ కు ఓటు అడిగే అర్హత లేదు

**- డోన్ లో కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి ప్రచారం**



**డోన్ (చైతన్యరథం):** వచ్చే ఎన్నికల్లో టీడీపీ - జనసేన కూటమి విజయం సాధించడమే లక్ష్యంగా డోన్ పట్టణంలో టీడీపీ అభ్యర్థి కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి ఇంటింటి ప్రచారం చేపట్టారు. బుధవారం పట్టణం లోని రెండవ వార్డు నందు పర్యటించిన ఆయన టీడీపీ సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఒక్కఛాన్స్ అంటూ అధికారం లోకి వచ్చిన జగన్ పని అయిపోయిందని, వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందన్నారు. దోచుకోవడం దాచుకో వడమే లక్ష్యంగా వైసీపీ పాలన సాగుతోందని, సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని లూటీ చేస్తున్నారని అన్నారు. ఐదేళ్లలో ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా చేపట్టలేని వైసీపీ... మరోసారి ప్రజల్ని మోసం చేసేందుకు ప్రజల ముందుకు వస్తుందన్నారు. మద్యపాన నిషేదం చేసిన అనంతరం ఓటు అడుగుతానన్న జగన్ కు ఈ ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు లేదన్నారు. వైసీపీ దోపిడీ పాలనకు ప్రజలు చరమగీతం పాడబోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముస్లిం మత పెద్దలతో కలిసి ప్రార్థనలో పాల్గొన్న దాసరిపల్లి



**తంబళ్ళపల్లె (చైతన్యరథం) :** ములకలచెరువు మండలం చౌడ సముద్రం గ్రామంలో నిర్మించిన నూరాని మజీద్ ప్రారంభోత్సవానికి హాజరైన తంబళ్ళపల్లె నియోజకవర్గ తెలుగుదేశం-జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రారెడ్డి ముస్లిం మతపెద్దలు తో కలసి ప్రార్థనలో పాల్గొన్నారు. సుందరమైన మజీద్ నిర్మించుకున్నందకు నిర్వాహకులకు అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్పీటీసి చాంద్ పాషా, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పర్వీన్ తాజ్, జనసేన ఇంచార్జ్ పోతుల సాయినాథ్, మాజీ జెడ్పీటీసీ కువైట్ శంకర్, ములకలచెరువు మండ ల కన్వీనర్ పాలగిరి సిద్ధా ,కేవి రమణ,చౌడసముద్రం గ్రామ కమిటీ అధ్యక్షులు బుద్రా రమణ, శేఖర్ నాయుడు, భాస్కర్, నాయకులు, వలిపి శంకర, చలపతి , మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

## బీసీలను మరింత బలోపేతం చేసేందుకే

# బీసీ డిక్లరేషన్: నల్లమిల్లి

అనపర్తి (చైతన్యరథం): గత తెలుగుదేశం ప్రభుత్వంలో బీసీలను ఏవిధంగా బలోపేతం చేసిందో మరల రాబోయే టీడీపీ- జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి మరింతగా బలోపేతం చేసేందుకే బీసీల ఎన్నికల డిక్లరేషన్ ప్రకటించారని నియోజకవర్గ టీడీపీ - జనసేన ఉమ్మడి అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. బిక్కవోలు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అనపర్తి నియోజకవర్గం పాత్రికేయుల సమావేశంలో నల్లమిల్లి మాట్లాడుతూ.. టీడీపీ - జనసేన ఉమ్మడి మేనిఫెస్టో ద్వారా రేపు టీడీపీ - జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత బీసీలకు 50 సంవత్సరాలకే పెన్షన్ అమలు చేస్తాం. పెన్షన్ ను నెలకు రూ.4 వేలకు పెంచుతాం.

బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం.. జగన్ పాలనలో 300 మందికి పైగా బీసీలు క్రూరంగా హత్యకు గురయ్యారు. బీసీలపై దాడులు, దౌర్జన్యాల నుండి రక్షణ కోసం 'ప్రత్యేక రక్షణ చట్టం' తీసుకొస్తాం. సామాజిక న్యాయ పరిశీలన కమిటీ ఏర్పాటు చేసి హక్కులు కాపాడుతాం. బీసీ సబ్ ప్లాన్ ద్వారా ఐదేళ్లలో రూ. లక్షన్నర కోట్లు ఖర్చు చేస్తాం.వైసీపీ ప్రభుత్వం రూ.75 వేల కోట్ల సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించింది.అధికారంలోకి వచ్చాక బీసీ సబ్ ప్లాన్ నిధులు బీసీల కోసమే వినియోగించేలా చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషను వైసీపీ ప్రభుత్వం 34 శాతం నుండి 24 శాతానికి తగ్గించి, 16,800 పదవులు దూరం చేశారు. అధికారంలోకి వచ్చిన 34 రిజర్వేషన్లు పునరుద్ధరణ చేస్తాం.

చట్ట సభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్ కోసం తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తాం.అన్ని సంస్థలు, నామినేటెడ్ పదవుల్లో 34% రిజర్వేషన్లు అమలు చేస్తాం.తక్కువ జనాభాతో, ఎన్నికల్లో పోటీ చేయలేని వర్గాలకు కో ఆప్షన్ సభ్యులుగా అవకాశం.ఆర్థికాభివృద్ధి ఉపాధికి ప్రోత్సాహకాలు పునరుద్ధరిస్తాం. జనాభా ప్రాతిపదికన కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తాం. దామాషా ప్రకారం నిధులు కేటాయిస్తాం.స్వయం ఉపాధికి ఐదేళ్లలో రూ.10 వేల కోట్లు ఖర్చు చేస్తాం.జగన్ రెడ్డి 'ఆదరణ' లాంటి 30 పథకాలు రద్దు చేశారు. రూ. 5,000



కోట్లతో 'ఆదరణ' పథకం పరికరాలిస్తాం. జగన్ రెడ్డి రద్దు చేసిన పారిశ్రామిక ప్రోత్సాహకాలు పునరుద్ధరిస్తాం. చట్టబద్ధంగా కుల గణన నిర్వహిస్తాం.

చంద్రన్న బీమా రూ.10 లక్షలతో పునరుద్ధరిస్తాం. పెళ్లి కానుకలు రూ. లక్షకు పెంపు,శాశ్వత కుల ధ్రువీకరణ పత్రాలు అందజేస్తాం.విద్యా పథకాలు అన్నీ పునరుద్ధరిస్తాం.షరతులు లేకుండా విదేశీ విద్య అమలు చేస్తాం. పీజీ విద్యార్థులకు కూడా ఫీజు రీయింబర్స్ మెంట్ పునరుద్ధరిస్తాం.

గతంలో తెలుగుదేశం ప్రభుత్వం ఏవిధంగా బీసీలకు ప్రాధాన్యత కలిపించడం జరిగిందో అదే విధంగా రాబోయే టీడీపీ - జనసేన ఉమ్మడి ప్రభుత్వం కూడా ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అనపర్తి నియోజకవర్గం టీడీపీ - జనసేన ఉమ్మడి అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తెలియజేశారు.

ఈ సమావేశంలో టీడీపీ బీసీ నాయకులు రేలంగి నాగేశ్వరరావు,లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి త్రిమూర్తులు, పెదపూడి మండల పార్టీ అధ్యక్షులు కృష్ణ,అనపర్తి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కర్రి శ్రీనివాసరావు, తూర్పు గోదావరి జిల్లా వాణిజ్య విభాగ కార్యానిర్వహక కార్యదర్శి త్రిమూర్తులు, మండల పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు రాయుడు రామచంద్రరావు, ఎంపీటీసీ ఏసురత్నం,రామారావు,నియోజకవర్గం మండల బీసీ నాయకులు పాల్గొన్నారు.

## జగన్‌రెడ్డిని ఇంటికి సాగనంపటానికి రాష్ట్ర ప్రజానీకం సంసిద్ధం : సౌమ్య

నందిగామ (చైతన్యరథం) : సిద్ధం అంటున్న జగన్ రెడ్డిని ఇంటికి సాగనంపటానికి రాష్ట్ర ప్రజానీకం సంసిద్ధంగా ఉన్నారని టీడీపీ-జనసేన పార్టీ నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి తంగిరాల సౌమ్య అన్నారు. గురువారం నాడు బాబు సూపర్ సిక్స్ కార్యక్రమంలో భాగంగా నందిగామ టౌన్ 12వ వార్డు లో తేజ రెసిడెన్సి, రానా టవర్స్, కార్తీక్ రెసిడెన్సి, కొంగర సదన్ నందు స్థానిక వార్డు కౌన్సిలర్, తెదేపా నేతలతో కలిసి ఇంటింటికి తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ బాబు షూరిటీ బాండ్లను తెలుగుదేశం- జనసేన పార్టీ నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి తంగిరాల సౌమ్య ప్రజలకు అందజేశారు. ఆమె మాట్లాడుతూ..ఆంధ్ర రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన దుర్మార్గపు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని, తన దుర్మార్గపు పరిపాలనలో రాష్ట్ర ప్రజానీకంపై పన్నుల భారాన్ని మోపి తాడేపల్లి ప్యాలెస్ ఖజానాను నింపుకున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ వైసీపీ ప్రభుత్వంలో ఆర్టీసీ ఛార్జీలు పెరిగాయి, ఇంటి పన్ను, కరెంట్ పన్నులు, ఆఖరికి చెత్తపై కూడా చెత్త పన్ను ప్రతిపక్ష నేతలను అక్రమ అరెస్టులు చేయడం వారిపై అన్యాయాలకు పాల్పడడం తప్ప.. ఈ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి మాత్రం శూన్యమని ఆమె అన్నారు. ప్రజాదరణ లేని వైయస్సార్ పార్టీలో ఎమ్మెల్యేలు, మంత్రులు సైతం పక్క పార్టీలకు వలసలు వెళుతున్నారు. కొద్ది రోజులలో జరగనున్న ఎన్నికలలో రాష్ట్ర ప్రజానీకం వైస్సార్ పార్టీని ఇంటికి సాగనంప డానికి సంసిద్ధంగా ఉన్నారని ఆమె ఎద్దేవా చేశారు.



## నీటి ఎద్దడితో అల్లాడుతున్న గుంటూరు

- పట్టించుకోవడం లేదని మండిపడ్డ టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ



గుంటూరు (చైతన్యరథం): వేసవికాలం పూర్తిగా రాకముందే గుంటూరులోని పలు ప్రాంతాల్లో నీటి ఎద్దడితో ప్రజలు అల్లాడిపోతున్నారని, కానీ ఇప్పటి వరకు అధికారులు ఏటువంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ మన్నవ మోహనకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడుతూ... అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం నిర్లక్ష్యానికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. మరి ముఖ్యంగా ఏటి అగ్రహారం, శారదా కాలనీ శ్రీనివాసరావుపేట, ఆకులవారి తోటలో ప్రజలు నీటి కొరతతో అవస్థలు పడుతున్నారని, గడిచిన రెండు నెలలుగా కార్పొరేషన్ నీటి సరఫరా సక్రమంగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మరోవైపు కలుషిత నీటితో ప్రజలు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని బతకాల్సి వస్తోందన్నారు.

ఇంత జరుగుతున్నా ప్రజాప్రతినిధులు, కార్పొరేషన్ అధికారుల్లో స్పందన లేకపోవడం బాధాకరమన్నారు. నగరపాలక సంస్థ తీరుపై హైకోర్టు మండిపడ్డ అధికారులు తీరు మార్చుకోకపోవడం సిగ్గుచేటున్నారు. నగరంలో నీటి ఎద్దటి నివారణ చర్యలు చేపట్టాలని, తాగునీటి సమస్య రాకుండా చూడాలని మన్నవ మోహనకృష్ణ డిమాండ్ చేశారు.

## ప్రపంచ వ్యాప్తంగా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించింది చంద్రబాబే : బొండా ఉమా



-

100 యువకులు టీడీపీలోకి చేరిక

- రాబోయేది టీడీపీ-జనసేన ఉమ్మడి ప్రభుత్వమేనని యువతకు ధైర్యం చెప్పిన బొండా

విజయవాడ సెంట్రల్ (చైతన్యరథం) :గత తెలుగుదేశం ప్రభుత్వంలో చదువుకున్న వారికి, కూలి పనులు చేసుకునేవారికి ఉపాధి అవకాశాలు ప్రపంచవ్యాప్తంగా కల్పించినటు వంటి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, సెంట్రల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. చంద్రబాబు నాయుడు అక్రమ నిర్బంధానికి వ్యతిరేకంగా ఈరోజు ప్రజలు, మేధావులు, విద్యార్థులు పెద్ద ఎత్తున తెలుగు దేశం పార్టీ వైపు ఆకర్షితులు అవుతున్నారని ఇందులో భాగంగా ఈరోజు సుమారు సింగ్ నగర్ పరిసర ప్రాంతాలకు చెందిన 100 మంది యువకులు తెలుగుదేశం పార్టీలో చేరారని, వారికి సాదరంగా పార్టీ కండువాలు కప్పి బొండా ఉమా ఆహ్వానించారు. అనంతరం బోండా ఉమా మాట్లాడుతూ.. ఇక ముందు కూడా ఈ చేరికలు పెద్ద ఎత్తున సెంట్రల్ నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీలో ఉంటాయని తెలిపారు. ఈరోజు ఈ సైకో ముఖ్యమంత్రిని దించవలసిన అవసరం ఉందని ప్రజలు, ప్రతిపక్షాలు మేధావులు, విద్యార్థులు కలిసికట్టుగా పనిచేయాలని పార్టీలకు అతీతంగా ఈరోజు చంద్రబాబు నాయుడు టీడీపీకి మద్దతు ఇవ్వటం చూస్తుం టే ఈ ప్రభుత్వం పట్ల ప్రజల్లో ఎంత వ్యతిరేకత ఉందో అర్థ మవు తుందని సెంట్రల్ నియోజకవర్గంలో ఒక పక్కన తాను,ఇంకో పక్కన,మా కుటుంబ సభ్యులు నిత్యం ప్రజల కష్టాలు తెలుసుకోవ డానికి ప్రతి ఇంటికి వెళ్తుంటే ఈ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చినాక ప్రజల అష్టకష్టాలు పడుతున్నారని ఇంకొక 45 రోజులు మాత్రమే ఎన్నికలు ఉన్నాయి తప్పకుండా రానున్నది మన ప్రభు త్వం అని వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా యువత కు పెద్ద ఎత్తున ఉపాధ్యాయ అవకాశాలు తెలుగుదేశం ప్రభుత్వంలోని వచ్చాయని, ఈరోజు దేశంలోనే కాక ప్రపంచ వ్యాప్తంగా నైపుణ్య రంగంలో రాణిస్తున్నారంటే అది చంద్రబాబు ముందు చూపే

## సమగ్రాభివృద్ధికి మీ మొదటి ఓటును వినియోగించండి

- యువతకు తెలుగుయువత నేతల పిలుపు

మంగళగిరి (చైతన్యరథం): సమగ్రాభివృద్ధికి మీ మొదటి ఓటు హక్కును వినియోగించుకోవాలి కానీ, వినాశనానికి కాదని గుంటూరు తెలుగుయువత అధ్యక్షుడు రావిపాటి సాయిక్రిష్ణ, తెలుగుమహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య, జిల్లా ఉపాధ్యక్షులు జంగాల వెంకటేష్, పడవల మహేష్‌లు కోరారు. తెలుగుదేశంపార్టీ ఎన్నికల శంఖారావంలో భాగంగా మొట్టమొదటి సారి ఓటు హక్కు వినియోగించుకోబోయే యువతీ యువకులకు ఈ రాష్ట్రానికి నారా చంద్రబాబు నాయుడు ఆవశ్యకతను వివరిస్తూ చేపట్టిన మై ఫస్ట్ ఓట్ ఫర్ సిబీఎన్ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. గురువారం ఎస్ఆర్ఎమ్ విశ్వవిద్యాలయం వద్ద ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఓటు వేసే ప్రక్రియలో ఎలాంటి మెళకువలు పాటించాలో కళ్ళకు కట్టినట్లు చూపుతూ జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ రూపొందించిన డమ్మీ ఈవీఎంలు వాటిల్లో ఉన్న బటన్లు నొక్క గానే గుర్తు పక్కనే ఎరుపు రంగులో ఉన్న లైట్ వెలుగుతూ ఓటు పడ్డట్లు శబ్దం వచ్చేలా ఏర్పాటు చేయడం, ఓటు వేసాక వివి ప్యాట్‌లో కనపడి అదృశ్యం అయ్యే స్లిప్ నమూనాలను యువకులతో ఓటు వేయించి పంచి పెట్టిన తీరు విద్యార్థినులను ఎంతో ఆకట్టుకుంది.



# నెంబర్-1 చీటర్ ఎమ్మెల్యే బొల్లా : జీవీ

- 161 కోట్ల త్రాగునీటి పథకం పూర్తి చేయలేని అసమర్థ ఎమ్మెల్యే
- దొండపాడు చెరువు నుండి కలుషిత నీరు సరఫరా
- ప్రజారోగ్యంతో చెలగాటమాడుతున్న ఎమ్మెల్యే బొల్లా..
- ప్రభుత్వం నుండి ఒక్క రూపాయి నిధులు తీసుకురాలేని దద్దమ్మ..
- అభివృద్ధిపై బహిరంగ చర్చకు తాము సిద్ధం
- దమ్ముంటే చర్చకు రావాలని ఎమ్మెల్యేకి సవాల్..



**వినుకొండ (చైతన్యరథం):** ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మ నాయుడు నెంబర్-1 చీటర్ అని, టిడిపి పాలనలో నిలిచిపోయిన పనులు చేసి అన్ని తానే చేస్తున్నట్టు తప్పుడు ప్రచారం చేస్తూ ఐదేళ్లలో వినుకొండ అభివృద్ధికి ఒక రూపాయి కూడా తీసుకురావాలని అసమర్థ ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు అని, తమ హయాంలో జరిగిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు తాము సిద్ధమని దమ్ముంటే ఎమ్మెల్యే చర్చకు రావాలంటూ పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు సవాల్ విసిరారు.

గురువారం జీవి నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.

వినుకొండలో నెలకొన్న తీవ్ర తాగునీటి ఎద్దడిని దగ్గరగా చూసి ప్రజల త్రాగునీటి కష్టాన్ని శాశ్వతంగా పరిష్కరించాలనే లక్ష్యంతో నాడు కేంద్ర మంత్రి వెంకయ్యనాయుడు దృష్టికి తీసుకువెళ్లి శాశ్వత త్రాగునీటి పథకానికి 161 కోట్లు నిధులు తీసుకు రావడం జరిగింది అన్నారు. ఎంతో కష్టపడి తాము తాగునీటి పథకాన్ని తీసుకువస్తే ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు తన స్వార్థం కోసం పథకం పూర్తి చేయకుండా ప్రజలకు అన్యాయం చేశారన్నారు.

పైపులైన్ నిర్మాణం చేపడుతుండగా ఎమ్మెల్యే కమిషన్ల కోసం చేసిన డిమాండ్ కు కాంట్రాక్టర్లు పనులు నిలిపివేసి వెళ్లడంతో పైపులు పరికరాలు అన్ని నిరుపయోగంగా మారాయి అన్నారు. తిమ్మాయపాలెం రోడ్డు, కాల్వగంటపై సిసి రోడ్లు తదితర అభివృద్ధి పనులను నాడు మా హయాంలో తీసుకువచ్చి ప్రారంభించినవని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి వినుకొండ అభివృద్ధికి ఐదేళ్లలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఒక్క రూపాయి కూడా నిధులు తీసుకురాని అసమర్థులని ఎద్దేవా చేశారు. నాగార్జునసాగర్ డ్యాంలో త్రాగునీరు కూడా లేని సమయంలో సమర్థవంతంగా వినుకొండ పట్టణ ప్రజలకు ప్రభుత్వం, సొంత నిధులు ఖర్చు చేసి త్రాగునీటి సమస్య తలెత్తకుండా నాడు చేయడం జరిగిందన్నారు. 20 లక్షలతో చెరువు కట్టలు వెడల్పు చేసి 60 లక్షలు ఖర్చు చేసినట్లు లెక్కలు చూపి అనధికారికంగా మున్సిపల్ ప్రజాధనాన్ని 40 లక్షల దోచుకుంది నీవు కాద అని ప్రశ్నించారు. ఆరు నెలల్లో వరికపూడిసెల పూర్తి చేస్తానని ప్రజలను నమ్మించి దగా చేసిన ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అని అన్నారు. ప్రాజెక్టు నిర్మాణం అనుమతులకై ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు పార్లమెంట్లో అనేకసార్లు చర్చించి అటవీశాఖ అనుమతులు తెచ్చారని అన్నారు. వరికపూడిసెల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం కనీసం పర్యావరణ అనుమతులు కూడా ఇవ్వకుండా మోసం చేశారని అన్నారు. ముగచింతల పాలెం డీప్ కట్ నుండి పైప్లైన్ వేసి చెరువులు నింపి త్రాగునీరు సరఫరా కై 12 కోట్లు నిధులు ఇస్తానని సీఎం హామీ ఇచ్చి ఏడాది అయిన నేటికీ నెరవేర్చలేదన్నారు.

తన అవినీతి అక్రమ సంపాదనకై, స్వార్ధ రాజకీయం కోసం ప్రజారోగ్యంతో చెలగాటమాడుతూ దొండపాడు నుంచి కలుషిత నీటిని వినుకొండ పట్టణ ప్రజలకు సరఫరా చేయటం అత్యంత దారుణం అన్నారు. గ్రామాల్లో కట్టిన సచివాలయాలు హెల్త్ సెంటర్లు ఆర్బీకేలు అన్నీ కూడా కేంద్ర ప్రభుత్వం నిధులని, రాష్ట్ర ప్రభుత్వం నుండి ఒక రూపాయి కూడా నిధులు తీసుకురాలేని సమర్థ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అని వినుకొండ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని అన్నారు. 25 ఏళ్లగా అనేక సేవా కార్యక్రమాలతో ప్రజాదరణ పొందిన శివశక్తి లీల అండ్ అంజన ఫౌండేషన్ను నోటికి వచ్చినట్లు ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు చేస్తున్న విమర్శలను వారు తీవ్రంగా ఖండించారు. సేవ చేయటం చేతగాని బ్రహ్మనాయుడు ఫౌండేషన్ సేవలను విమర్శించడం దుర్మార్గం అన్నారు. వైయస్సార్, కిరణ్ కుమార్ రెడ్డి, చంద్రబాబు నాయుడు, కేసీఆర్ నలుగురు సీఎం ల చేతుల మీదుగా ఉత్తమ కంపెనీగా శివశక్తి ప్రశంస అవార్డులు అందుకున్న చరిత్ర ఉందని, అటువంటి వ్యాపార సంస్థపై ఎమ్మెల్యే చేస్తున్న విమర్శలు అర్థరహితమన్నారు. తెలుసుకోకుండా నిరాధారణమైన ఆరోపణలు చేయటం బొల్లాకు తగదని, తన నిర్దోషిగా కోర్టు తీర్పునిచ్చిన సంగతి తెలుసుకోవాలని అన్నారు. తిరుమల డైరీ ఇండస్ట్రీలో జరిగిన కల్తీ పాల విక్రయాలు, మనుషులు చనిపోయిన కేసుల్లో కొల్లా బ్రహ్మనాయుడు ముద్దాయి అని, అతనిపై రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో కేసులు ఉన్నాయన్నారు. తిరుమల డైరీ వ్యవస్థాపకుడు ధూళిపాళ్ల సాంబశివరావు మానసిక క్షోభను అనుభవించి ఎవరి కారణంగా మరణించారో అందరికీ తెలిసినని, అమరా ఇంజనీరింగ్ కాలేజ్ వ్యవస్థాపకుడు అమర వెంకటేశ్వర్లును కూడా వేధించి తన చావు కారణమైంది బొల్లా బ్రహ్మనాయుడు అని ఆరాపించారు.

మనుషులను చం పిన కేసులు, సింగపూర్ లో కూడా బ్రహ్మనాయుడు పై ఉన్నాయని, అతను అంతకుడై ఎదుటివారిని నిరా ధారంగా ఆరోపించడం సరికాదన్నారు. నమ్ముకు న్న వైసీపీ కార్యకర్తలను, నియోజకవర్గ ప్రజలను ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు మోసం చేసిన నెంబర్-1 చీటర్ అని వ్యాఖ్యానించారు. పట్టణ అభివృద్ధికై, మున్సిపాలిటీ ఆదాయాన్ని పెంచేందుకు నాడు వందల కోట్లు విలువ చేసే ఎన్ఎస్పీ స్థలాన్ని మున్సిపాలిటీకి అప్పగిస్తే 400 షాపులు కట్టి వ్యాపారం చేసి ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు దోచుకోవాలని ప్రయత్నించడం దుర్మార్గమన్నారు. అభివృద్ధి అంశంపై ప్రజాక్షేత్రంలో చర్చకు తాము సిద్ధమని, దమ్ముంటే ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు రావాలని జీవి ఆంజనేయులు సవాల్ విసిరారు.

మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ.. ఇలా వ్యక్తిగత విమర్శలు తగదన్నారు. వైయస్సార్ ని తాము ఎప్పుడు తప్పుగా మాట్లాడలేదని, చంద్రబాబు, వైయస్సార్ ఒకరినొకరు ఎంతో గౌరవంగా సంబోధించుకునే వారని గుర్తు చేశారు. ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు నోటికి ఏది వస్తే అది మాట్లాడి దూషించడం తగదన్నారు. వెన్నపూస కాలనీ వివాదంలో నష్టపోయిన కుటుంబానికి రెండు ఎకరాలు పొలం, ఐదు లక్షల పరిహారం, కుటుంబంలో ఉద్యోగం నాడు మేము ఇవ్వటం జరిగింది అన్నారు. అలాంటి వెన్నపూస కాలనీ సంఘటనపై ఎమ్మెల్యే చేస్తున్న ఆరోపణలను ఆయన ఖండిస్తూ ఎఫ్ఐఆర్ పరిశీలిస్తే ముద్దాయిలు ఎవరో తెలుస్తుందని, వారంతా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు చుట్టూ ఉన్నవారేనని స్పష్టం చేశారు. బ్రాహ్మణులు అంటే మాకు ఎంతో గౌరవం అని అలాంటిది సంబంధం లేని అంశాలను ఆపాదించడం దుర్మార్గమన్నారు. కాట్రగడ్డ రాధాకృష్ణ, టీసీ నరసింహారెడ్డి వారి భూములను లాక్కుంది నీవేనని, డ్రైవర్ గా ఉన్నప్పుడు ఎంతో మంది మనుషులను పొట్టన పెట్టుకున్నామని, అనేకమంది వ్యక్తులు మరణానికి కారకుడివైన నీకోసం వారి ఆత్మలు ఘోషిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

మైనర్ ఇరిగేషన్ చెరువుల్లో ఫీడ్ పెట్టకూడదని, చట్ట విరుద్ధంగా అన్ని చెరువుల్లో వల్లభ ఫీడ్ అందించి కోట్లు కొల్లగొడుతున్నది నీవు కాదా అని ఆరోపించారు. ఒకరిపై ఒకరు వ్యక్తిగత విమర్శలు ఆపి అభివృద్ధిపై ప్రజాక్షేత్రంలో బహిరంగ చర్చకు రావాలని ఎమ్మెల్యేకి ఆయన సవాల్ విసిరారు. సమావేశంలో టిడిపి నాయకులు టీడీపీ నాయకులు పటాన్ అయూబ్ ఖాన్, షమీంఖాన్, రాపర్ల జగ్గారావు, బత్తుల గోవిందరాజులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో దౌర్జన్యాలకు స్థానం లేదు

**- టీడీపీ నేత ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు**



గన్నవరం (చైతన్యరథం): ప్రజాస్వామ్యంలో దౌర్జన్యాలకు స్థానం లేదని, తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు, నాయకులపై వైసీపీ చేయించిన బహిరంగ దాడులు, కోర్టు ఆవరణలో చేసిన దాడులను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని టీడీపీ నేత ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు వ్యాఖ్యానించారు. విజయవాడ రూరల్ మండలంలోని ఎనికేపాడు గ్రామ టీడీపీ కార్యాలయం ఆవరణలో చేపట్టిన నిరసన దీక్షలో గన్నవరం నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు ఇతర ముఖ్య నేతలతో కలిసి పాల్గొని సంఘీభావం తెలియజేసారు. ఈ సందర్భంగా సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ... ప్రజా స్వామ్యంలో దౌర్జన్యానికి తావులేదని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అందరూ ధైర్యంగా ఉండి సమిష్టిగా ఈ దాడులను ఎదుర్కోవాలని ఎక్కడ దాడి జరిగినా మనమందరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి యార్లగడ్డ వెంకట్రావుకు అండగా ఉండాలని పిలుపునిచ్చారు. బాపులపాడు మండలం రంగన్న గూడెం గ్రామంలో స్థానిక వైసీపీ నాయకుల అసమర్ధత వల్ల ఇళ్ల స్థలాలు ఇవ్వటానికి గ్రామానికి నాలుగు కిలోమీటర్లు దూరంలో ఉన్న సాగునీటి చెరువును నిబంధనలకు విరుద్ధంగా ప్రతిపాదించగా ఆయకట్టుదారులు కోర్టుకు వెళ్లి దానిని ప్రతిఘటించారని ఇదే మండలంలో వేలేరు, వీరవల్లి గ్రామాల్లో చెరువులను ఇళ్ల స్థలాలకు ప్రతిపాదిస్తే ఆయకట్టు దారులు హైకోర్టుకు వెళ్లగా అది సాధ్యపడదని భావించిన అనంతరం రాష్ట్ర ప్రభుత్వం రైతులవద్ద పట్టా భూములు కొనుగోలు చేసి గ్రామస్తులకు ఇళ్లస్థలాలు ఇచ్చారని రంగన్నగూడెం గ్రామంలో పట్టా భూములు కొనుగోలు చేసి ఎందుకు ఇళ్ల స్థలాలు ఇవ్వలేదని వైసిపి నాయకులను ప్రశ్నించారు. రంగన్నగూడెం గ్రామంలో ఇటీవల సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో గ్రామ ఎల్లలు ఎక్కడున్నాయో కూడా తెలియని రాజకీయ బ్రోకర్,సెటిల్మెంట్ దందాలకు పేరుగాంచిన గన్నవరం ఎంపీపీ అనగాని రవి స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పై ఆవాకులు చవాకులు పేలటాన్ని తీవ్రంగా ఖండించారు.

## గ్రామాల అభివృద్ధే నా తొలి ప్రాధాన్యం

- ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అడుగులేస్తా
- నియోజకవర్గాన్ని అభివృద్ధిలో నెం.1గా నిలిపి చూపిస్తానని వర్ల కుమార్ రాజా హామీ



**పామర్రు (చైతన్యరథం):** పల్లెలు దేశాభివృద్ధికి తొలి అడుగు లాంటిదనే సూత్రాన్ని బలంగా నమ్ముతానని పామర్రు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. ఈ మేరకు పల్లెబాట 32వ రోజు భాగంగా మొవ్వ మండలం మొవ్వ గ్రామంలో పర్యటించారు. ఐదేళ్లుగా ఎమ్మెల్యే నియోజకవర్గంలోని ఏ గ్రామంలో కూడా పైసా అభివృద్ధి పనులు చేసింది లేదు. ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ఏపీలో ముఖ్యమంత్రే పంచాయతీల నిధులు దోచేశాడు. అభివృద్ధిని ప్రశ్నార్థకం చేశాడు. గ్రామాల్లో తిరుగుతుంటే ప్రభుత్వం పల్లెల్ని ఎంత నిర్లక్ష్యం చేసిందో కళ్లకు కడుతోంది. తాగునీటి కోసం కూడా ప్రజలు అవస్థలు పడుతున్నారు. మురుగు పోయే మార్గం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

చెత్తపై పన్ను వేసే ప్రభుత్వానికి కాలువల్లో పేరుకుపోయిన మురుగు తీయాలనే ఆలోచన లేదు. ఎమ్మెల్యేకి గ్రామాల్లోని భూములు దోచుకోవడం, ఇసుక బొక్కేయడంపై ఉన్న శ్రద్ధ ప్రజల సమస్యలపై లేదు. ఈ అరాచక వ్యవస్థను కూకటి వేళ్లతో పెకిలించి, జగన్ రెడ్డి అనే దాష్టీకాన్ని కృష్ణా నదిలో పూడ్చిపెడదాం. ఎమ్మెల్యే అనిల్ అవినీతి సామ్రాజ్యాన్ని జేసీబీలతో తవ్విన ఇసుక గుంతల్లో పాతిపెడదాం. ప్రతి గ్రామాన్ని అభివృద్ధికి, పచ్చదనానికి నిలువుటద్దంలా మార్చుకుందాం. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం, జెండా ఎగురవేయడం తథ్యం. గెలిచిన తొలి రోజు నుండీ గ్రామాభివృద్ధికి కట్టుబానిసలా పని చేస్తా. నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్నీ అభివృద్ధిలో దేశంతో పోటీ పడేలా చేస్తానని వర్ల కుమార్ రాజా ప్రమాణం చేశారు.

## బిందెలతో వెలుగొండ ప్రాజెక్టులో

# నీరు పోస్తూ నిరసన తెలిపిన టీడీపీ

- పనులు పూర్తి కాకుండా ప్రారంభోత్సవమా?
- ప్రజలను ఎన్నాళ్లు మోసం చేస్తారు జగన్ రెడ్డి?
- టీడీపీ నేతల విమర్శ



**వెలిగొండ (చైతన్యరథం):** ప్రాజెక్టు పూర్తి చేయకుండా, నిర్వాసితులకు పరిహారం ఇవ్వకుండా శిలాఫలకం ఆవిష్కరించి వెలిగొండ ప్రాజెక్టు పూర్తయిందని ముఖ్యమంత్రి చెప్పటం సిగ్గుచేటని టీడీపీ యర్రగొండపాలెం ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ధ్వజమెత్తారు. గురువారం నాడు యర్రగొండపాలెం, మార్కాపురం టీడీపీ ఇన్‌ఛార్జులు గూడూరి ఎరిక్షన్ బాబు, కందుల నారాయణరెడ్డి, పలువురు టీడీపీ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా నీటి బిందెలతో వెలుగొండ ప్రాజెక్టులో నీటిని పోస్తూ నిరసన తెలిపారు. అనంతరం ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ..... అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టు, కాలువలు పూర్తయింది అంటూ జాతికి అంకితం చేసాము అని ఆర్భాటాలు చేసి జగన్ ప్రజలను మోసం చేశారు. 10వేల మంది నిర్వాసితులను రోడ్డున పడేసి వారి శవాల దిబ్బపై పైలాన్ ఆవిష్కరించారు. పశ్చిమ ప్రాంత ప్రజలు, రైతుల ఓట్లు దండుకోవడం కోసమే జగన్నాటకం ఆడుతున్నారని, వెలుగొండ ప్రాజెక్టు పూర్తయితే నీళ్లు ఇవ్వకుండా ఎలా పూర్తయింది అంటూ ప్రశ్నించారు. ఎక్కడైనా ప్రాజెక్టు పూర్తి అయితే నీళ్లు ఇచ్చి జాతికి అంకితం చేస్తారని కానీ ఈ బట్టిన ముఖ్యమంత్రి పూర్తికాని ప్రాజెక్టు, పూర్తికాని కాలువలు ఉన్న వెలుగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేశాననడం విడ్డూరం ఉందన్నారు. కీలకమైన నిర్వాసితులను తరలించకుండా రెండు సొరంగాలను జాతికి అంకితం పేరుతో శిలా ఫలకాన్ని జగన్ ఆవిష్కరించి ప్రజలను మోసం చేసేందుకు సిద్ధమయ్యారు. ఇంకా 7వేల మంది నిర్వాసితులకు సాయం అందాల్సి ఉంది. పెద్దారవేడు, మార్కాపురం, అర్ధవీడు మండలాల్లోని 11 ముంపు గ్రామాలను తరలించాల్సి ఉంది. ఒక్కో రైతుకు రూ.12.50 లక్షల చొప్పున నిర్వాసితులకు రూ.1,500 కోట్లు ఖర్చు చేయాల్సి ఉంది. కాని వారికి పరిహారం చెల్లించకుండా జగన్‌రెడ్డి నాటకాలాడుతున్నారు. అంతేకాకుండా ప్రారంభోత్సవానికి రావద్దంటూ రైతులకు పోలీసులు నోటీసులిచ్చారు. టీడీపీ ప్రభుత్వం 5 ఏళ్లలో రూ. 1450 కోట్లు ఖర్చు చేస్తే జగన్ రెడ్డి ప్రభుత్వం ఖర్చు చేసింది కేవలం రూ. 958 కోట్లు మాత్రమే. అధికారుల అంచనా ప్రకారం ప్రాజెక్టు వ్యయ అంచనా సుమారు రూ.10వేల కోట్లకు చేరింది. అంటే ప్రాజెక్టు పూర్తికి ఇంకా రూ.4వేల కోట్లు అవసరం.నిర్వాసితుకు పరిహారం ఇవ్వకుండా, రెండో సొరంగం వ్యాసార్థం తగ్గించి మ్యాన్యువల్ గా తవ్వి ఫీడర్ కాలవ లైనింగ్ పనులు పూర్తి చేయలేదు.ప్రాజెక్టు రివిట్ మెంట్ కొల్లంవాగు వద్ద హెడ్ రెగ్యులేటర్ పనులు పూర్తి కాలేదు.డిస్ట్రిబ్యూటరీ కాలువలు, వంతెనలు పనులు అసంపూర్తిగా ఉన్నాయి. పనులు ముందుకు సాగని పరిస్థితి. ఈ పనులు పూర్తి చెయ్యకుండా ప్రారంభోత్సవం చేయడం హేయం. ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో రాజకీయ లబ్ధి, ఓట్లు దండుకొనే లక్ష్యంతో వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభం అంటూ వైసీపీ నేతలు ప్రచారం చేసుకోవటం సిగ్గుచేటని మండిపడ్డారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి టీడీపీతోనే సాధ్యమని, వైసిపి మాయమాటలు నమ్మి పరిస్థితిలో ప్రజలు లేరని, వచ్చే ఎన్నికలలో వైసిపి చిత్తుచిత్తుగా ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఎరిక్షన్ బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం మార్కాపురం నియోజకవర్గాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీ డిక్లరేషన్ చారిత్రాత్మకం : ఎం ఎస్ బేగ్

- చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం



**విజయవాడ (చైతన్యరథం):** తెలుగుదేశం పార్టీ బీసీ ఎన్నికల డిక్లరేషన్ ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని ఇస్లాంపేటలో తెలుగుదేశం పార్టీ మైనారిటీ నాయకులు ఎం.ఎస్ బేగ్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్.ఎస్ బేగ్ మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ – జనసేన ఉమ్మడిగా ప్రజా ఆమోదయోగ్యమైన బీసీ డిక్లరేషన్ ప్రకటించడంపై రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీలు ఆనందోత్సవాలు తెలుపుతున్నారని, బీసీలపై అణిచివేత ధోరణిలో పరిపాలన చేసిన వైసీపీ ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డికి రాబోయే ఎన్నికల్లో బీసీలు తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. 50 ఏళ్లకే పెన్షన్, బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం, సబ్ ప్లాన్ కు ఐదేళ్లలో లక్షన్నర కోట్లు, స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్, ఆర్థిక అభివృద్ధి ఉపాధికి ప్రోత్సాహంగా పునరుద్ధరణ, చట్టబద్ధంగా కులగణన, శాశ్వత కుల ధ్రువీకరణ పత్రాలు అందజేస్తామన్నారు. 10 లక్షలతో చంద్రన్న బీమా పునరుద్ధరణ, పెళ్ళికానుక లక్ష రూపాయలు పెంపు, విద్య పథకాల పునరుద్ధరణ, బీసీలకు ప్రత్యేక భవనములు కమిటీ హాల్ నిర్మాణాలను ఏడాదిలో పూర్తి చేస్తామని డిక్లరేషన్ చేయడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. వైసిపి పాలనలో బీసీల పొట్ట కొట్టారు, జనసేన– టిడిపి ప్రభుత్వం ఏర్పాటు చేసిన బీసీ డిక్లరేషన్ కు పూర్తిగా ప్రజలు మద్దతు ఉంటుందని అన్నారు.

**పశ్చిమ నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు నమ్మి భాను ప్రకాష్ మాట్లాడుతూ..**

బీసీలకు టీడీపీ కంటే ఎక్కువ చేస్తామని నమ్మబలికిన జగన్మోహన్‌రెడ్డి, స్థానిక సమస్యల రిజర్వేషన్లలో 10 శాతం కోత పెట్టి బీసీ వర్గాల వారు 16 పదవులు కోల్పోవడానికి కారణమయ్యారు, 350 మంది బీసీ నేతలను దారుణంగా హత్య చేశారు, 26,000 మంది పై అక్రమ కేసులు పెట్టారని పశ్చిమ నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు నమ్మి భాను ప్రకాష్ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం టీడీపీ బీసీ సెల్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కమిటీ, క్లస్టర్, బూత్, యూనిట్ ఇన్‌ఛార్జులు, మహిళా, యువత, అనుబంధ సంఘాలు, జిల్లా రాష్ట్ర వివిధ హోదాల్లో ఉన్న నాయకులు మరియు టీమ్ టీడీపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పెమ్మసాని గెలుపు లక్ష్యంగా పనిచేస్తాం

- గుంటూరు తెలుగుయువత అధ్యక్షుడు సాయికృష్ణ వెల్లడి



**గుంటూరు (చైతన్యరథం):** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి తో పాటు ఏడూ అసెంబ్లీ అభ్యర్థుల గెలుపుకోసం తమ శక్తివంచన మేరకు కృషి చేస్తామని జిల్లా తెలుగుయువత అధ్యక్షుడు రావిపాటి సాయికృష్ణ వెల్లడించారు. గురువారం గుంటూరు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్‌ను కలిసి తమ మద్దతును తెలియజేశారు. అనంతరం సాయికృష్ణ మాట్లాడుతూ... ప్రజలకు మరింత సేవ చేయాలనే ఉద్దేశంతో వైద్యవృత్తి నుంచి రాజకీయాల్లోకి వచ్చిన పెమ్మసాని చంద్రశేఖర్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారని, ఆయన గెలుపు కోసం జిల్లాలో తెలుగుయువత విశేషంగా కృషి చేస్తోందన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పెమ్మసాని చంద్రశేఖర్ గుంటూరు పార్లమెంట్ నుండి ఎంపి అభ్యర్థిగా పోటీచేసి భారీ మెజారిటీతో చారిత్రాత్మక విజయం సాధించి భారత 18వ లోక్‌సభలో అడుగుపెట్టాలని సాయికృష్ణ ఆకాంక్షించారు.

గుంటూరు జిల్లా ప్రధాన సమస్యలతో పాటు ఆంధ్రప్రదేశ్ హక్కులు ,విభజన హామీలు, అమరావతి రాజధాని పునర్నిర్మాణం, ప్రత్యేక హోదా, రాష్ట్రానికి రావాల్సిన నిధులు పోలవరం వంటి ప్రధాన అంశాలపైన పార్లమెంట్‌లో గళమెత్తి గుంటూరు పేరు ప్రఖ్యాతలు జాతీయ స్థాయిలో వెలిగెత్తి చాటాలని ఆశాభావం వ్యక్తం చేసారు. అనంతరం గుంటూరు జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు వైసీపీ ప్రభుత్వం చేపట్టిన ప్రజావ్యతిరేక విధానాలపై తెలుగుయువత పోరాటంతో పాటు ప్రస్తుతం పార్టీ ఆదేశించిన కార్యక్రమాలు అయిన మొదటి ఓటు వేయబోయే యువతను చైతన్య పరిచే "మై ఫస్ట్ ఓట్ ఫర్ సిబిఎన్" కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత నాయకులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారత, మహిళాభివృద్ధి జరగాలంటే చంద్రబాబు అధికారంలోకి రావాలి

- రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదు
- మహిళాభివృద్ధికి వెన్నుపోటు పొడిచిన జగన్
- తెలుగుమహిళ నాయకురాలు చెన్నుపాటి ఉషరాణి



**విజయవాడ (చైతన్యరథం) :** రాష్ట్రంలో మహిళలకు రక్షణ, భద్రత దొరకాలన్నా... స్వయం ఉపాధితో మహిళలు అభివృద్ధి వైపు అడుగులు వేయాలన్నా ముఖ్యమంత్రిగా చంద్రబాబు రావాలి. రాష్ట్ర భవిష్యత్తు... యువత భవిత బాగుండాలంటే సైకో పోవాలి..సైకిల్ రావాలి అని విజయవాడ పార్లమెంట్ తెలుగుమహిళా అధ్యక్షురాలు చెన్నుపాటి ఉషరాణి తెలియజేశారు. గురువారం గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు కేశినేని శివనాథ్ (చిన్ని) సహకారంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సభకి ఎన్టీఆర్ జిల్లా పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు చెన్నుపాటి ఉషారాణి అధ్యక్షత వహించగా..మాజీ జెడ్పీచైర్మన్ గద్దె అనురాధ మహిళనాయకురాలు బొండా సుజాత, జనసేన జనరల్ సెక్రటరీ టి.అనిత ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ఆస్తిలో సమాన హక్కు కల్పించి మహిళా సాధికారతకు బీజం వేసింది ఎన్టీఆర్ అయితే, ప్రభుత్వం అందించే భూమి, ఇళ్ల స్థలాలు పట్టాలను మహిళల పేరుతో ఇచ్చే విధానాన్ని తీసుకొచ్చింది, డ్వాక్రా సంఘాల ద్వారా మహిళా సాధికారత సాధించే దిశగా అడుగులు వేయించింది చంద్రబాబు నాయుడు ని తెలియజేశారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో కూడా మహిళలకు టిక్కెట్లు ఇచ్చి రాజకీయంగా ప్రోత్సాహిస్తున్న చంద్రబాబు నాయుడు తెలుగు మహిళలు పెద్దన్నగా నీరాజనాలు పలుకుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మదాల చిన్నతల్లి, నియోజకవర్గ మహిళ ప్రెసిడెంట్లు కె..నాగమణి , దాసరి ఉదయశ్రీ, సుకాసి సరిత , మహిళ కార్పొరేటర్లు అపర్ణ , కాంతి, మాజీ కార్పొరేటర్లు దాసరి మల్లేశ్వరి, సరిత, జ్యోతి , మహిళ సర్పంచ్ మన్నె సాత్విక , మహిళ నాయకురాలు నంద, తెలుగు మహిళలు, జనసేన వీరమహిళలు పాల్గొన్నారు.



# తొలి రోజే కుప్పకూలిన ఇంగ్లాండ్

**218 పరుగులకు ఆలౌట్**

**భారత్ స్కోరు: వికెట్ నష్టానికి 135**

ఇంగ్లండ్‌తో ఐదో టెస్ట్‌లో టీమిండియా దుమ్మురేపింది. బౌలింగ్, బ్యాటింగ్, ఫీల్డింగ్‌లో సమష్టిగా రాణించి తొలి రోజుపై చేయి సాధించింది. మూడు సెషన్లలో పూర్తి ఆధిపత్యం చెలాయించింది. భారత స్పిన్నర్ల ధాటికి మరోసారి తేలిపోయిన ఇంగ్లండ్.. తీవ్ర ఇబ్బందుల్లో పడింది.

తొలి రోజు గురువారం ఆట ముగిసే సమయానికి భారత్ 30 ఓవర్లలో వికెట్ నష్టానికి 135 పరుగులు చేసింది. యశస్వి జైస్వాల్(58 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్స్‌లతో 57), రోహిత్ శర్మ(83 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లతో 52 బ్యాటింగ్) హాఫ్ సెంచరీలతో రాణించగా.. శుభ్‌మన్ గిల్(26 బ్యాటింగ్) క్రీజులో ఉన్నాడు. ఇంగ్లండ్ బౌలర్లలో షోయబ్ బషీర్‌కు ఓ వికెట్ దక్కింది.

అంతకుముందు ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 57.4 ఓవర్లలో 218 పరుగులకు కుప్పకూలింది. జాక్ క్రాలీ(108 బంతుల్లో 11 ఫోర్లు, సిక్స్‌తో 79)ఒక్కడే హాఫ్ సెంచరీతో రాణించగా.. మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. బెన్ డక్కెట్(27), ఓలీ పోప్(11), జోరూట్(26), జానీ బెయిర్ స్టో(29), బెన్ స్టోక్స్(0), టామ్ హార్ట్లీ(6), మార్క్ వుడ్(0)తీవ్రంగా నిరాశపరిచారు. భారత బౌలర్లలో కుల్దీప్ యాదవ్(5/72), 100వ టెస్ట్ హీరో రవిచంద్రన్ అశ్విన్(4/51) ఇంగ్లండ్ పతనాన్ని శాసించారు. జడేజాకు ఓ వికెట్ దక్కింది. పేస్‌కు అనుకూలంగా ఉండే ధర్మశాల మైదానంలో ర్యాంక్ టర్నర్ వికెట్‌ను రూపొందించారు. దాంతో భారత స్పిన్నర్లు చెలరేగారు. టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్‌కు ఓపెనర్లు జాక్ క్రాలీ, బెన్ డక్కెట్(27) శుభారంభం అందించారు. భారత పేసర్లను సమర్థవంతంగా ఎదుర్కొన్న ఈ జోడీ తొలి వికెట్‌కు 64 పరుగులు జోడించింది. క్రీజులో ప్రమాదకరంగా మారిన ఈ జోడీని కుల్దీప్ యాదవ్ సాయంతో రోహిత్ శర్మ విడదీసాడు.

కుల్దీప్ బౌలింగ్‌లో బెన్ డక్కెట్.. శుభ్‌మన్ గిల్ స్టన్నింగ్ క్యాచ్‌కు వెనుదిరిగాడు. అతను భారీ షాట్‌కు ప్రయత్నించగా.. శుభ్‌మన్ వెనక్కి పరుగెత్తి అద్భుతంగా అందుకున్నాడు. ఆ వెంటనే ఓలిపోప్(11).. స్టెప్ ఔట్ అయ్యి భారీ షాట్ ఆడే ప్రయత్నం చేయగా.. వికెట్ కీపర్ ధ్రువ్ జురెల్ స్టంపౌట్ చేశాడు. దాంతో ఇంగ్లండ్ 100/2 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది.

రెండో సెషన్‌లో ఇంగ్లండ్ ఇన్నింగ్స్ పేకమేడలా కూలింది. కుల్దీప్ యాదవ్‌కు రవిచంద్రన్ అశ్విన్ కూడా జత కావడంతో ఇంగ్లండ్ బ్యాటర్లు వరుసగా పెవిలియన్ చేరారు. స్టన్నింగ్ డెలివరీతో జాక్‌క్రాలీని క్లీన్ బౌల్డ్ చేసిన కుల్దీప్.. నిలకడగా ఆడే ప్రయత్నం చేసిన జానీ బెయిర్ స్టో(29)ను కీపర్ క్యాచ్‌గా పెవిలియన్ చేర్చాడు.

ఆ వెంటనే జోరూట్(29)ను జడేజా వికెట్ల ముందు బోల్తా కొట్టించగా.. బెన్ స్టోక్స్‌ను కుల్దీప్ డకౌట్ చేసి ఐదు వికెట్ల ఘనతను అందుకున్నాడు. టామ్ హార్ట్లీ(6), మార్క్ వుడ్(0)లను అశ్విన్ ఒకే ఓవర్‌లో పెవిలియన్ చేర్చడంతో ఇంగ్లండ్ 194/8 స్కోర్‌తో టీ బ్రేక్‌కు వెళ్లింది.

## చరిత్ర సృష్టించిన యశస్వి

**- 9 మ్యాచ్‌ల్లో 1000 పరుగులు..**




టీమిండియా యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ తన జోరును కొనసాగిస్తున్నాడు. ఇంగ్లండ్‌తో ధర్మశాల వేదికగా జరుగుతున్న ఐదో టెస్ట్‌లో యశస్వి జైస్వాల్ రికార్డుల మోత మోగించాడు. టెస్ట్ క్రికెట్‌లో అత్యంత వేగంగా 1000 పరుగులు చేసిన తొలి ఆసియా బ్యాటర్‌గా యశస్వి జైస్వాల్ రికార్డు సాధించాడు. ఈ క్రమంలో భారత మాజీ క్రికెటర్ వినోద్ కాంబ్లీ, రోహిత్ శర్మ రికార్డులను అధిగమించాడు.

# త్వరలో ఐపీఎల్‌కి గుడ్‌బై చెప్పనున్న దినేష్



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు స్టార్ ప్లేయర్ దినేష్ కార్తిక్ ఐపీఎల్‌కు గుడ్‌బై పలకనున్నాడు. మార్చి 22 నుంచి ప్రారంభం కానున్న ఐపీఎల్ 17వ సీజన్‌తో తన లీగ్ ప్రయాణాన్ని ముగియనున్నాడని సమాచారం. 2008 ఐపీఎల్ ప్రారంభం నుంచి లీగ్‌లో కొనసాగుతున్న కార్తిక్ గత 16 సీజన్లలోనూ ఆడాడు. తన ఐపీఎల్ కెరీర్‌లో కేవలం రెండు మ్యాచ్‌లు మాత్రమే కార్తిక్ బరిలోకి దిగలేదు. మిగిలిన అన్ని మ్యాచ్‌ల్లోనూ ఈ వికెట్‌కీపర్ ఆడటం విశేషం.

ఢిల్లీ డేర్‌డెవిల్స్‌తో తన ఐపీఎల్ కెరీర్‌ను ఆరంభించిన దినేశ్ కార్తిక్ ఆరు జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. ఢిల్లీతో పాటు పంజాబ్ కింగ్స్, ముంబయి ఇండియన్స్, గుజరాత్ లయన్స్, కోల్‌కతా నైట్ రైడర్స్, ఆర్సీబీ తరఫున ఆడాడు. 2015లో బెంగళూరుకు ఆడిన కార్తిక్ తిరిగి 2022లో అదే ఫ్రాంచైజీ గూటికి చేరుకున్నాడు. మొత్తంగా 240 మ్యాచ్‌లు ఆడిన డీకే 4516 పరుగులు చేశాడు. 50 అర్ధశతకాలు బాదాడు. అత్యధిక మందిని ఔట్ చేసిన రెండో వికెట్‌కీపర్‌గా ధోనీ తర్వాతి స్థానంలో కార్తిక్ నిలిచాడు. తన గ్లవ్స్ వర్క్‌తో 133 మందిని పెవిలియన్‌కు చేర్చాడు.

38 ఏళ్ల దినేశ్ కార్తిక్ గత ఐపీఎల్ సీజన్‌లో నిరాశపరిచాడు. 11 సగటుతో కేవలం 140 పరుగులు మాత్రమే సాధించాడు. కానీ 2022 సీజన్‌లో అద్భుత ప్రదర్శన చేశాడు. 55 సగటుతో 330 పరుగులు చేశాడు. ఫినిషర్‌గా చెలరేగి టీమిండియాలో తిరిగి చోటు కూడా సంపాదించాడు. 2022 టీ20 ప్రపంచకప్‌లో ఆడాడు. కానీ ఆ మెగాటోర్నీలో మూడు ఇన్నింగ్స్‌ల్లో 14 పరుగులే చేశాడు.

అయితే దినేశ్ కార్తిక్ ప్రస్తుతం వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నాడు. తన క్రికెట్ నాలెడ్జ్‌ను కామెంటరీ రూపంలో పంచుకుంటున్నాడు. ప్రస్తుత భారత్–ఇంగ్లండ్ టెస్టు సిరీస్‌లోనూ డీకే వ్యాఖ్యాతగా కొనసాగుతున్నాడు. మరి, తన ఐపీఎల్ ఆఖరి సీజన్‌లో ట్రోఫీని ముద్దాడి ఆర్సీబీ కప్ కలను నెరవేరుస్తాడేమో చూడాలి.




# మార్చి 15న 'లంబసింగి'

నవీన్ గాంధీ దర్శకత్వం వహిస్తున్న 'లంబసింగి' చిత్రానికి ప్రముఖ దర్శకుడు కళ్యాణ్ కృష్ణ కురసాల సమర్పకులు. భరత్ రాజ్‌ను హీరోగా పరిచయం చేస్తూ.. 'బిగ్ బాస్' ఫేమ్ దివి హీరోయిన్‌గా కాన్సెప్ట్ ఫిల్మ్స్ పతాకంపై ఆనంద్.టి నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి 'ఎ ప్యూర్ లవ్ స్టోరీ' అనేది ఉపశీర్షిక.

పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తిచేసుకున్న 'లంబసింగి' చిత్రం మార్చి 15న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఇటీవల విడుదల చేసిన ఈ సినిమా మొదటిపాట 'నచ్చేసిందే నచ్చేసిందే'కు ప్రేక్షకుల నుండి మంచి స్పందన లభించింది. తాజాగా ఈ సినిమా నుండి 'వయ్యారి గోదారి' సాంగ్‌ను చిత్ర యూనిట్ విడుదల చేసింది. జవేద్ అలీ ఆలపించిన ఈ సాంగ్ ను కాసర్ల శ్యామ్ సాహిత్యం అందించారు. ఆర్ఆర్ ధ్రువన్ సంగీతం అందించారు. ఈ మెలోడీ సాంగ్‌కు మ్యూజిక్ లవర్స్ నుండి మంచి రెస్పాన్స్ లభిస్తోంది. అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించే విధంగా సినిమా ఉంటుందని చిత్ర బృందం చెబుతోంది. మరి మార్చి 15న విడుదలవుతున్న ఈ లంబసింగి చిత్రం వెచ్చని వేసవిలో చల్లని వినోదాన్ని పంచుతుందేమో చూడాలి.

# ఫస్ట్ క్రష్ బయటపెట్టిన అనన్య..



2019లో వచ్చిన మల్లేశం చిత్రం ద్వారా తెలుగు తెరకి పరిచయమైన నటీ అనన్య నాగళ్ళ. మొదటి చిత్రంతోనే బెస్ట్ డెబ్యూ ఫిమేల్ కేటగిరిలో సైమా అవార్డు ని గెలుచుకుంది. అచ్చమైన తెలుగు నటి కూడా. పవన్ వకీల్ సాబ్ లోను, సమంత టైటిల్ రోల్ పోషించిన శాకుంతలం లోను మంచి ప్రాధాన్యమున్న పాత్రలనే పోషించింది. లేటెస్ట్ గా ఒక హీరో గురించి చేసిన వ్యాఖ్యలు టాక్ ఆఫ్ ది టాలీవుడ్ అయ్యాయి.

అనన్య కొత్త మూవీ తంత్ర. హార్రర్ నేపథ్యంలో తెరకెక్కిన ఆ మూవీ ఈ నెల 15 న విడుదల అవ్వబోతుంది. ఈ సందర్భంగా జరిగిన ఇంటర్వ్యూ లో తన ఫస్ట్ క్రష్ ఎవరో బయటపెట్టింది. ప్రముఖ హీరో నాగశౌర్య తన ఫస్ట్ క్రష్ అనే విషయాన్నీ చెప్పింది. ఇప్పుడు అనన్య చెప్పిన ఈ మాట వైరల్ గా మారింది.అలాగే తను పెళ్లి చేసుబోయే వాడు నీతి నిజాయితీ తో ఉండాలని అలాంటి వ్యక్తి కోసం వెతుకుతున్నాని చెప్పింది. కాకపోతే సినిమా ఇండస్ట్రీ కి చెందిన వాళ్ళు తనకి సెట్ అవ్వరని చెప్పింది. ఇదే సందర్భంలో తెలుగు సినీ పరిశ్రమకి సంబంధించి కూడా కొన్ని కీలక వ్యాఖ్యలు చేసింది. తనకి ఎప్పుడు కూడా కాస్టింగ్ కౌచ్ అనుభవం ఎదురు కాలేదని తెలిపింది. మహేష్, అల్లు అర్జున్, ప్రభాస్ అంటే చాలా ఇష్టమని వాళ్ళ సినిమాలు చూస్తు పెరిగానని చెప్పింది.

# 2024 మిస్ వరల్డ్ ఫైనల్లో సినీ శెట్టి



ప్రతిష్ఠాత్మక 'మిస్ వరల్డ్ 2024' పోటీలు ముంబయిలో గ్రాండ్‌గా జరుగుతున్నాయి. తాజాగా జరిగిన 'ది టాప్ మోడల్' పోటీల్లో ఫెమినా మిస్ ఇండియా వరల్డ్- 2022 సినీశెట్టి పాల్గొన్నారు. ప్రముఖ డిజైనర్ రాఖీ స్టార్ డిజైన్ చేసిన బ్లాక్ కలర్ గౌను, లైట్? జ్యువెలరీ పోటీలో సనీశెట్టి ఆకర్షణీయంగా నిలిచారు. పోటీలో ఆమె ర్యాంప్‌పై హొయలొలికించారు.

ఆమె ట్రెండీ లుక్‌కు ఫ్యాషన్ ప్రియులతోపాటు కాంపిటీషన్ జడ్జ్‌లు కూడా అట్రాక్ట్ అయ్యారు. దీంతో ఆమె 'బెస్ట్ డిజైనర్ డ్రెస్ ఫ్రమ్ ఆసియా అండ్ ఓషియానియా'గా విజయం సొంతం చేసుకున్నారు. డిజైనర్ 'రాఖీ స్టార్ డిజైన్ చేసిన దుస్తుల్లో ర్యాంప్ వాక్ చేయడం ఎప్పటికీ మర్చిపోలేని అనుభూతి పంచింది' అని సినీశెట్టి అన్నారు. ప్రస్తుతం ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

అయితే 71వ మిస్ వరల్డ్ పోటీలకు భారత్ ఆతిథ్యం ఇస్తోంది. దాదాపు 28ఏళ్ల తర్వాత ఈ పోటీలకు భారత్ వేదికైంది. ఆయా దేశాలకు చెందిన సుందరీమణులు ఈ పోటీలో పాల్గొననున్నారు. కిరీటాన్ని గెలవడమే లక్ష్యంగా అందాల భామలు పోటీలకు సిద్ధమవుతున్నారు. భారత్ నుంచి సినీశెట్టి ఈ పోటీలో పాల్గొంటున్నారు. మిస్ ఇండియా కిరీటం గెలుచుకునేందుకు సినీశెట్టి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఫిబ్రవరి 18న మొదలైన ఈ పోటీలు మార్చి 9తో ముగియనున్నాయి. ఈ పోటీలకు ఢిల్లీ భారత్ మండపం, ముంబయి జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్ వేదికలు అయ్యాయి. ఇటీవల జరిగిన ఓ పోటీలో బాలీవుడ్ బ్యూటీ ఐశ్వర్యారాయ్ పాటకు ఆమె డ్యాన్స్ చేసి ఆకట్టుకున్నారు.

ఆ ఘనత భారత్ కూడా సొంతం: ఈసారి మిస్ వరల్డ్ పోటీలకు 'అధికారిక ఫ్యాషన్ డిజైనర్'గా ఆమెను ఎంపిక చేయడం వల్ల భారత్‌కు ఈ ఘనత కూడా దక్కింది. ఈ క్రమంలో పోటీల్లో పాల్గొనే 120 దేశాలకు చెందిన అందాల భామలకు ఆమె దుస్తులు రూపొందించనున్నారు. అయితే వాళ్ల శరీరాకృతి, అభిరుచుల్ని బట్టి ఆయా ఈవెంట్లకు దుస్తులు రూపొందించడమంటే మాటలు కాదు. అయినా దీన్నో సవాలుగా కాకుండా తనకు దక్కిన గొప్ప అవకాశంగా భావిస్తున్నానని అర్చన అన్నారు.

# మాజీ ప్రొఫెసర్ సాయిబాబా జైలు నుండి విడుదల

## - పూర్తిగా దెబ్బతిన్న ఆరోగ్యం



**నాగపూర్:** ఢిల్లీ యూనివర్శిటీ మాజీ ప్రొఫెసర్ గోకరకొండ నాగ సాయిబాబా గురువారం నాగపూర్ జైలు నుండి విడుదలయ్యారు. మావోయిస్టులతో సంబంధాలున్నాయన్న ఆరోపణలపై గడ్చిరోలీ సెషన్స్ కోర్టు 2017లో సాయిబాబాకు విధించిన జీవితకాల ఖైదును నాగపూర్‌లోని బొంబే హైకోర్ట్ బెంచ్ కొట్టివేసిన సంగతి తెలిసిందే. ఈ ఆరోపణలపై అరెస్టయిన సాయిబాబా గత ఎనిమిదేళ్లగా జైల్లోనే మగ్గిపోయారు. చివరకు మావో యిస్టులతో సంబంధాలు ఉన్నాయనేందుకు సరైన ఆధారాలు లేవంటూ బొంబే హైకోర్టు బెంచ్ తీర్పు నివ్వడంతో ఆయనకు స్వేచ్ఛ లభించింది. మావోయిస్టుల సాహిత్యం, వారికి సంబంధించిన హింసాత్మక వీడియోలు కల్గిఉన్నంత మాత్రాన మావోయిస్టులతో సంబంధాలు ఉన్నాయని, మావోయిస్టుల చేసిన హింసలో అతని ప్రమేయం ఉందని చెప్పలేమని కోర్టు పేర్కొంది. గురువారం ఉదయం 11 గంటలకు జైలు నుండి బయటకు వచ్చిన ఆయన మీడియాతోనూ మాట్లాడలేకపోయారు. ఆయన ఆరోగ్యం పూర్తిగా దెబ్బతిన్నదని, చికిత్స చేయించుకొని కోలుకున్న తర్వాత మాత్రమే మీడియాతో మాట్లాడగలనని ఆయన చెప్పినట్లు ఆయన భార్య వసంత కుమారి తెలిపారు.

సాయిబాబాతో పాటు నిర్దోషులుగా తేలిన వారిలో ఉన్న పాండు పోర నరోటే ఆగస్టు 2022లో జైల్లోనే చనిపోయారు. ఎనిమిదేళ్ల పాటు జైలు జీవితంలో మగ్గిపోయిన సాయిబాబా అనేక రోగాల బారిన పడ్డారు. రెండుసార్లు కోవిడ్ సోకింది. ఒకసారి స్వైయిన్ ఫ్లూ వచ్చింది. గుండె జబ్బుతోనూ, మెదడు సమస్యతోనూ బాధపడ్డారు. కిడ్నీలో రాళ్లు కూడ పడ్డాయి. సర్వైకల్ స్పాండలైటిస్‌తో కూడా బాధపడ్డారు. జైల్లో ఉన్నప్పుడు సాయిబాబాకు సరైన వైద్యం అందలేదని ఆయన భార్య ఆరోపించింది. జైల్లో ఉన్నాడనే కారణంతో ఆయన జీతం కూడా సగమే ఇచ్చారని చెప్పారు. ఆ తర్వాత 2021లో ఆయన్ను ఉద్యోగం నుండి తొలగించారు. సాయిబాబా 2022లో తన జైలు గదిలో మంచినీళ్ల బాటిల్ ఏర్పాటు కోసం మూడు వారాల పాటు నిరసన వ్యక్తం చేశారు. అందులో నాలుగు రోజులు నిరాహార దీక్ష కూడా చేశారు. చివరకు జైలు అధికారులు ఆయనకు మంచినీళ్ల బాటిల్ ఏర్పాటు చేశారు. 2020లో సాయిబాబా తల్లి చనిపోయినప్పుడు ఆమె అంత్యక్రియలకు హాజరయ్యేందుకు ఆయనకు అనుమతినివ్వలేదు.

దారుణ పరిస్థితుల మధ్య జైలు జీవితం అనుభవించానని.. చివరకు సజీవంగా బయటకు రావడం ఆశ్చర్యంగా ఉందని పేర్కొన్నారు. అత్యంత దారుణ, కఠిన పరిస్థితుల మధ్య ఎనిమిదేళ్ల జైలు జీవితం గడిపానని అన్నారు. "వీలర్ నుంచి బయటకు కదలలేకపోయా. సొంతగా టాయిలెట్‌కీ వెళ్లలేకపోయా. కనీసం పైకి లేచే పరిస్థితి లేదు. అక్కడ పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. జీవితం ముందుకు సాగడం కష్టమనిపించింది. కానీ, ఈరోజు సజీవంగా బయటకు రావడం నిజంగా ఆశ్చర్యమే' అని సాయిబాబా పేర్కొన్నారు. తనపై పెట్టిన కేసు కల్పితమైందన్నారు. జైలు నుంచి బయటకు వచ్చిన వెంటనే మీడియాతో మాట్లాడేందుకు నిరాకరించిన ఆయన... ఆరోగ్యం ఎంతో క్షీణించిందని, ప్రస్తుతం ఏమీ మాట్లాడలేనన్నారు. మీడియా, న్యాయవాదుల విజ్ఞప్తితో మనసు మార్చుకున్న ఆయన... జైల్లో తాను అనుభవించిన వేదనను వివరించారు. ఇదే విషయంపై సాయిబాబా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ... వాస్తవాలు లేవని రెండుసార్లు ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసినప్పటికీ ఈ కేసును ఎందుకు ఇంతకాలం సాగదీశారని ప్రశ్నించారు. పదేళ్ల జీవితం వృథా అయ్యిందని, దాన్ని ఎవరు తిరిగి తెచ్చిస్తారని అన్నారు.

# బీహార్‌లో బీజేపీ మిత్రపక్షానికి ఇండియా కూటమి ఆఫర్

## - పాశ్వాన్ పార్టీకి 8 సీట్లు ప్రతిపాదన - యూపీలోనూ మరో రెండు సీట్లు



**పాట్నా:** దేశంలో అత్యధిక లోక్‌సభ స్థానాలు కల్గిన రాష్ట్రాల్లో మూడో స్థానంలో ఉన్న బీహార్‌లో కూటముల మధ్య పొత్తులు ఇంకా కొలిక్కి రాలేదు. 40 లోక్‌సభ స్థానాల కోసం అటు అధికార ఎన్డీయే, ఇటు ప్రతిపక్ష ఇండియా కూటముల మధ్య హెూరాహెూరా పోరు నడవనుంది. అయితే ఎన్డీయే కూటమిలోని పక్షాల మధ్య సీట్ల సర్దుబాటు ఇంకా ఒక కొలిక్కి రాలేదు. రామ్ విలాస్ పాశ్వాన్ కుమారుడు చిరాగ్ పాశ్వాన్ నేతృత్వం వహిస్తున్న లోక్‌జనశక్తి పార్టీ తమకు కేటాయించిన సీట్ల పట్ల అసంతృప్తిగా ఉంది. గత ఎన్నికల్లో పోటీ చేసి గెలిచిన ఆరు లోక్‌సభ స్థానా లను తమకు కేటాయించాలని చిరాగ్ పాశ్వాన్ పార్టీ డిమాండ్ చేస్తోంది. అయితే 2020లో సీనియర్ పాశ్వాన్ చనిపోయిన తర్వాత ఆయన తమ్ముడు పశుపతి పరాగ్ ఎల్‌జెపి నుండి విడిపోయి రాష్ట్రీయ లోక్‌జనశక్తి పార్టీని స్థాపించారు. ఈయన పార్టీ కూడా ఎన్డీయేలోనే భాగంగా ఉంది. ప్రస్తుతం ఈ రెండు పార్టీలకు కలిపి ఆరు సీట్లు మాత్రమే కేటాయిస్తామని బిజెపి అంటుండగా కాదు తమ ఒక్క పార్టీకే ఆరు సీట్లు కావాలని చిరాగ్ పాశ్వాన్ పట్టుబడుతున్నాడు. అంతేకాక గతంలో తన తండ్రి పోటీ చేసిన గెలిచిన హాజీపూర్ సీటును కూడా తమకే కేటాయిం చాలని చిరాగ్ గట్టిగా కోరుతుండగా...ఆ సీటులో ప్రస్తుతం పశుపతి పరాగ్ సిట్టింగ్ ఎంపీగా ఉండడంతో ఆయన పార్టీకే కేటా యించాలని ఎన్డీయే కూటమి భావిస్తోంది. జెడి(యు) అధినేత నితీష్ కుమార్‌తో విబేధాలు ఉన్న చిరాగ్...ఆయన తిరిగి ఎన్డీయేలోకి వచ్చినప్పటికీ ఆయనతో సఖ్యత మాత్రం కుదరడం లేదు.

ఈ నేపథ్యంలో అసంతృప్తిగా ఉన్న చిరాగ్ పాశ్వాన్‌కు ఇండియా కూటమి ఊరించే ఆఫర్ ఇచ్చింది. గత ఎన్నికల్లో ఎల్‌జెపి గెలిచిన ఆరు స్థానాలు అతనికి ఇస్తామని, అదనంగా మరో రెండు సీట్లు కూడా బీహార్‌లో ఇస్తామని ప్రతిపాదన పెట్టింది. అంతేకాక ఉత్తరప్రదేశ్‌లోనూ ఎల్‌జెపికి రెండు స్థానాల్లో ఇండియా కూటమిలో భాగంగా కేటాయిస్తామని ఆఫర్ ఇచ్చింది. ఈ ఊరించే ఆఫర్‌పై చిరాగ్ పాశ్వాన్ గట్టిగానే ఆలోచిస్తున్నాడని సమాచారం. ఎన్డీయే వైపు నుండి సరైన సమాధానం రాకపోతే చిరాగ్ పాశ్వాన్ ఇండియా కూటమి వైపు మొగ్గుచూపే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు.

# బీజేపీ నేతపై కాల్పులు.. మృతి

**లక్నో:** దుండగుల కాల్పుల్లో బీజేపీ నేత మరణించారు. కార్డు ఇచ్చే నెపంతో ఆయనను ఆపిన గుర్తు తెలియని వ్యక్తులు గన్‌తో కాల్పులు జరిపి హత్య చేశారు. బీజేపీ పాలిత ఉత్తరప్రదేశ్‌లోని జాన్‌పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. గురువారం ఉదయం సికరారా పోలీస్ స్టేషన్ పరిధిలోని బోధ్‌పూర్ గ్రామంలో మలుపు వద్ద బీజేపీ కిసాన్ మోర్చా అధ్యక్షుడైన 55 ఏళ్ల ప్రమోద్ యాదవ్‌ను బైక్‌పై వచ్చిన వ్యక్తులు ఆపారు. కార్డు ఇచ్చే నెపంతో ఆయన వద్దకు వచ్చి గన్‌తో మూడు రౌండ్లు కాల్పులు జరిపారు. అనంతరం బైక్‌పై పారిపోయారు.

కాగా, తుపాకీ కాల్పుల్లో తీవ్రంగా గాయపడిన ప్రమోద్ యాదవ్‌ను వెంటనే ఆసుపత్రికి తరలించారు. అయితే ఆయన అప్పటికే మరణించినట్లు డాక్టర్లు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలాని కి చేరుకున్నారు. హంతకులను అరెస్ట్ చేసేందుకు పోలీస్ బృందాలను ఏర్పా టు చేశారు. ప్రమోద్ యాదవ్ 2012 అసెంబ్లీ ఎన్నికల్లో మల్హానీ స్థానం నుంచి బీజేపీ తరుపున పోటీ చేశారు. మాజీ ఎంపీ, బలమైన వ్యక్తి ధనం జయ్ సింగ్ మాజీ భార్య జాగృతి సింగ్‌కు వ్యతిరేకంగా బరిలో నిలిచారు.





# ఆర్టికల్ 370 వల్ల కొన్ని కుటుంబాలే లాభపడ్డాయి : ప్రధాని మోదీ



**శ్రీనగర్:** ప్రధాని నరేంద్ర మోదీ ఇవాళ శ్రీనగర్‌లో జరిగిన బహిరంగ సభలో మాట్లాడారు. ఆర్టికల్ 370 ని రద్దు చేసిన తర్వాత ఆంక్షల నుంచి స్వేచ్ఛ దొరికిందన్నారు. ఎన్నో దశాబ్దా లుగా రాజకీయ ప్రయోజనాల కోసం కాంగ్రెస్‌తో పాటు మిత్రపక్ష పార్టీలు 370 ఆర్టికల్ పేరుతో జమ్మూకశ్మీర్ ప్రజల్ని, దేశాన్ని తప్పుదోవ పట్టించాయని ఆయన ఆరోపించారు. ఆర్టికల్ 370 నుంచి జమ్మూకశ్మీర్ లబ్ధి పొందిందా, లేదా కొన్ని రాజకీయ కుటుంబాలు మాత్రమే లాభపడ్డాయా అని ఆయన ప్రశ్నించారు. తమను తప్పుదోవ పట్టిందా రన్న విషయాన్ని జమ్మూకశ్మీర్ ప్రజలు ఆలస్యంగా గ్రహించారని మోదీ పేర్కొన్నారు. కొన్ని కుటుంబాల లబ్ధి కోసమే జమ్మూకశ్మీర్‌ను సంకెళ్లలో వేసేశారన్నారు. ఇవాళ జమ్మూకశ్మీర్‌లో 370 లేదు అని, దీని వల్ల ఆ రాష్ట్ర యువత ప్రతిభకు గౌరవం దక్కుతోందని, ఫలితంగా కొత్త అవకాశాలు వస్తున్నట్లు మోదీ చెప్పారు. సమాన హక్కులు, సమాన అవకాశాలు లభిస్తున్నాయన్నారు.

# వ్యక్తిగతంగా హాజరు కావాల్సిందే

## - కేజ్రీవాల్‌కు స్పష్టం చేసిన కోర్టు



**ఢిల్లీ:** లిక్కర్ పాలసీలో విచారణకు సంబంధించి ఆప్ అధినేత, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారుల మధ్య దోబూచులాట కంటిన్యూ అవుతూనే ఉంది. విచారణకు హాజరు కావాలని ఈడీ సమన్లు జారీచేస్తూనే ఉంది. అసెంబ్లీ పని ఉందని, వ్యక్తిగత కారణాలు చూపుతూ కేజ్రీవాల్ మినహాయింపు కోరుతున్నారు. తాజాగా మరోసారి ఈడీ అధికారులు రౌస్ అవెన్యూ కోర్టును ఆశ్రయించారు. లిక్కర్ పాలసీ కేసులో తాము ఇచ్చిన సమన్లతో కేజ్రీవాల్ విచారణకు హాజరు కావడం లేదని స్పష్టం చేసింది. ఎనిమిదో సారి జారీచేసిన సమన్లకు సంబంధించి సోమవారం ఈడీ అధికారుల ముందు కేజ్రీవాల్ విచారణకు హాజరు కావాల్సి ఉంది. అంతకుముందు మూడు సమన్లకు సంబంధించి మార్చి 16వ తేదీన కోర్టులో విచారణ జరగనుంది. ఆ రోజున కోర్టుకు వ్యక్తిగతంగా హాజరుకావాలని అరవింద్ కేజ్రీవాల్‌కు స్పష్టం చేసింది. ఢిల్లీ లిక్కర్ పాలసీలో సమన్లకు సంబంధించి అరవింద్ కేజ్రీవాల్ ఇటీవల లేఖ రాశారు. అసెంబ్లీలో బలపరీక్ష ఉన్నందున విచారణకు హాజరు కాలేనని అందులో రాశారు. మార్చి 12వ తేదీ తర్వాత ఎప్పుడైనా విచారణకు సిద్ధం అని స్పష్టం చేశారు. ప్రత్యక్షంగా కాకుండా వర్చువల్‌గా విచారణకు హాజరవుతానని కోరారు. అరవింద్ కేజ్రీవాల్ ప్రతిపాదనను ఈడీ అధికారులు తోసిపుచ్చారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారించే అవకాశం లేదని స్పష్టం చేశారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో అరవింద్ కేజ్రీవాల్‌కు ఈడీ అధికారులు 8 సార్లు సమన్లు జారీచేశారు. ఏదో కారణం చెప్పి విచారణ నుంచి కేజ్రీ తప్పించుకుంటున్నారు. ఈడీ అధికారులు కోర్టును ఆశ్రయించడంతో.. న్యాయస్థానం వద్దకు కూడా రావడం లేదు.

# యూకో బ్యాంక్‌లో రూ.820 కోట్ల స్కామ్

## - 62 చోట్ల సీబీఐ తనిఖీలు




**న్యూఢిల్లీ:** యూకో బ్యాంక్ లో భారీ స్కామ్ జరిగిన విషయం తెలిసిందే. సుమారు 820 కోట్ల ఐఎంపీఎస్ స్కామ్‌కు సంబంధించిన కేసులో ఇవాళ సీబీఐ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. దాదాపు 62 ప్రదేశాల్లో తనిఖీలు జరుగుతున్నట్లు అధికారులు వెల్లడించారు. వివిధ అకౌంట్లలోకి ట్రాన్స్‌ఫర్ అయిన సొమ్మును మళ్లీ వెనక్కి తెప్పించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. రాజస్థాన్, మహారాష్ట్రకు చెందిన ఏడు నగరాల్లో ఈ సోదాలు జరుగుతున్నాయి. ఐఎంపీఎస్ లావాదేవీలపై సీబీఐ అధికారులు ఆరా తీస్తున్నారు. సోదాల సమయంలో యూకో బ్యాంక్, ఐడీఎఫ్‌సీకి చెందిన 130 డాక్యుమెంట్లను సీజ్ చేశారు. వాటితో పాటు 43 డిజిటల్ డివైస్‌లు ఉన్నాయి. ఫోరెన్సిక్ అనాలసిస్ కోసం వాటిని పంపించారు. ఈ కేసులో సుమారు 30 మంది అనుమానితులను సీబీఐ విచారిస్తున్నది.

# కార్గో నౌకపై హౌతీల దాడి..

## సిబ్బందిని రక్షించిన భారత్ నేవీ



గల్ఫ్ ఆఫ్ ఎడెన్: సరకు రవాణా నౌకలను లక్ష్యంగా చేసుకొని హౌతీ తిరుగుబాటుదారులు మరోసారి రెచ్చిపోయారు. గల్ఫ్ ఆఫ్ ఎడెన్‌లో 'ట్రూ కాన్ఫిడెన్స్' కార్గో నౌక పై క్షిపణులతో దాడి చేశారు. ఈ ప్రమాదంలో చిక్కుకున్న సిబ్బందిని భారత యుద్ధనౌక ఐఎన్ఎస్ కోల్‌కతా కాపాడింది. క్లిష్ట పరిస్థితుల్లో అత్యంత సాహసోపేతంగా వారిని రక్షించింది. ఇందుకు సంబంధించిన వీడియోను నౌకాదళ అధికార ప్రతినిధి సోషల్ మీడియాలో షేర్ చేశారు. "బార్బడోస్ జెండా ఉన్న కార్గో నౌక 'ట్రూ కాన్ఫిడెన్స్'పై దాడి జరగడంతో అగ్నిప్రమాదం జరిగింది. అందులో ప్రయాణిస్తున్న కొంతమందికి తీవ్ర గాయాలయ్యాయి. నౌక కూడా తీవ్రంగా దెబ్బతింది. ఈ సమాచారమందుకున్న "ఐఎన్ఎస్ కోల్‌కతా" సహాయక చర్యలు చేపట్టింది. హెలికాప్టర్, బోట్ల సాయంతో ఒక భారతీయుడు సహా 21 మంది సిబ్బందిని కాపాడింది. క్షతగాత్రులకు అత్యవసర ప్రాథమిక చికిత్స అందించింది. అనంతరం సిబ్బందిని జిబౌటీకి తరలించింది" అని నేవీ వెల్లడించింది. యెమెన్ నగరం ఎడెన్‌కు నైరుతి దిశగా 55 నాటికల్ మైళ్ల దూరంలో ఈ ఘటన జరిగింది. ఆ నౌక చైనా నుంచి సౌదీ అరేబియాలోని జెడ్డాకు వెళ్తున్నట్లు ట్రాకింగ్ డేటాలో ఉంది. దాడి సమయంలో నౌకలో మొత్తం 23 మంది ఉన్నారు. సిబ్బందిలో భారత్‌కు చెందిన ఒకరు, నలుగురు వియత్నాం, 15 మంది ఫిలిప్పీన్స్ దేశస్థులు కాగా... మిగతా ముగ్గురు సాయుధ గార్డులు అని నౌక యాజమాన్యం వెల్లడించింది. వీరిలో ఇద్దరు ఘటనా స్థలంలోనే మరణించగా... మిగతా 21 మందిని నేవీ కాపాడింది. అనంతరం చికిత్స పొందుతూ మరో వ్యక్తి ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడిలో తీవ్రంగా దెబ్బతిన్న నౌక శాటిలైట్ చిత్రాలను అమెరికా ఆర్మీ విడుదల చేసింది.

# యూరప్‌ను వణికిస్తున్న ప్యారెట్ ఫీవర్

ఐదుగురి మృతి



బెర్లిన్: ఐరోపా దేశాలను ప్రాణాంతక ప్యారెట్ ఫీవర్ వణికిస్తోంది. బ్యాక్టీరియా ఇన్‌ఫెక్షన్ వల్ల సంక్రమించే ఈ శ్వాసకోశ వ్యాధితో అనేక యూరోపియన్ దేశాలు కలవరపడుతున్నాయి. ఆస్ట్రియా, డెన్మార్క్, జర్మనీ, స్వీడన్, నెదర్లాండ్స్ దేశాల్లో కేసుల సంఖ్య పెరుగుతున్నట్లు నివేదికలు పేర్కొన్నాయి. ఇప్పటివరకు ఐదుగురు ప్రాణాలు కోల్పోయినట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇటీవల వెల్లడించింది. వ్యాధి సంక్రమణను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు తెలిపింది. క్లామిడియా పిట్టాసి అనే బ్యాక్టీరియా వల్ల పిట్టకోసిస్ అనే వ్యాధి వస్తుంది. దీన్నే ప్యారెట్ ఫీవర్‌గా పిలుస్తారు. పౌల్ట్రీ, అడవి, పెంపుడు పక్షుల వల్ల సంక్రమిస్తుంది. ఇన్‌ఫెక్షన్ సోకిన పక్షుల్లో లక్షణాలు కనిపించనప్పటికీ వ్యాధి సంక్రమించే అవకాశం ఉంటుంది. యూరోపియన్ దేశాల్లోనే దీని ప్రభావం ఎక్కువ. గత ఐదేళ్లుగా ఆయా దేశాల్లో పదుల సంఖ్యలో కేసులు బయటపడుతున్నాయి. నమోదిత కేసుల కంటే వాస్తవంగా ఈ సంఖ్య మరింత ఎక్కువగా ఉన్నట్లు అంచనా. అమెరికా వ్యాధి నియంత్రణ, నిర్మూలన కేంద్రం ప్రకారం.. వ్యాధి సోకిన పక్షుల స్రావాలతోపాటు వాటి నుంచి వచ్చే ధూళి కణాలను పీల్చడం వల్ల మానవులకు సోకే ప్రమాదం ఉంది. ఇదేకాకుండా పక్షులు కరవడం వల్ల నేరుగా వ్యక్తులకు సంక్రమించే అవకాశం ఉంది. వ్యాధి సోకిన జంతువులను తినడం ద్వారా ఇది వ్యాపించదు. మనుషుల్లో ఒకరి నుంచి మరొకరికి సంక్రమించడం సాధ్యమే. కానీ, ఇప్పటివరకు ఇలా సంక్రమించిన దాఖలాలు లేవని అధ్యయనాలు చెబుతున్నాయి. వ్యాధి సోకిన మానవుల్లో వ్యాధి లక్షణాలు తొలుత సాధారణంగానే కనిపిస్తాయి. 5 నుంచి 14 రోజుల తర్వాతే ఇవి బయటపడతాయి. తల, కండరాల నొప్పి, పొడి దగ్గు, జ్వరం, చలిగా ఉండటం వంటి లక్షణాలు కనిపిస్తాయి. దీని చికిత్సలో యాంటీబయాటిక్స్ సమర్థంగా పనిచేస్తాయి. మరణాలు చాలా అరుదనే చెప్పవచ్చు. అయినప్పటికీ ఇప్పటివరకు ఐదుగురు ప్రాణాలు కోల్పోవడం ఆందోళన కలిగించే విషయం.

# జెలెన్‌స్కీ, గ్రీక్ ప్రధాని కాన్వాయ్‌పై క్షిపణి దాడి

త్రుటిలో తప్పిన ప్రాణాపాయం

కీవ్: ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ గ్రీక్ ప్రధాని కిరియాకోస్ మిత్సటాకోస్ ప్రాణాంతక దాడి నుంచి తప్పించుకొన్నట్లు తెలుస్తోంది. రష్యా ప్రయోగించిన ఓ క్షిపణి వారి కాన్వాయ్‌కు కేవలం 500 మీటర్ల దూరంలో పడింది. ఈ ఘటన నల్ల సముద్ర తీరంలోని ఒడెస్సా నగరంలో చోటు చేసుకొంది. ఉక్రెయిన్ పర్యటనకు వచ్చిన కిరియాకోస్‌తో కలిసి జెలెన్‌స్కీ నగర సందర్శనకు బయల్దేరిన సమయంలో ఈ ఘటన జరిగింది. పేలుడు జరిగిన ప్రదేశం నుంచి పుట్టగొడుగు ఆకారంలో భారీగా పొగ పైకి ఎగసిపడటాన్ని ప్రత్యక్ష సాక్షులు వీక్షించారు. ఈ దాడిలో ఐదుగురు చనిపోగా... పలువురు తీవ్రంగా గాయపడ్డారని ఉక్రెయిన్ నౌకాదళ ప్రతినిధి వెల్లడించారు. గత రెండేళ్లుగా జెలెన్‌స్కీ యుద్ధ క్షేత్రాల్లోని సైనికులను ఉత్సాహపర్చేందుకు పర్యటనలు చేస్తున్నారు. ఆయనతోపాటు పలువురు ప్రపంచ నాయకులను కూడా తీసుకెళుతున్నారు. కానీ, బుధవారం నాటో సభ్యదేశమైన గ్రీక్ ప్రధాని ఉండగానే ఈ దాడి జరగడం గమనార్హం. ఇది ఏమాత్రం విజయవంతమైనా యుద్ధం ఊహకందనంత తీవ్రమయ్యేది. ఈ ఘటనపై జెలెన్‌స్కీ మాట్లాడుతూ "నేను ఈ రోజు దాడిని చూశాను. మనం ఎలాంటి వారిని ఎదుర్కొంటున్నామో మీరు తెలుసుకోవచ్చు. ఆ దాడిలో కొందరు మరణించినట్లు తెలిసింది. మరింత సమాచారం రావాల్సి ఉంది. మేము ఆత్మరక్షణ చర్యలు చేపట్టడం



అన్నిటికంటే అత్యంత కీలకం. అందుకు గగనతల రక్షణ వ్యవస్థ అవసరం" అని పేర్కొన్నారు. యుద్ధం కారణంగా నగరంలో జరిగిన నష్టాన్ని గ్రీకు ప్రధానికి చూపించారు. మరోవైపు ఈ దాడిని రష్యా రక్షణశాఖ ధ్రువీకరించింది. తాము ఒడెస్సాలోని ఓ హ్యాంగర్‌ను అత్యంత కచ్చితత్వంతో లక్ష్యంగా చేసుకొన్నట్లు వెల్లడించింది. అక్కడ ఉక్రెయిన్ దళాలు సముద్ర డ్రోన్లను సిద్ధం చేస్తున్నాయని తెలిపింది. ఈ దాడి విజయవంతమైందని పేర్కొంది. కానీ, ఈ ప్రకటనలో జెలెన్‌స్కీ పేరును ఎక్కడా ప్రస్తావించలేదు.



# యునైటెడ్ ఎయిర్‌లైన్స్ విమానంలో మంటలు

టెక్సాస్: మరోసారి బోయింగ్‌కు చెందిన విమానం కలకలం సృష్టించింది. ఈసారి యునైటెడ్ ఎయిర్ లైన్స్ ఫ్లైట్ బుధవారం రాత్రి 1 గంటలకు ఇంటర్నేషనల్ హూస్టన్ ఎయిర్‌పోర్టు నుంచి ఫోర్ట్ మాయర్స్ వెళ్లేందుకు టేకాఫ్ అయింది. ఆ తర్వాత 15 నిమిషాలకే ఎడమ రెక్క కింద ఉన్న ఇంజిన్ నుంచి భారీగా మంటలు రావడం మొదలయ్యాయి. దీంతో తక్షణమే టెక్సాస్‌లో అత్యవసర ల్యాండింగ్ చేశారు. ఈ ఘటనలో ఎవరూ గాయపడలేదు. ఈ మొత్తం ఘటనను ఓ ప్రయాణికుడు వీడియో తీసి షేర్ చేశాడు. ఏం జరిగిందో కూడా వివరించాడు. ఇంజిన్‌లో నిప్పులు రావడాన్ని గుర్తించిన వెంటనే సిబ్బంది ఒకరు వచ్చి ప్రయాణికులకు ఆ సమాచారం తెలియజేశారు. "విమానం గాల్లోకి ఎగరగానే భారీ చప్పుడు వినిపించింది. ఆ తర్వాత నేను కూర్చున్న వైపు ఇంజిన్ నుంచి మంటలు రావడం మొదలైంది. అది చూసి నాకు భయమేసింది" అని రేచల్ మెలెడ్డే మాసెసన్ అనే ప్రయాణికురాలు వెల్లడించారు. ఈ ఘటనపై యునైటెడ్ ఎయిర్‌లైన్స్ స్పందించింది. "మంటలు గమనించిన వెంటనే విమానం తిరిగి హూస్టన్ ఎయిర్‌పోర్టులోనే సురక్షితంగా ల్యాండ్ అయింది" అని తెలిపింది. ప్రయాణికులకు వెంటనే మరోదాన్ని ఏర్పాటుచేసి వారిని గమ్య స్థానాలకు తరలించినట్లు పేర్కొంది. ఈ ఘటనపై అమెరికాకు చెందిన నియంత్రణ సంస్థ ఎఫ్ఏఏ దర్యాప్తు చేపట్టింది. ఇటీవల కాలంలో బోయింగ్ విమానాల్లో తరచూ సమస్యలు ఏర్పడుతున్న సంగతి తెలిసిందే. జనవరిలో అలాస్కా ఎయిర్ లైన్స్ ఎయిర్‌క్రాఫ్ట్ డోర్ ప్లగ్ ఊడిపోయింది. ఆ తర్వాత యునైటెడ్ ఎయిర్ లైన్స్‌కు చెందిన వాటిల్లో బోల్టులు వదులుగా ఉన్నట్లు గుర్తించారు. తాజాగా అదే సంస్థకు చెందిన విమానం ఇంజిన్‌లో మంటలు రావడం గమనార్హం.

# చెస్ దిగ్గజం కాస్పరోవ్ టెర్రరిస్టా..?



మాస్కో: రష్యాలో అధ్యక్షుడు పుతిన్ విమర్శకులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బతకాల్సిందే. వారిపై ఆంక్షలు, ప్రాణాంతక దాడులు కోకొల్లలు. తాజాగా చెస్ లెజెండ్ గ్యారీ కాస్పరోవ్‌పై ఆ దేశం కఠిన చర్యలు తీసుకుంది. ఆయన్ను "ఉగ్రవాదులు, అతివాదులు' జాబితాలో చేర్చింది. ఈ విషయాన్ని స్థానికమీడియా సంస్థ వెల్లడించింది. 60 ఏళ్ల కాస్పరోవ్ చదరంగంలో అనేకమార్లు ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచారు. ఆయన రాజకీయంగా తన అభిప్రాయాలను బలంగా వినిపిస్తుంటారు. పుతిన్ విధానాలను ఎండగడుతుంటారు. ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్యను పలుమార్లు ఖండించారు. ఈ నేపథ్యంలో రోస్‌ఫిన్‌మానిటరింగ్ (రష్యా ఆర్థిక పర్యవేక్షణ సంస్థ) కొద్ది గంటల క్రితం కొత్తగా ఉగ్రవాదుల జాబితాను విడుదల చేసింది. దానిలో గ్యారీ కాస్పరోవ్ పేరును చేర్చింది. అందుకు దారితీసిన కారణాలను మాత్రం వివరించలేదు. ఈ జాబితాలోని వ్యక్తుల బ్యాంకు లావాదేవీలపై ఆంక్షలు ఉంటాయి. వారి ఖాతాలను ఉపయోగించాలనుకున్న ప్రతిసారి అధికారుల అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. అణచివేతకు భయపడి 2014లోనే ఆయన దేశం విడిచివెళ్లిపోయారు. దశాబ్దకాలంగా అమెరికాలో ఉంటున్నారు. 2022లో రష్యా న్యాయశాఖ ఆయనపై విదేశీ ఏజెంట్ అనే ముద్ర మంది. కాస్పరోవ్‌పై తీసుకున్న చర్యలను హక్కుల సంఘాలు ఖండిస్తున్నాయి. ప్రత్యర్థుల అణచివేతకు ఈ ఆంక్షలను ఆయుధంగా ఉపయోగిస్తోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇదిలాఉంటే, ఇటీవల ప్రతిపక్ష నేత అలెక్సీ నావల్నీ మరణం పలు అనుమానాలను తావిచ్చిన సంగతి తెలిసిందే.

# గూగుల్ ఏఐ సాంకేతికను దొంగిలించి.. చైనాలో కంపెనీ పెట్టి..!




వాషింగ్టన్: చైనాకు చెందిన ఓ ఉద్యోగి గూగుల్‌లో ఉద్యోగం చేస్తూనే... తన స్వదేశంలోని కంపెనీతో రహస్యంగా పనిచేశాడు. అంతేనా... గూగుల్ కృత్రిమ మేధ సాంకేతికతను దొంగలించి... వాటి సాయంతో చైనాలో ఏకంగా కంపెనీనే ప్రారంభించాడు. చివరకు అతడి నిర్వాకం బయటపడి పోలీసులకు చిక్కాడు. చైనాకు చెందిన లిన్‌వీ డింగ్‌ను గూగుల్ 2019లో నియమించుకుంది. నాటి నుంచి కాలిఫోర్నియాలోని సంస్థ కార్యాలయంలో పనిచేస్తూ అతడు... రెండేళ్ల క్రితం నుంచి అక్రమాలు మొదలుపెట్టాడు. కంపెనీకి చెందిన సూపర్‌కంప్యూటింగ్ డేటా సెంటర్లల రహస్యాలను సేకరించాడు. ఆ వివరాలతో ఉన్న వందల కొద్దీ ఫైళ్లను తన వ్యక్తిగత గూగుల్ క్లౌడ్ అకౌంట్‌లో అప్‌లోడ్ చేశాడు. ఈ చోరీలు మొదలుపెట్టిన కొన్ని వారాలకే చైనాలో ఓ స్టార్టప్ టెక్నాలజీ కంపెనీ అతడిని చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్‌గా నియమించుకుంది. గూగుల్‌లో పనిచేస్తూనే డింగ్... చైనా కంపెనీలో ఉన్నత హోదాలో విధులు నిర్వర్తించాడు. ఆ సంస్థ ఇన్వెస్టర్ల సమావేశాలకు హాజరయ్యాడు. అంతేగాక, తన స్వదేశంలో సూపర్‌కంప్యూటింగ్ చిప్‌లతో ఏఐ మోడళ్లకు శిక్షణ ఇచ్చే ఓ స్టార్టప్ సంస్థను కూడా సొంతంగా ప్రారంభించాడు. దాదాపు రెండేళ్ల పాటు అతడు అమెరికాలో ఉద్యోగం చేస్తూనే చైనా కంపెనీలకు పనిచేశాడు. చివరకు విషయం బయటపడటంతో గతేడాది డిసెంబరులో గూగుల్‌కు రాజీనామా చేశాడు. అనంతరం గూగుల్ అంతర్గత దర్యాప్తు చేపట్టగా... డింగ్ కంపెనీకి చెందిన కీలక ఏఐ సమాచారాన్ని దొంగలించినట్లు తెలిసింది. దీంతో అతడిపై ఫిర్యాదు చేయగా... పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. డింగ్‌పై నాలుగు కౌంట్ల నేరాభియోగాలు నమోదు చేశారు. ఈ కేసులో అతడికి ఒక్కో కౌంట్‌కు 10 ఏళ్ల చొప్పున జైలు శిక్షపడే అవకాశముంది.


TEAM YELLOW
దోచుకో
SUPER
STRONG
BOOM
BIRA 91
రాజారెడ్డి
రాజ్యం
దాచుకో
TEAM YELLOW